22 . 11. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శనివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 173 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper




## హైదరాబాద్‌లో చారిత్రక నాణేల జాతీయ సదస్సు

బ్రోషర్‌ను ఆవిష్కరించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 21:**

హైదరాబాద్ మరో జాతీయ సదస్సుకు వేదిక కాబోతున్నది. తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా జాతీయ స్థాయిలో చారిత్రక నాణేల సదస్సు నిర్వహణకు రంగం సిద్ధమైంది. రాష్ట్ర వారసత్వ శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 11, 12 తేదీల్లో 107వ వార్షిక జాతీయ నాణేల



## హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- స్వాగతం పలికిన గవర్నర్, సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,నవంబర్21( వెలుతురు):**

ఒకరోజు పర్యటనకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ చేరుకున్నారు. ఐదరాబాద్ బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కలి ముర్ముకు సిఎం రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు. అలాగే రాష్ట్రపతికి స్వాగతం పలికిన వారిలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, హైదరాబాద్ సీపీ సజ్జనార్, తదితరులు ఉన్నారు. తిరుపతి నుంచి నేరుగా హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి తిరిగి శనివారం పుట్టపర్తి వెళ్లనున్నారు.

## స్పోర్ట్స్ విజేతలతకు సిఎం రేవంత్ అభినందనలు

**హైదరాబాద్,నవంబర్21( వెలుతురు):**




4వ ఇఎంఆర్ఎస్ నేషనల్ స్పోర్ట్స్ మీట్-2025లో ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను సాధించిన తెలంగాణ విద్యార్థులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్,

### పంచాయితీ రిజర్వేషన్లపై

## కసరత్తు

- నేడు జివో విడుదల చేయనున్న పంచాయితీరాజ్ శాఖ
- ఒకటి రెండు రోజుల్లో రిజర్వేషన్లు ఖరారు




**హైదరాబాద్, నవంబర్21( వెలుతురు):**


పంచాయితీ ఎన్నికలకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఈ క్రమంలో మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. గ్రామ పంచాయతీలు, వార్డుల రిజర్వేషన్ల విధి విధానాలు పంచాయతీరాజ్ శాఖ ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు శనివారం

## ఈ నెల 27న కడియం రాజీనామా?

స్పీకర్ ను కలిసి గడువు కోరిన శ్రీహరి

అదే బాటలో దానం

ఈ రెండు స్థానాలకు ఉప ఎన్నికలు కాయం!





**జనగామ నవంబర్21( వెలుతురు):**

రాజీనామా దిశగా మాజీ మంత్రి, స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అడుగులు వేస్తున్నట్లు సమాచారం. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకునేందుకు సుప్రీంకోర్టు నాలుగు వారాలు గడువు విధించడంతో స్పీకర్ వారిపై వేటు వేయక తప్పేటట్టు లేదు. ఈ నేపథ్యంలో కడియం శుక్రవారం శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను కలిసి పరిస్థితిని వివరించినట్లు తెలుస్తోంది. అయితే, స్పీకర్ కూడా సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఈ నెల 23 లోగా కడియం సమాధానం చెప్పాలని ఇప్పటికే స్పీకర్ కడియంను ఆదేశించగా దీనిలో భాగంగానే శ్రీహరి స్పీకర్ ను కలిసి మరో నాలుగు రోజులు గడువు కోరినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. ఇదిలా ఉంటే గురు,శుక్రవారాల్లో కడియం హైదరాబాదులో మకాం వేసి శాసనసభ స్పీకర్ ను కలిసి తన రాజీనామా పై చర్చించినట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. స్పీకర్ ను కలిసిన అనంతరం ఈ నెల 27న తను రాజీనామా చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లను కలిసి తన రాజీనామ విషయాన్ని వారికి వివరించి ఆ తరువాత రాజీనామా చేయనున్నట్లు సమాచారం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాల అనంతరం కాంగ్రెస్ వర్గాల్లో ఒకింత కాన్ఫిడెన్స్ పెరిగిపోయింది. అదేవిధంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కూడా

## సమ్మక్క- సారాలమ్మ మహా జాతరకు విచ్చేయండి

- రాష్ట్రపతికి ఆహ్వానం అందచేసిన మంత్రి సీతక్క
- దేశ వైవిధ్యపు గొప్పదానాన్ని చాటిన మంత్రి సీతక్క
- భారతీయ కళామహోత్సవ్ - 2025 కార్యక్రమంలో ప్రసంగించిన మంత్రి సీతక్క
- ములుగులో టూరిజం అభివృద్ధి కోసం కేంద్ర పర్యాటక శాఖ మంత్రికి వినతి పత్రాలు అందచేసిన మంత్రి సీతక్క



## శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్రపతి

ముర్ముకు స్వాగతం పలికి దర్శనం కల్పించిన టిటిడి

**తిరుమల,నవంబర్21( వెలుతురు):**

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. గురువారం రాత్రి తిరుమలకు చేరుకున్న రాష్ట్రపతి శుక్రవారం



## స్థానిక సంస్థల ఎన్నికల కసరత్తువేళ




- తెలంగాణలో భారీగా ఐపిఎస్‌ల బదిలీ
- పలు జిల్లాలకు కొత్త ఎస్పీల నియామకం

**హైదరాబాద్,నవంబర్21( వెలుతురు):**

తెలంగాణలో స్థానిక ఎన్నికలకు రంగం సిద్దంచేస్తున్న వేళ ప్రభుత్వం భారీ ఎత్తున పోలీస్ అధికారులను బదిలీ చేసింది.

## త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ

ఏటీసీలుగా 65 ఐటీఐ కళాశాలల మార్పు

జేఎన్టీయూ డైమండ్ జూబ్లీ వేడుకల్లో డిప్యూటీ సీఎం



## అబద్దాల ప్రచారంలో కెటిఆర్ దిట్ట

- గతంలో లాగా అడ్డగోలు నిర్ణయాలకు మేం దూరం
- ఉపాధి, ఉద్యోగాల కోసం పెట్టుబడుల వేట
- గతంలో ఇచ్చిన జీవోల ఆధారంగానే భూ కేటయింపులు
- ఎవ్వరికీ భూములు దోచిపెట్టే పరిస్థితి లేదు
- కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,నవంబర్21( వెలుతురు):**

పదేళ్లు మంత్రిగా పనిచేసిన కేటీఆర్ రాష్ట్ర ప్రజలకు అసత్యాలు చెబుతున్నాని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం సిఎం రేవంత్ నేతృత్వంలో పెట్టుబడుల కోసం, ఉపాధి, ఉద్యోగాల కల్పనకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నదని అన్నారు.






### ప్రపంచంతో పోటీ పడేలా

## తెలంగాణ ఐ ఐ ఎచ్ టి

- కొండా లక్ష్మణ్ బాపూజీ కీర్తి ప్రతిష్ఠలు పెరిగేలా ఐ ఐ ఎచ్ టి
- ఏడాదిన్నర లో చేనేత రంగానికి వెయ్యి కోట్లు
- రైతన్న నేతన్నల సంతోషమే ధ్యేయంగా సీఎం రేవంత్ ప్రజా పాలన
- కోటి మంది మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీతో చేనేత రంగానికి చేయూత
- నాంపల్లి చేనేత భవన్ లో ఐ ఐ ఎచ్ టి ప్రయోగశాల ప్రారంభోత్సవంలో మంత్రి తుమ్మల



## రాష్ట్రంలో భారీ భూకుంభకోణం

- నాలుగు లక్షల కోట్ల విలువచేసే భూమికి రెక్కలు
- భూములపై వాలిపోతున్న రేవంత్ ముఠా
- నన్ను అరెస్ట్ చేసే ధైర్యం రేవంత్‌కు లేదు
- మీడియ సమావేశంలో కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్,నవంబర్21( వెలుతురు):**

రాష్ట్రంలో భారీ భూకుంభకోణం జరుగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఏకంగా నాలుగు లక్షల కోట్ల విలువచేసే భూమిని కొల్లగొట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ముఠా కుట్ర చేస్తున్నదని ఆయన సంచలన ఆరోపణ చేశారు.

## నిఖత్ జరీన్ పోలీస్ శాఖకు గర్వకారణం

- గోల్డ్ మెడల్ సాధించినందుకు డిజిపి అభినందనలు

**హైదరాబాద్,నవంబర్21( వెలుతురు):**



## కృష్ణా జలాల హక్కుల పరిరక్షణలో ప్రభుత్వం వైఫల్యం

ట్రిబ్యునల్‌లో రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా వాదనలు వినిపించాలి

లేదంటే రాష్ట్రం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం

సిఎం చంద్రబాబుకు జగన్ లేఖ



**అమరావతి, నవంబర్21 ( వెలుతురు):**

కృష్ణా జలాల హక్కుల పరిరక్షణలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని మాజీ సిఎం జగన్ అన్నారు. ట్రిబ్యునల్‌లో రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా వాదనలు

## కుప్పంలో సంజీవని ప్రాజెక్టు అమలు

- యూనివర్సల్ హెల్త్ స్కీమ్‌పై ఆరా
- మూడేళ్లలో 17 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి
- అధికారులతో సమీక్షించిన సిఎం చంద్రబాబు
- మత్స్యకారులకు బాబు శుభాకాంక్షలు

**అమరావతి,నవంబర్21( వెలుతురు):**

సంజీవని ప్రాజెక్టును జనవరి నుంచి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ప్రారంభించనున్నారు. ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ మేరకు వైద్యారోగ్య శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో సమీక్ష



## త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ

**హైదరాబాద్,నవంబర్21( వెలుతురు):**
65 ఐటీఐ కళాశాలలను ఏటీసీలుగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలోని జేఎన్టీయూ డైమండ్ జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. విద్యార్థుల భవిష్యత్తులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. జేఎన్‌టీయూ ఒక విశ్వవిద్యాలయం మాత్రమే కాదని.. ఇది దేశానికి, ముఖ్యంగా తెలంగాణకు గొప్ప ఆస్తి అని పేర్కొన్నారు. ఇంజనీర్లను తయారు చేసే శక్తివంతమైన దేశ ఇంజిన్ అని ప్రశంసించారు. విద్యార్థుల ప్రతిభ ప్రపంచానికి ఎంతో గర్వకారణమన్నారు. విద్య అనేది ఖర్చు కాదని, భవిష్యత్తును నిర్మించే పెట్టుబడని విద్యార్థులకు భట్టి విక్రమార్క సందేశం ఇచ్చారు. ఉద్యోగాలు వెతికే వారిగా కాకుండా ఉద్యోగాలు సృష్టించే వారిగా ఎదగాలని సూచించారు. మొదటి 60 ఏళ్ల కంటే, వచ్చే 60 ఏళ్లు మరింత మహోన్నతంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు.

## హైదరాబాద్‌లో చారిత్రక నాణేల జాతీయ సదస్సు

సదస్సు, సెమినార్‌ను నిర్వహించనున్నారు. ఈ సదస్సు బ్రోషర్‌ను శుక్రవారం డా.బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లాంఛనంగా ఆవిష్కరించారు. న్యూమిస్మాటిక్ సొసైటీ ఆఫ్ ఇండియా (NSI) సహకారంతో తెలంగాణ వారసత్వ శాఖ సంయుక్తంగా ఈ ప్రతిష్టాత్మక సదస్సును నిర్వహిస్తోంది. రాష్ట్ర ఆవిర్భావం తరువాత నాణేల అధ్యయనంపై ఇంతటి ముఖ్యమైన జాతీయ స్థాయి కార్యక్రమం హైదరాబాద్‌లో జరగడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. నాణేల చరిత్ర ద్వారా తెలంగాణ రాష్ట్ర గొప్ప చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని దేశానికి చాటి చెప్పేందుకు ఈ సదస్సు దోహదపడుతుందని పేర్కొన్నారు.

### - డిసెంబర్ 11, 12 తేదీల్లో సదస్సు

జూబ్లీహిల్స్‌లోని డా. ఎంసిఆర్ హెచ్‌ఆర్‌డి ఇన్‌స్టిట్యూట్‌లో డిసెంబర్ 11, 12 న రెండు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. భారతదేశ నలుమూలల నుంచి విద్యార్థులు, స్కాలర్స్, పరిశోధకులు (రీసర్చర్స్), న్యూమిస్‌మటిక్స్ నిపుణులు పాల్గొనే ఈ సదస్సు, నాణేల చారిత్రక, సాంస్కృతిక, కళాత్మక ప్రాముఖ్యతపై చర్చించేందుకు ఒక వేదికగా ఉపయోగపడనుందని భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, వారసత్వ శాఖ డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి, డిప్యూటీ డైరెక్టర్లు డా. డి. రాములు, డా. పి. నాగరాజు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ విజేతలతకు సిఎం రేవంత్ అభినందనలు

ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇఎంఆర్ఎస్ నేషనల్ స్పోర్ట్స్ మీట్-2025లో రికార్డ్-బ్రేకింగ్ మెడల్స్ సాధించిన తెలంగాణ అథ్లెటిక్స్, ఆర్చరీ, స్విమ్మింగ్, జిమ్నాస్టిక్స్, బాక్సింగ్, జూడో, రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్, టైక్వాండో, యోగా, షూటింగ్, చెస్ ఇతర ఈవెంట్లలో అన్ని రాష్ట్రాలకంటే అత్యధికంగా 230 పతకాలను తెలంగాణ సాధించింది. నవంబర్ 15న ఒడిశాలో జరిగినఈ పోటీల్లో తెలంగాణలోని 23 సంస్థలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.. దేశవ్యాప్తంగా ఈ జాతీయ క్రీడా పోటీల్లో 22 రాష్ట్రాలలోని 499 సంస్థలకు చెందిన 5,500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తం 22 ఈవెంట్లలో పోటీలు నిర్వహించగా ఇందులో వ్యక్తిగత ఈవెంట్లు - 15, జట్టు ఈవెంట్లు 07, తెలంగాణ తరపున ఈ జాతీయ ఈవెంట్‌లో 23 పాఠశాలలకు చెందిన 580 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వ్యక్తిగత, జట్టు ఈవెంట్లలో అత్యుత్తమ ప్రదర్శనను తెలంగాణ విద్యార్థులు ప్రదర్శించారు.మొత్తం 714 పాయింట్లతో అద్భుతమైన ఛాంపియన్‌షిప్‌ను తెలంగాణ కైవసం చేసుకున్నది .

## పంచాయితీ రిజర్వేషన్లపై కసరత్తు

జీవో ఇవ్వనుంది. రిజర్వేషన్లు 50శాతం మించకుండా కొత్త రిజర్వేషన్లను సిఫార్సు చేస్తూ డెడికేటెడ్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి గురువారం నివేదిక సమర్పించింది. డెడికేటెడ్ కమిషన్ సిఫార్సులను సర్క్యులేషన్ విధానంలో రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. మంత్రుల వద్దకు ఫైలు పంపించి ఆమోదిస్తున్నట్లు సంతకాలు తీసుకున్నారు. ఈ క్రమంలో పంచాయతీలు, వార్డుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లపై విధివిధానాలు ఖరారు చేస్తూ పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేయనుంది. జీవోకు అనుగుణంగా ఎంపీడీవోలు వార్డులకు, ఆర్డీవోలు సర్పంచి పదవులకు రిజర్వేషన్లు ఖరారు చేస్తారు. రాజకీయ పార్టీల సమక్షంలో లాటరీ పద్ధతిలో మహిళలకు సీట్లు కేటాయించనున్నారు. శని, ఆదివారాల్లో జిల్లాల యంత్రాంగం రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయనుంది. రిజర్వేషన్లు ఖరారు చేసిన తర్వాత పంచాయతీ ఎన్నికలకు సంసిద్ధత వ్యక్తం చేస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘానికి ప్రభుత్వం లేఖ రాయనుంది. ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్నామని, పిటిషన్‌పై విచారణ ముగించాలని ఈనెల 24న హైకోర్టుకు ప్రభుత్వం, ఎస్ఈసీ తెలపనున్నాయి. హైకోర్టు అంగీకరిస్తే అదే రోజు లేదా మరుసటి రోజు షెడ్యూలు విడుదల చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం భావిస్తోంది. మొత్తానికి ఇటీవల కేబినేట్‌లో ఆమోదించిన మేరకు డిసెంబర్ రెండోవారంలో నోటిఫికేషన్ విడుదల కానుంది.

## శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్రపతి

ఉదయమే దర్శనం చేసుకున్నా ఆలయ మహాద్వారం వద్ద ఆమెకు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అర్చకులు ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. దర్శనానంతరం అర్చకులు ఆమెకు వేదాశీర్వచనాలిచ్చి తీర్థప్రసాదాలను అందజేశారు. రాష్ట్రపతికి స్వామివారి చిత్రపటాన్ని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు అందించారు. అనంతరం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆలయం నుంచి పద్మావతి అతిథి గృహానికి బయలుదేరారు. దారి మధ్యలో రాంభగీచ వసతిగృహం వద్ద వాహనం దిగి అక్కడి భక్తులతో మాట్లాడారు. వారికి చాక్లెట్లు కూడా పంచారు. రాష్ట్రపతి రాకతో తిరుమలలో భారీగా భద్రత కల్పించారు. ఆమెపర్యటించిన ప్రాంతాల్లో గట్టి నిఘా పెట్టారు. అయితే, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుమల పర్యటనలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది.. రాంభగీచ సర్కిల్ వద్ద ప్రోటోకాల్ పక్కన పెట్టేసి భక్తులను పలకరించారు రాష్ట్రపతి ముర్ము.. కాన్వాయ్ నుంచి దిగి రోడ్డు పక్కన నిలిచిఉన్న భక్తులను ప్రేమగా పలకరించిన రాష్ట్రపతి.. భక్తులతో కరచాలనం చేసి చా÷-లకెట్స్ పంపిణీ చేశారు.. ఇక, ఊహించని ఘటనతో భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.. అయితే, రాష్ట్రపతి అనూహ్యంగా కాన్వాయ్ దిగడంతో.. భద్రతా సిబ్బంది ఒక్కసారిగా అలర్ట్ అయ్యారు. రెండు రోజుల పర్యటన భాగంగా.. గురువారం తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించుకున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. ఆ తర్వాత తిరుమల చేరుకుని శ్రీపద్మావతి విశ్రాంతి గృహంలో బస చేశారు.. ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు.. అనంతరం హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు.

## స్థానిక సంస్థల ఎన్నికల కసరత్తువేళ

పలు జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమించింది. డిసెంబర్‌లో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. నోటిఫికేషన్ వస్తే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. దీంతో ముందుగానే ప్రభుత్వం ఐపిఎస్‌లను బదిలీ చేసినట్లు అర్థం అవుతోంది. ప్రస్తుతం ఉన్న వారిలో చాలామందిని బదిలీ చేసింది. ఈ క్రమంలో మొత్తం 32 మంది ఐపీఎస్‌లు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అడిషనల్ డీజీగా జయేంద్రసింగ్ చౌహాన్, సీఐడీ డీజీగా పరిమళ హన నూతన్ జాకబ్, పోలీసు అకాడమి డిప్యూటీ డైరెక్టర్‌గా చేతన్ మైలబత్తుల, మహేశ్వరం జోన్ డీసీపీగా కే నారాయణ రెడ్డి, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా పీవీ పద్మజలు నియమితులయ్యారు. ఇక నాగర్‌కర్నూల్ ఎస్పీగా సంగ్రామ్ సింగ్, హైదరాబాద్ సౌత్ జోన్ డీసీపీగా కిరణ్ ప్రభాకర్, మహబూబాబాద్ ఎస్పీగా శబరీష్, కుమ్రంభీం ఆసిఫాబాద్ ఎస్పీగా నిఖిత, టీజీ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా గిరిధర్, వికారాబాద్ ఎస్పీగా స్నేహా మిశ్రా బదిలి అయ్యారు. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డీసీపీగా గైక్వాడ్ వైభవ్, ములుగు ఎస్పీగా కేకన్ సుధీర్ రామ్‌నాథ్, జయశంకర్ భూపాలపల్లి ఎస్పీగా సంకీర్త్, గవర్నర్ ఏడీసీగా పాటిల్ కాంతిలాల్ సుభాష్, పెద్దపల్లి డీసీపీగా రామ్ రెడ్డి, మల్కాజ్‌గిరి డీసీపీగా సీహెచ్ శ్రీధర్, భద్రాద్రి కొత్తగూడెం అడిషనల్ ఎస్పీగా అవినాష్ కుమార్, భువనగిరి అడిషనల్ ఎస్పీగా కంకణాల రాహుల్ రెడ్డి, జగిత్యాల అడిషన్ ఎస్పీగా శేషాద్రిని రెడ్డి, ములుగు అడిషనల్ ఎస్పీగా శివం ఉపాధ్యాయ, ఆదిలాబాద్ అదనపు ఎస్పీగా మౌనిక, ఏటూరు నాగారం ఏఎస్పీగా మనన్ భట్, నిర్మల్ ఏఎస్పీగా సాయికిరణ్, వేములవాడు ఏఎస్పీగా రుత్విక్ సాయి, సత్తుపల్లి ఏసీపీగా యాదవ్ వసుంధర, టీజీ ట్రాన్స్‌కో ఎస్పీగా శ్రీనివాస్, వనపర్తి ఎస్పీగా సునీత నియామకం అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# సమ్మక్క- సారాలమ్మ మహా జాతరకు విచ్చేయండి

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 21:**
జనవరిలో జరిగే సమ్మక్క, సారాలమ్మ మహా జాతరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్మ మంత్రి సీతక్క ఆహ్వానం పలికారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆదివాసీ జాతరకు రావాలని ఆహ్వానించారు. తెలంగాణ ప్రభుత్వం, ఆదివాసీ సమాజం తరఫున ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో శుక్రవారం నాడు జరిగిన భారతీయ కళామహోత్సవ్ - 2025 వేదికగా రాష్ట్రపతిని ప్రత్యేకంగా ఆహ్వానించారు. భారతీయ కళామహోత్సవ్ - 2025 కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం తరుపున పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. దేశ వైవిధ్యపు గొప్పదానాన్ని ప్రతిబింబించేలా ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, భారతీయ కళా, వంటకాల, ప్రజా సంప్రదాయాల వైభవాన్ని ఆరు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు కలిసి అందిస్తున్న ఈ మహోత్సవం ‘భిన్నత్వంలో ఏకత్వం’ అనే భారత ఆత్మను ప్రతిఫలిస్తుందన్నారు. తెలంగాణ నేలపై జరుగుతున్న ఈ వేడుక.. దేశవ్యాప్తంగా ఉన్న సాంస్కృతిక వైవిధ్యాన్ని ఒకే వేదికపై తీసుకువస్తోందని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను “మినీ ఇండియా”గా పిలుస్తారని, ఇక్కడి గంగా - జమునా సంస్కృతి భారతీయ సమన్వయానికి ప్రతీక అని సీతక్క పేర్కొన్నారు. వైవిధ్యం సవాలు కాదని, అది దేశ బలమని, బలమైన రాష్ట్రాలే బలమైన భారతాన్ని నిర్మిస్తాయని తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక సంపదలైన ఒగ్గుకథ, పేరిని శివతాండవం, బోనాలు, బతుకమ్మ, సమ్మక్క - సారాలమ్మ జాతర వంటి గొప్ప సంప్రదాయాలను మంత్రి సీతక్క ప్రస్తావించారు. అలాగే కూచిపూడి, భారతనాట్యం వంటి శాస్త్రీయ కళలతో పాటు గిరిజన, ప్రజా కళలకు తెలంగాణ ఇచ్చే గౌరవాన్ని వివరించారు.

తమ గిరిజన మహిళా నేపథ్యాన్ని గుర్తుచేసుకున్న సీతక్క “అడవి మా జీవనాధారం మాత్రమే కాదు, అది మా మతం, మా ఆత్మగౌరవం” అని పేర్కొన్నారు. ఒడిశా నుండి వచ్చిన రాష్ట్రపతి, త్రిపుర కు చెందిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆదివాసీ గిరిజన మూలాలు, తెలంగాణ గిరిజన ఆదివాసీ సంస్కృతికి బలమైన అనుబంధం ఉందని తెలిపారు. ఈ సందర్భంలో జనవరిలో జరగబోయే సమ్మక్క సారతమ్మ జాతరకు రాష్ట్రపతి ని తెలంగాణ ప్రభుత్వం, ఆదివాసీ సమాజం తరఫున ఆహ్వానించారు. రాష్ట్రపతి మహాజాతరకు విచ్చేస్తే..గిరిజన సమాజానికి మహత్తర ప్రోత్సాహకంగా ఉంటుందని అన్నారు.

భారతీయ కళామహోత్సవం ద్వారా భారత దేశం ఒకే స్వరంతో, ఒకే భావంతో ప్రతిధ్వనిస్తోందని సీతక్క పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్రపతి భవన్‌కు, సంబంధిత శాఖలకు మంత్రి గారు అభినందనలు తెలియజేశారు. ఆదివాసీ జనాభా అధికంగా ఉన్న ములుగు జిల్లాలో అభివృద్ధి పనులకు, ఎకో ఫ్రెండ్లీ టూరీజం ప్రాజెక్టులకు ప్రత్యేక నిధులను మంజూరు చేయాలని కోరుతు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ కు మంత్రి సీతక్క పలు వినతి పత్రాలు అందచేశారు. మల్లూరు దేవస్థానం అభివృద్ధి కోసం రూ. 30 కోట్లూ, బొగతా వాటర్ ఫాల్స్ అభివృద్ధి పనుల కోసం రూ. 50 కోట్లు, జంపన్న వాగు అభివృద్ధి పనుల కోసంరూ. 50 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

## ఈ నెల 27న కడియం రాజీనామా?

దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,మురళీధర్ దంపతులతో ఏర్పడిన పొలిటికల్ గ్యాప్ ను అధిష్టానం పరిష్కరించడంతో ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఏకతాటిపై నడుస్తుంది అన్న సంకేతాలు వెళుతున్నాయి. దీంతో ఉప ఎన్నికలకు వెళ్ళినా కూడా అధిష్టానం సూచనల మేరకు ఉమ్మడి జిల్లాలోని ఆ పార్టీ ఎమ్మెల్యేలు అందరూ కడియంకు బాసటగా నిలిచే అవకాశాలు ఉన్నాయని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతుంది. నిజానికి అధిష్టానం ఆదేశిస్తే కడియం రాజీనామా చేసి ఆయన చేతిలో ఓటమిపాలైన సింగపురం ఇందిరను ఈ ఉప ఎన్నికల్లో నిలబెట్టి గెలిపించాలని గతంలో కడియం ఆలోచన చేసినట్లు ఒక ప్రచారం జరిగింది.అది ఒకప్పటి ఆలోచన. ప్రస్తుతం మాత్రం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నాయకులంతా కలిసిపోవడం,జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు పార్టీలో జోష్ నింపడంతో రాజీనామా చేసి తానే మళ్ళీ ఎన్నికలకు వెళ్లాలని కడియం శ్రీహరి భావిస్తున్నట్లు పార్టీ వర్గాలు అంటున్నాయి. ఈ నెలకారు న పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో ఆ నోటిఫికేషన్ కు ముందే రాజీనామా చేసే యువచనలో ఉన్నట్లు సంకేతాలు అందుతున్నాయి. సుప్రీం కోర్టు పార్టీ ఫిరాయింపులపై సీరియస్ గా ఉండడంతో అటు స్పీకర్ కు కూడా దాటవేసే అవకాశం లేకుండా పోయింది. అందువల్ల కడియం శ్రీహరి రాజీనామా చేసి తన గౌరవాన్ని కాపాడుకోవడమే కాకుండ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచి మంత్రి పదవి ఆశించాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. మరో ఎమ్మెల్యే దానం నాగేందర్ కు కూడా రాజీనామా చేయక తప్పేటట్లు లేదు. అయితే,ఆయన కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ పెద్దలతో రాజీ నావ అంశంపై చర్చలు జరుపుతున్న సమాచారం. ఏఐసీసీకి గానీ, పిసిసికి గానీ కడియం,దానం నాగేందర్ లను వెంటనే రాజీనామ చేయించడం తప్ప వేరే మార్గం లేనట్లు స్పష్టమవుతుంది. ఇక మరో కోణంలో పరిశీలిస్తే ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో చేరిన 10 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలతో పాటు మరో 10 నుండి 15 మంది ఎమ్మెల్యేలు సుప్రీం కోర్టు విధించిన గడువులోపు కాంగ్రెస్ లో చేరితే బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీలో విలీనం అయినట్లుగా భావించే అవకాశం ఉంది. అప్పుడు కడియం, దానంలు రాజీనామా చేయాల్సిన అవసరం లేకుండా పోతుంది. చూడాలి మరి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సుప్రీంకోర్టు విధించిన గడువులోపు ఈ ఇద్దరితో రాజీనామా చేస్తుందా? బి ఆర్ఎస్ ను పార్టీలో విలీనం చేసుకుని కడియం,దానం సహా ఇతర ఎమ్మెల్యేల రాజీనామా అవసరం లేకుండా చేస్తుందా.

# రాష్ట్రంలో భారీ భూకుంభకోణం

అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ యువతకు ఉద్యోగాలు ఇవ్వలేకపోయిందని విమర్శించారు.తెలంగాణ భవన్‌లో కేటీఆర్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో భూములు ఎక్కడున్నా రేవంత్ ముఠా అక్కడ వాలిపోతోందని అన్నారు. ఎంతో విలువైన భూములపై రేవంత్ కుటుంబసభ్యుల కన్ను పడిందని ఆరోపించారు. బాలానగర్ పరిసరాల్లో సుమారు 9300 ఎకరాల భూకుంభకోణం జరుగుతోందని చెప్పారు. బాలానగర్, కాటేదాన్, జీడిమెట్లలో రేవంత్ తన వాళ్లకు భూములిచ్చారని విమర్శించారు. మొత్తం నాలుగు లక్షల కోట్ల కుంభకోణం జరుగుతోందని ఆరోపించారు. జపాన్‌లో ఉన్నప్పుడు కూడా ఆ భూమికి సంబంధించిన ఫైల్‌పై రేవంత్ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ప్రతి ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు రాయితీలు ఇస్తుందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం హైదరాబాద్‌లో అతిపెద్ద భూకుంభకోణానికి తెరలేపిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో 2022లో భూముల రెగ్యులేషన్ కోసం చట్టం తీసుకొచ్చామని, భూములకు వంద శాతం ఫీజులు చెల్లించేలా నిబంధన చేర్చామని కేటీఆర్ తెలిపారు. భూములు వేరేవాళ్లకు అమ్ముకుంటే రెండు వందల శాతం చెల్లించాలని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు పట్టించుకోకుండానే భూ కేటాయింపులు చేసిందని విమర్శించారు. 30 శాతం చెల్లిస్తే రెగ్యులర్ చేస్తామని ఉత్తర్వులు ఇచ్చారని ఆరోపించారు. ఇకపోతే రేవంత్ రెడ్డి నన్ను అరెస్టు చేసే ధైర్యం చేయరు. ఈ ఫార్ములా రేస్ కేసులో ఏమీ లేదని రేవంత్ రెడ్డికి కూడా తెలుసు. ఏ తప్పూ చేయలేదు.. లై డిటెక్టర్ టెస్టుకైనా సిద్ధమే అని కేటీఆర్ పేర్కొన్నారు. కడియం శ్రీహరిని కాపాడేందుకు దానం నాగేందర్‌తో రాజీనామా చేయించే ప్రయత్నం చేస్తున్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడితే ప్రభుత్వం పరువు పోతుందని ముందుగానే ఎమ్మెల్యేలచే రాజీనామా చేయించేందుకు సిద్ధమవుతున్నారు. ముందుగా జీహెచ్ఎంసీ ఎన్నికలు వస్తాయి. ఆ తర్వాత ఉప ఎన్నికలు వస్తాయి అని కేటీఆర్ పేర్కొన్నారు.

# ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణ ఐ ఐ ఎచ్ టి

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 21:**
ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణ ఐ ఐ ఎచ్ టి నీ తీర్చిదిద్దుతామని మంత్రి తుమ్మల ప్రకటించారు శుక్రవారం నాడు నాంపల్లి చేనేత భవన్ లో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్ లూమ్ టెక్నాలజీ సంస్థ ప్రయోగశాలను చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో వెంకటగిరి లో ఐ ఐ ఎచ్ టి ఉంది.రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ చేనేత రంగానికి మేలు జరిగేలా కేంద్ర ప్రభుత్వంతో సీఎం రేవంత్ రెడ్డి ఒప్పించి ఐ ఐ ఎచ్ టి మన రాష్ట్రానికి సాధించారు. పూజ్యులు కొండా లక్ష్మణ్ బాపూజీ గౌరవార్ధం ఐ ఐ ఎచ్ టి పేరును ఆయన పేరున పెట్టామని,బాపూజీ కీర్తి ప్రతిష్ఠలు పెరిగేలా ఐ ఐ ఎచ్ టి దేశంలోనే మంచి ఇన్స్టిట్యూట్ గా నిలవాలని అధికారులకు మంత్రి తుమ్మల దిశానిర్దేశం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేనేత రంగానికి మహర్దశ పట్టనుందని మంత్రి తుమ్మల వెల్లడించారు.ఏడాదిన్నరలోనే వెయ్యి కోట్లు చేనేత రంగానికి నిధులు విడుదల చేయడం జరిగినది గత ప్రభుత్వంలో రాజకీయ స్వార్థంతో హడావిడిగా పథకాలు ప్రారంబించి వదిలేశారని గుర్తు చేసారు. ఇందిరా మహిళా శక్తి చీరల ఆర్డర్ తో చేనేత కార్మికులు పని కోసం ఎదురు చూడకుండా చేతినిండా పని కల్పించినట్లు తెలిపారు. 50 కోట్లతో వేములవాడ లో యార్న్ డిపో ఏర్పాటు చేసి ఇప్పటికే 2368 మెట్రిక్ టన్నుల నూలు మరమగ్గాల సంఘాలకు సరఫరా చేయడం జరిగినది , 168 కోట్లతో చేనేత అభయహస్తం పథకం లో భాగంగా నేతన్న పొదుపు, నేతన్న భరోసా పథకాలను అమలు చేయడం జరుగుతుంది. నేతన్న పొదుపు కింద 304 కోట్లు, మరమగ్గాల కార్మికులకు పొదుపు కింద 68 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. మరమగ్గాల కార్మికులకు నూలు సబ్సిడీ పథకం కింద ఉన్న బకాయిలు 40 కోట్లు చెల్లించడం జరిగింది. చేనేత కార్మికుల వ్యక్తిగత రుణమాఫీ 33 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. ఇందిరా మహిళా శక్తి చీరలు గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షలు చీరలు పంపిణీ చేస్తున్నట్లు పట్టణ ప్రాంతాల్లో 35 లక్షల చీరల పంపిణీ చేయనున్నట్లు పుట్టింటి కానుకగా సీఎం రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ కార్యక్రమం చేస్తున్నట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా చేనేత రంగం ప్రతీకగా నిలిచిందని,రైతన్న నేతన్నల సంతోషమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్ లూమ్ అండ్ టెక్స్ టైల్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి శైలజ రామయ్యర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అబద్ధాల ప్రచారంలో కెటిఆర్ దిట్ట

అచిర కాలంలోనే తెలంగాణ అనేక విజయాలు సాధించిందని అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా అడ్డగోలుగా జీవోలు, చెల్లింపులు చేయడం లేదని, వారి హయాంలో ఏం చేసినా దాని వెనుక ఓ మతలబు ఉండేదని ఆరోపించారు. శుక్రవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ‘మా కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలపై కేటీఆర్ ఆరోపణలు చేశారు. మొత్తం 9,292 ఎకరాల భూమి గురించి మాట్లాడారు. పరిశ్రమలను ప్రోత్సహించా లని ప్రభుత్వం భూములను తక్కువ ధరకుఇస్తోంది. 2023లో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మూడు జీవోలు ఇచ్చింది. ఆ జీవో ప్రకారం హైదరాబాద్‌లోని భూములను ట్రాన్స్‌ఫర్‌కు అనుమతి ఇచ్చారు. ప్రభుత్వ భూమి అమ్ముకున్నట్లు కేటీఆర్ మాట్లాడుతున్నారు. ఫ్రీహోల్డ్, ల్యాండ్ లీజ్‌కు తేడా లేకుండా మాట్లాడారు. 2023లో భారత రాష్ట్ర సమితి తెచ్చిన జీవో ప్రకారమే భూములు ఇస్తున్నాం. భూమి హక్కులు ఉన్న వారికి మేలు చేయాలని చూస్తున్నాం. గత ప్రభుత్వం హయాంలో చాలా భూములు బదిలీ చేశారు. పరిశ్రమలకు ఉపయోగపడాలని గ్రిడ్ పాలసీ తీసుకున్నారని అనుకున్నాం. పారిశ్రామిక వేత్తలను ఇబ్బంది పెట్టకూడదు. పెట్టుబడులు రావాలని రాయితీలతో కూడిన పాలసీలు తీసుకుంటాం. కొన్ని రాష్ట్రాల్లో 99 పైసలకే భూములు ఇస్తున్నారు. పెట్టుబడులు రావాలి, ఉపాధి పెంచాలి అనేది మా లక్ష్యం. ఫ్రీహోల్డ్ ల్యాండ్ ఉన్నవారు పాలసీ ద్వారా అవకాశం ఉంటే దరఖాస్తు చేసుకుంటారని అన్నారు. భారత రాష్ట్ర సమితి నేతలు అభూత కల్పనలతో రాష్ట్ర ప్రజలకు సత్యదూరమైన మాటలు చెబుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమి తర్వాత ఆ పార్టీ నేతలకు పగలే చుక్కలు కనిపిస్తున్నాయి. పెట్టుబడులు రాకూడదు, రాష్ట్ర అభివృద్ధి జరగకూడదు అనేది కేటీఆర్ ఆలోచన. ఆధారాలు ఉంటేనే మాట్లాడాలి. కేటీఆర్ కొంత మంది పేర్లు చెప్పారు.. వారు ప్రభుత్వంలో లేరు. ఆధారాలు ఉంటే చెప్పండి.. చర్యలు తీసుకుంటాం అని శ్రీధర్‌బాబు తెలిపారు. రాష్ట్ర ప్రగతిని అడ్డుకునేలా అబద్ధాల ప్రచారం మానుకోవాలన్నారు. గతంలో లాగా అడ్డగోలు నిర్ణయాలు జరగడం లేదన్నారు. స్వలాభం అన్నదానికి వారు హయాంలో తీసుకున్న నిర్ణయాలే నిదర్శనమని శ్రీధర్ బాబు అన్నారు.

## నిఖత్ జరీన్ పోలీస్ శాఖకు గర్వకారణం

ప్రపంచ బాక్సింగ్ కప్ ఫైనల్స్‌లో తెలంగాణ బాక్సర్ నిఖత్ జరీన్ గోల్డ్ మెడల్ సాధించడం పట్ల తెలంగాణ డీజీపీ బీ. శివధర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ స్పెషల్ పోలీస్ డీఎస్పీ నిఖత్ జరీన్‌ను అభినందించారు. మహిళల 51 కేజీల ఫైనల్స్‌లో తన ప్రత్యర్థిపై 5-0 తేడాతో ఘన విజయం సాధించడం ఆమె సామర్థ్యానికి, అంకితభావానికి నిదర్శనమని కొనియాడారు. 'గోల్డ్ మెడల్ సాధించి తెలంగాణ పోలీస్ శాఖకు గర్వకారణంగా నిలిచిన నిఖత్ జరీన్‌ను అభినందిస్తున్నాను. క్రీడల్లో అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పిన నిఖత్ విజయం ఇతర క్రీడాకారులకు ఆదర్శం' అని పేర్కొన్నారు. తెలంగాణ పోలీస్ కుటుంబం తరఫున నిఖత్ జరీన్ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని డీజీపీ ఆకాంక్షించారు. ఇదిలావుంటే సీఐడీ విభాగంలో నేర విశ్లేషణ, సాంకేతికత కోసం క్రైమ్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ ఎనాలసిస్ పేరుతో ప్రత్యేక వింగ్‌ను ఏర్పాటు చేసినట్టు డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు ఎంపిక చేసిన జిల్లాల్లో 'సేఫ్ విలేజ్' కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించనున్నట్టు వెల్లడించారు. ఈ మేరకు రాష్ట్రంలోని పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తీవ్రమైన నేరాలు, ఆర్థిక నేరాలు, బాలలకు సంబంధించిన నేరాలపై లోతుగా చర్చించారు. రాష్ట్రంలోని ఏడు జిల్లాల పరిధిలో 'సేఫ్ విలేజ్ ప్రోగ్రాం'ను విస్తృతంగా నిర్వహించనున్నట్టు తెలిపారు.

## కృష్ణా జలాల హక్కుల పరిరక్షణలో ప్రభుత్వం వైఫల్యం

వినిపించాలని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను సమర్థవంతంగా వినిపించాలని పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు మాజీ సీఎం వైఎస్ జగన్ 9 పేజీలతో కూడిన లేఖ రాశారు. పొరపాటు జరిగితే ఏపీ రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని, తెలంగాణ రాష్ట్రానికి కృష్ణా నదిలో 763 టీఎంసీలను కేటాయించేందుకు ట్రిబ్యునల్ అంగీకరిస్తే ఏపీకు తీవ్ర అన్యాయం జరుగుతుందని.. ఈ నేపథ్యంలో రాష్ట్ర రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా ప్రభుత్వం తమ వాదనలు వినిపించాలని లేఖలో జగన్ కోరారు. 'రాయలసీమ ప్రాజెక్టులపై టీడీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది.. 1996లో చంద్రబాబు ఏపీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే అల్మట్టి ప్రాజెక్టు ఎత్తును 519.6 మీటర్ల నుంచి 524.25 మీటర్లకు పెంచే పనులు ప్రారంభమయ్యాయి. ఆ సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిపక్షాలు, రైతులు దీన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. అల్మట్టి ఎత్తు పెంపు వలన ఏపీ హక్కులకు ముప్పు ఏర్పడుతుంది. దీనిపై అప్పట్లో ఎన్ని ఆందోళనలు చేసినా చంద్రబాబు పట్టించుకోలేదు. ప్రజాభిప్రాయాన్ని రైతుల ఆందోళనలను ఖాతరు చేయలేదు. టీడీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ అల్మట్టి ఎత్తు పెంపునకు అనుమతి ఇచ్చింది. అంతేకాదు 2014లో ఏర్పడిన టీడీపీ ప్రభుత్వం కృష్ణా నదిపై ఏపీ హక్కులను తెలంగాణకు పూర్తిగా వదిలేసింది. ఇప్పుడు మళ్లీ చంద్రబాబు సీఎంగా ఉన్న తరుణంలోనే రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ క్లిష్ట పరిస్థితిలో టీడీపీ కూటమి ప్రభుత్వం రాష్ట్ర హక్కులను సమర్థంగా కాపాడాలి. బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన 512 టీఎంసీల నికర నీటిలో ఒక్క టీఎంసీ తగ్గినా రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుంది. దీనికి చంద్రబాబు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి' అని వైఎస్ జగన్ లేఖలో రాసుకొచ్చారు.



శుక్రవారం రోజున బి. ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ ఐటీ శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు అన్న గారిని తెలంగాణ భవన్ లో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. తొనుపునూరి శ్రీకాంత్ గౌడ్ భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 21:

## కొల్లాపూర్ లో ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

**- పాల్గొన్న మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి**



కొల్లాపూర్ వెలుతురు నవంబర్ 21:

కొల్లాపూర్ పట్టణంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎంపీలు మల్లు రవి, ఈటెల రాజేందర్, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు నీలం మధు, తదితరులు పాల్గొన్నారు.

## శెభాష్ తమ్ముడూ నవీన్ యాదవ్

**- నూతన ఎంఎల్ఏగా ఎన్నికైన నవీన్ యాదవ్ కు మంత్రి శుభాకాంక్షలు**

**- రాష్ట్ర మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వంగా కలసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్**



హైద్రాబాద్ వెలుతురు నవంబర్ 21:

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఇటీవల ఘన మెజారిటీతో ఎన్నికైన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ శుక్రవారం రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖను హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో షేక్ పేట్, వెంకటగిరి ప్రాంతాల్లో తన కోసం ఎన్నికల ప్రచారం నిర్వహించి తనకి మంచి మెజారిటీ తీసుకువచ్చినందుకు మంత్రి సురేఖకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అయితే, నవీన్ యాదవ్ ను ఘనంగా సత్కరించిన మంత్రి సురేఖ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఒక బీసీ బిడ్డగా నవీన్ యాదవ్ గెలుపుతో తాను ఎంతగానో సంతోషపడినట్టు సురేఖ ఆయనకు తెలిపారు. తనలాగే చిన్న వయస్సులోనే నవీన్ యాదవ్ ఎమ్మెల్యే అయ్యారని... మంచి భవిష్యత్ ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. అందుచేత, నవీన్ యాదవ్ ను గెలిపించిన జూబ్లీహిల్స్ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆయనకు సూచన చేశారు. అయితే, మంత్రి సురేఖ మంచి మాటలు, తనలో మరింత స్ఫూర్తి నింపాయని నవీన్ యాదవ్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.



హైదరాబాద్ కు చేరుకున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కలిసి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కి స్వాగతం పలికిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రాష్ట్రపతికి స్వాగతం పలికిన మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, హైదరాబాద్ సీపీ సజ్జనార్, తదితరులు.

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 21:

## స్వదేశీ వినియోగం పెరగాలి

**- ఆత్మనిర్భర భారత్ వర్క్‌షాపులో రామ్**

హైదరాబాద్,నవంబర్21( వెలుతురు):

భారతదేశంలో స్వదేశీ వస్తువుల వినియోగం పెరగాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు సూచించారు. ప్రజల ఆలోచనా స్వదేశీ వస్తువులని వినియోగించేలా ఉండాలని కోరారు. భారతదేశం ఇతర దేశాల వస్తువుల మీద ఆధారపడకూడదని ఆత్మనిర్భర్ భారత్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారని గుర్తుచేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో ఆత్మనిర్భర్ భారత్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో రామచంద్రరావు, బీజేపీ నేతలు చంద్రశేఖర్ తివారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడారు. యాంటీ ఇండియా ఐడియాలజీ ఉన్నవారికి కాంగ్రెస్ నిన్న ఇందిరా గాంధీ అవార్డులు ఇవ్వడం దుర్మార్గమని మండిపడ్డారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా మనమందరం ముందుకెళ్లాలని సూచించారు. చైనా, అమెరికా తమ ఉత్పత్తులను పెంచి.. ప్రపంచ దేశాలను తమ గుప్పిట్లో పెట్టుకున్నాయని విమర్శించారు. గతంలో మాదిరిగా ఇప్పుడు ఎవరి మీద భారతదేశం ఆధారపడే పరిస్థితి లేదని తెలిపారు. ఆపరేషన్ సింధూర్ స్వదేశీ ఆయుధాలతో జరిగిందని.. అందుకే ఈ ఆపరేషన్ అంత సక్సెస్ అయ్యిందని రామచంద్రరావు పేర్కొన్నారు.

# స్వాతంత్రం వచ్చినప్పటినుండి మత్స్యకారుల బతుకులు మారడం లేదు, న్యాయం జరగడం లేదు...

**- శ్రీచండీ ముదిరాజ్ మచ్చకార సంఘం అధ్యక్షురాలు కోట్ల పుష్పలత ముదిరాజ్**



హైదరాబాద్ వెలుతురు నవంబర్ 21:

భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటినుండి మత్స్యకారుల బతుకులు మారడం లేదని , ఏ విషయంలో కూడా న్యాయం జరగడం లేదని శ్రీ చండీ ముదిరాజ్ మచ్చకార సంఘం అధ్యక్షురాలు కోట్ల పుష్పలత ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకార దినోత్సవ సందర్భంగా శనివారం రోజున కోక పేటలో ముదిరాజులకు కేటాయించిన ఐదు ఎకరాల సంఘ భవనస్థలిలో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది . ఈ సమావేశంలో శ్రీ చండీ ముదిరాజ్ మచ్చకార సంఘం అధ్యక్షురాలు కోట్ల పుష్పలత ముదిరాజ్ మాట్లాడుతూ మత్స్యకారుల బతుకులు అగమ్య గోచరంగా మారాయని, ఇప్పటికీ వారు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని , సరియైన న్యాయం జరగడం లేదని తెలిపారు. సొసైటీలకు సభ్యత్వాలకు ఇప్పటికి నోచుకోని ఎన్నో గ్రామాలు ఉన్నాయని , సంవత్సరాలైనా గడిచిన సభ్యత్వాలు ఇవ్వడం లేదన్నారు. చెరువులపైన ఒకవైపు సభ్యత్వాలు ఉన్న చెరువులపై దాడి లేక విష ప్రయోగాలు , ఇతరులు వచ్చి గొడవలు పడడం వారిపై కేసులే పెట్టడం, ఉచిత చేప పిల్లల పేరుతో దళారులు నాణ్యతలేని చేప పిల్లల్ని ఇవ్వడం, చేపలను తక్కువగా ఇవ్వడం, టెండర్లు ఇతరులకు ఇవ్వడం లాంటి అనేక సమస్యల నుమత్స్యకారులు ఎదుర్కొంటున్నారన్నారు. దాదాపు 5వేల వరకు సొసైటీలో ఉన్న ఫెడరేషన్ చైర్మన్ పోస్టు ముదిరాజులకు ఎందుకు ఇవ్వడం లేదు.? ఏ నాయకులు ఎందుకని ప్రశ్నించడం లేదు...? కేవలం ఒక సెకండ్ తేడాతో గోల్డ్ మెడల్ మిస్ అవుతున్నారని., మార్కుల పరంగా మెరిట్లిస్తున్నారు కానీ , మత్స్యకారులకు మాత్రం ఇంత పెద్ద మెజారిటీ ఉన్న చైర్మన్ పోస్టు ఎవరికి ఇవ్వాలో ఈ ప్రభుత్వానికి తెలియడం లేదా...? ఇంకెన్నాళ్లీ బానిస బతుకులు దయచేసి యువకుల్లారా ప్రశ్నించాల్సిన సమయం వచ్చిందన్నారు. ఇది మన హక్కు ఈ బానిసత్వానికి స్వస్తి పలకండి ప్రతి ఒక్క రంగంలో ముదిరాజ్ యువతను ముందుకు తీసుకువచ్చి వారికి సరియైన న్యాయం చేయాలని , అడగందే అమ్మ కూడా అన్నం పెట్టదు అంటారు మరి మీరు చదువుకున్న బానిసల నాడు చదువుకో లేక మన పెద్దలు మోసపోయి, బానిసలు అయ్యారన్నారు మరి ఇప్పుడు కూడా మీరు బానిసలు అవుదాం అనుకుంటున్నారా...? లేక మన హక్కులను సాధించి, మనకు రావలసిన ప్రయోజనాలు ఫలాలు పొంది భవిష్యత్ తరాలకు దిక్సూచిగా మారతారో నిర్ణయించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మత్స్యకార దినోత్సవ సందర్భంగా ప్రతి ఒక్కరికి ఆమె ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. మళ్లీ వచ్చే సంవత్సరం కోకాపేట ఖాళీ స్థలంలో కాకుండా అప్పటివరకు పెద్దమ్మతల్లి దీవెనతో పూర్తి చేసుకున్న ముదిరాజ్ భవనంలో ఈ మత్స్యకార దినోత్సవం జరుపుకుంటామని ఆశిస్తున్నామని,అలాగే ఈనెల 30 వ తేదీన బీసీ డి, నుండి బీసీ ఏ లోకి మార్చాలని ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ దగ్గర ధర్నా చేపట్టడం జరుగుతుందని, ఈ ధర్నా చేయబోతున్నది నా గురించి కాదు మన ముదిరాజ్ జాతి కోసమన్నారు. జాతి భవిష్యత్తు గురించి దయచేసి ప్రతి ఒక్కరు ఆలోచించండి బీసీఏ ఇంప్లిమెంట్ అయ్యేవరకు మత్స్యకారుల సమస్యలు తీరేవరకు మనము ఏదో ఒక విధంగా పోరాటం చేస్తూనే ఉండాలన్నారు. మరి నాటి ముఖ్యమంత్రి ముదిరాజ్ తల్లిపాలు తాగానని చెప్పారు, మరి ఈనాటి ముఖ్యమంత్రి ముదిరాజులు మెజారిటీ అని చెప్తున్నారు కానీ ఇప్పటివరకు డీసీఐ ఇంప్లిమెంట్ కాలేదని , దయచేసి వచ్చేవరకు పోరాటం చేస్తూనే ఉండాలన్నారు.

# రవాణా శాఖ లో ఎన్ఫోర్స్మెంట్ ను మరింత కఠినతరం చేయండి

- రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి న్ఫోర్స్మెంట్ కోసం కొత్తగా ఏర్పడిన 33 జిల్లా స్థాయి బృందాలు ,3 రాష్ట్ర స్థాయి ఫ్లైయింగ్ స్క్వాడ్ నిరంతర తనిఖీలు చేపట్టాలి..
- వ్యవసాయ సంబంధిత ట్రాక్టర్ లు, సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఎన్ఫోర్స్మెంట్ చేయాలి
- 10 రోజుల వ్యవధిలో కొత్తగా ఏర్పడిన బృందాల ద్వారా రోడ్డు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 4748 కేసులు, 3420 వాహనాలు సీజ్
- హెవీ వెహికిల్ డ్రైవర్స్ కి పునశ్చరణ ట్రైనింగ్ ఏర్పాటు చేయండి
- మైనింగ్ శాఖతో సమన్వయం చేసుకుంటూ వాహనాల్లో ఓవర్ లోడ్ కాకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలి
- ఓవర్ లోడ్ చేసిన వాహనాల సీజ్, రెండవ సారి పట్టుబడితే పర్మిట్ రద్దు, డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్ రద్దు.
- జనవరి లో జరిగే రోడ్డు భద్రతా మాసం పై కార్యాచరణ రూపొందించండి..
- రవాణా శాఖ ఉన్నత స్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్ వెలుతురు నవంబర్ 21: రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి కొద్ది రోజులుగా రవాణా శాఖ అమలు చేస్తున్న సంస్కరణలపై మరింత కఠిన తరం చేసేలా రవాణా శాఖ ఉన్నత స్థాయి అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించి మరణాల రేటును నివారించే విధంగా అధికారులు పని చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. ఇందుకోసం ఎన్ఫోర్స్మెంట్ వేగవంతం చేయడానికి ఇటీవల రవాణా శాఖలో 33 జిల్లా స్థాయి బృందాలు, మూడు రాష్ట్రస్థాయి ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసింది. ఇందులో డిటిసి, ఆర్టిఏ ఇతర అధికారులు నిరంతరం ఇందులో తనిఖీలు చేపడుతున్నారు. తనిఖీలు ఏ బృందం ఎక్కడ చేపడుతుంది అనేదానిపై ముందస్తు సమాచారం లేకుండా ప్రతి రోజు ఉదయం 6 గంటలకి ఆయా బృందాలకు సమాచారం అందించి తనిఖీలు చేపట్టింది. గత 10 రోజుల వ్యవధిలో తనిఖీలు చేపట్టడం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు నిబంధనలు ఉల్లంఘించిన వారిపైన 4748 కేసులు నమోదు చేయబడ్డాయి. మొత్తం 3420 వాహనాలు సీజ్ చేయబడ్డాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎన్ఫోర్స్మెంట్ బృందాలు మరింత తనిఖీలు ముమ్మరం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారుల ఆదేశించారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు ఓవర్ లోడ్ వల్లే అధికంగా జరుగుతుండడంతో దాని మీద ఎక్కువగా దృష్టి సారించారు. ఓవర్ లోడ్ అయిన వాహనాలు సీజ్ చేయడంతో పాటు, రెండోసారి ఓవర్ లోడ్ తో వాహనం పట్టుబడితే ఆ వాహనం పర్మిట్ రద్దు చేయడంతో పాటు, వాహనం నడుపుతున్న డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్ కూడా రద్దు చేసేలా చర్యలు తీసుకోనున్నారు . అయితే ఓవర్ లోడ్ పై మైనింగ్ శాఖతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడైతే వాహనాల లోడింగ్ జరుగుతుందో అక్కడే నివారించేలా చర్యలు తీసుకోవాలన్నారు. హెవీ వెహికల్ డ్రైవర్ కి లైసెన్సు రెన్యువల్ సమయంలో పునఃశ్చరణ తరగతులు ఏర్పాటు చేసేలా కార్యాచరణ తీసుకోవాలని సూచించారు. రోడ్డు నిబంధనలు అతిక్రమిస్తున్న సమాచారాన్ని ప్రజల నుండి సమాచారం వచ్చిన రవాణా శాఖ అధికారులు వెంటనే స్పందించాలని ఆదేశించారు. గత సంవత్సరం నిర్వహించిన రోడ్డు భద్రత మాసోత్సవం మంచి ఫలితాలు ఇచ్చిందని ఈ సారి జనవరిలో జరిగే రోడ్డు భద్రత మాసోత్సవాలపై ఇప్పటినుంచే కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

ఇందులో విద్యార్థులు, డ్రైవర్లు, కార్మికులు, పోలీసులు, అధికారులు భాగస్వామ్యం ఉండేలా ఇప్పటి నుండి అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాల నుండి కాలేజీ వరకు వ్యాసరచన పోటీలు, రోడ్డు నిబంధన పై నాటకాలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఇందులో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉండేలా చేసి ప్రమాదాలు తగ్గించి మరణాల రేటు నివారించేలా కార్యాచరణ తీసుకోవాలని రవాణాశాఖ అధికారులను ఆదేశించారు. రవాణా శాఖలో పెండింగ్ లో ఉన్న ఖాళీల భర్తీ చేయడంతో పాటు , ప్రమోషన్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పది రోజులకు ఒకసారి ఎన్ఫోర్స్మెంట్ పై సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని ఆదేశించారు. సమీక్ష సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి , రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి , జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్లు రమేష్, చంద్రశేఖర్ గౌడ్, శివ లింగయ్య లు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ హయాంలో ఫామ్‌హౌజ్ పాలన

**- పచ్చకామెర్లు సోకిన వ్యక్తి కెటిఆర్**

**- ఘాటుగా విమర్శించిన ఎంపి చామల**



హైదరాబాద్,నవంబర్21( వెలుతురు):

పచ్చ కామెర్లు వచ్చిన వారికి లోకం అంతా పచ్చగానే కనపడుతోందని.. కేటీఆర్‌కి కూడా అలాగే ఉందని మాజీ మంత్రి కేటీఆర్ కి కాంగ్రెస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో ఫాం హౌస్ పాలన తప్పా.. ప్రజాపాలన ఎక్కడా చేయలేదని మండిపడ్డారు. తమ ప్రభుత్వంలో కేబినెట్‌లో అన్ని నిర్ణయాలు జరుగుతాయని కేటీఆర్ గతంలో ఒప్పుకున్నారని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబాన్ని విమర్శించడమే కేటీఆర్ పనిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. రేవంత్‌రెడ్డి కుటుంబంలో ఎంతమంది తమ ప్రభుత్వంలో ఉన్నారో కేటీఆర్ చెప్పాలని సవాల్ విసిరారు. కేటీఆర్ లాగా ఇంట్లో ఉన్నోళ్లందరికీ రాజకీయ పదవులను తమ ప్రభుత్వంలో ఇవ్వలేదని స్పష్టం చేశారు. కేటీఆర్ పదేళ్లు ఏం చేశారని, తెలంగాణకు తీసుకువచ్చిన పెట్టుబడులు ఏమయ్యాయని ప్రశ్నల వర్షం కురిపించారు. కేటీఆర్ అండ్ కో తెలంగాణకు మంచి చేయరని... తాము చేస్తుంటే అడ్డుకుంటున్నారని ధ్వజమెత్తారు. వ్యాపారవేత్తలను కేటీఆర్ బెదిరించారని ఆరోపించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ని ఓడగొట్టినా కేటీఆర్‌కు బుద్ధి మారలేదని ఎద్దేవా చేశారు. చివరికి జూబ్లీహిల్స్‌లో ఓడగొట్టినా కేటీఆర్ మారడం లేదని విమర్శలు చేశారు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. ఒక ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలిస్తేనే మాజీ మంత్రి కేటీఆర్ తట్టుకోలేక పోతున్నారని ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ విమర్శించారు. ఇంకో రెండు ఉప ఎన్నికలు వస్తే కేటీఆర్ అమెరికా పారిపోతారని ఎద్దేవా చేశారు. నేతలు ఎవరైనా తప్పు చేస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి దమ్ము, ధైర్యం ఏంటో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో చూపెట్టారని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓటమికి బాధ్యత వహిస్తూ కేటీఆర్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి రాజీనామా చేయాలని సవాల్ విసిరారు. జైలుకు పోవాలనే ఉత్సాహం కేటీఆర్‌కు ఎక్కువగా ఉందని సెటైర్లు గుప్పించారు. ఐదేళ్లు అడ్డగోలుగా దోచుకున్న సొమ్ముతో కేటీఆర్ విర్రవీగుతున్నారని మండిపడ్డారు. రూ. 55 కోట్ల విలువ చేసే 20 ఎకరాల భూమిని సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడికి కేటీఆర్ కట్టబెట్టారని ఆరోపించారు. ఫార్ములా ఈ కారు రేసు కేసు గురించి కేటీఆర్ ప్రెస్‌మీట్‌లో ఒకలా, కోర్టులో మరొకలా చెబుతున్నారని ఎద్దేవా చేశారు. జాతిపితలా కేటీఆర్ బిల్డప్ ఇస్తున్నారని దెప్పిపొడిచారు. కేటీఆర్ ఆరోపణలపై తమ ప్రభుత్వం లెక్కలతో సహా బయటపెట్టిందని స్పష్టం చేశారు. కవిత ఆరోపణలపై కేటీఆర్, హరీశ్‌రావు వెంటనే స్పందించాలని ఛాలెంజ్ చేశారు. కేటీఆర్ పైకి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూనే.. మరోవైపు అరెస్ట్ కాకుండా కోర్టు మెట్లు ఎక్కుతున్నారని ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ఎద్దేవా చేశారు.

# సంపాదకీయం.. నక్సల్స్ ఏరివేతే కాదు...గిరిజనుల అభివృద్ధి ముఖ్యం !



కార్పొరేట్ల కన్ను అటవీ ప్రాంతాలపైన, కొండల కింద ఉన్న గనుల పైన పడటంతో గిరిజనులను అక్కడి నుండి వెళ్లగొట్టడానికి వివిధ పేర్లతో కుట్రలు జరుగుతున్నాయన్నది లెఫ్ట్ పార్టీల వాదనగా ఉంది. ఇది ఎంత వరకు నిజయమో తెలియాలి. ఇదే నిజమైతే దీనికి ప్రజాస్వామ్య పద్దతిలో లెఫ్ట్ నేతలు కూడా పోరాటం చేపట్టాలి. ప్రజలను సమీకరించాలి. అడవులను నాశనం చేసేవారు ఎంతటి వారైనా నిలదీయాల్సిందే. అటవీ హక్కులను తిరస్కరిస్తున్నట్లుగా గుర్తిస్తే అందుకు ప్రజా ఉద్యమాలను నిర్వహించాలి. గిరిజనులతో నామమాత్రంగా కూడా చర్చించకుండానే పలు ప్రాజెక్టులను వారి నివాస ప్రాంతాల్లో చేపడుతున్నట్లుగా ఆరోపణలు చేస్తున్నారు. చట్ట ప్రకారం తప్పనిసరైన గ్రామసభలనుసైతం దాటవేస్తున్నారు. ఈ తరహా సర్కారీ దమనకాండపై అసంతృప్తిని, నిరసనను వ్యక్తం చేయడానికి కూడా అవకాశం ఇవ్వకుండా ఉక్కుపాదం మోపుతున్నారని అంటున్నారు. లెఫ్ట్ పార్టీలకు ఉద్యమాలు, పోరాటాలు కొత్త కాదు. ఇవే నిజమైతే ప్రజా ఉద్యమాలను నిర్మించాల్సిందే. కేంద్ర ప్రభుత్వం ప్రకటించినట్లుగానే తీవ్ర నిర్బంధ చర్యల ద్వారా మావోయిస్టులపై పై చేయి సాధించవచ్చు. కానీ, అణచివేతకు గురవుతున్న ప్రజానీకపు జీవన పరిస్థితుల్లో మార్పు రాకుంటే వారిలోని అసంతృప్తి మరోరూపం తీసుకోవచ్చు. ఇది ఒక సామాజిక ఆర్థిక సమస్య. క్షేత్రస్థాయిలో అసమానతలు రూపుమాపడమే దీనికి పరిష్కారం కావాలి. అలాగే గిరిజనులను పాలనలో భాగస్వాములను చేయాలి. వారి నివాస ప్రాంతాల్లో అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో నిర్ణయాధికారం వారిదే కావాలి. విద్య, వైద్య సౌకర్యాలతో పాటు, ఉపాధిని పెద్ద ఎత్తున కల్పించాలి. దీంతో అడవుల్లో అన్నల అవసరం రాకపోవచ్చు. మావోయిస్టుల పేరుతోనో, వారి సానుభూతిపరుల పేరుతోనో గిరిజనులపై పోలీసుల వేధింపులను, నిర్బంధాన్ని తక్షణం నిలిపివేయాలి. ఇకపోత నక్సల్స్ ఏరివేత వెనక ఇదే పరమార్థం అని అంటున్నారు. నక్సల్స్ ఏరివేతతో అటవీ సంపద వినాశనాన్ని ముడిపెట్టరాదు. ఇవి రెండు కూడా వేర్వేరు అంశాలు. అందువల్ల మావోయిస్టులు ఏరివేతను అడవుల సంరక్షణతో పోల్చరాదు. అడవులను కార్పోరేట్లకు కట్టిపెడుతున్నారని ఖచ్చితమైన సమచారం ఉంటే ఎవ్వరైనా పోరాడవచ్చు. ఇకపోతే లొంగిపోవడానికి వచ్చిన నక్సల్స్ నేత హిడ్మాను, ఆన భార్య, ఇతర అనుచరులను మట్టుపెట్టారని, క్రెడిట్ దక్కించుకోవడానికే పోలీసులు ఈ పనిచేశారని వస్తున్న వార్తలపై పోలీసులే నిజాలు వెల్లడిస్తారని అనుకుంటే పోరపాటే. ఎందుకంటే ఖాకీ దుస్తులు వేసుకున్న తరవాత వారికి మానవత్వం అన్నది ఉండదు. నక్సలైట్ ఉద్యమంలో ఎందరో పోలీసులు అసువులు బాసారు. ఎందరో క్రూరంగా హత్యకు గురయ్యారు. మందుపాతరలకు బలయ్యారు. ఇవన్నీ వారు తప్పకుండా పరిగణలోకి తీసుకుంటారు. దీనికితోడు ప్రభుత్వం వారికి టార్గెట్లు విధించింది. అందువల్ల చిక్కిన అవకాశాన్ని వదులుకోరు. అందులోనూ నక్సల్స్ విషయంలో అస్సలు ఉండదు. మనం ఇక్కడ రెండు వైపులా ఆలోచన చేయాలి. నక్సల్స్ కూడా తమ ఉద్యమంలో కిరాతకంగా వ్యవహరించారు. చంపడంలో ఆరితేరారు. ఖతం చేయడమే వారి ఉద్యమంగా సాగింది. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేశారు. మొత్తంగా నక్సల్స్ ఉద్యమంలో రెండువైపులా ప్రాణనష్టం జరిగింది. అమాయకులను ఎందరినో వారు పొట్టన పెట్టుకున్నారు. నేతలను బలితీసుకున్నారు. దీంతో వారు సాధించిందేమీ లేకపోగా, ఉద్యమం వల్ల దేశానికి తీవ్ర నష్టమే జరిగింది. అందుకే హిడ్మా లొంగిపోవడానికి వచ్చినా పట్టుకుని కాల్చేశారని అంటున్నారు. పోలీసులు అవకాశం కోసం చూస్తారు. అదను చూసి దెబ్బ తీస్తారు. ఇదంతా ఎలా ఉన్నా ఇరువైపులా హింస సరికాదు. నక్సల్స్ కూడా ప్రజల పక్షాన పోరాడడం మాని కేవలం అడవుల్లోనే ఉంటూ హింసాత్మక ఘటనలతో భీతావాహ పరిస్థితులను సృష్టించారు. నిజంగానే ఇప్పటికైనా నక్సల్స్ ఉంటే వారంతా జనజీవన స్రవంతిలోకి రావాలి. ప్రజల పక్షాన సమస్యలపై పోరాడాలి. ఇకపోతే అసలు ఆపరేషన్ కగార్ చేపట్టిందే హిడ్మా కోసమని, ఆయన కోసం డెడ్‌లైన్ కూడా పెట్టారని, ఆ గడువులోపలే పనిపూర్తయిందని మీడియాలో వస్తున్న కథనాలను చూస్తూనే ఉన్నాం. కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా కూడా పదేపదే మార్చి అంటూ టార్గెట్ పెడుతూనే ఉన్నారు. అందుకే తాజా రెండు ఎన్‌కౌంటర్లతో ఏం జరిగిందో అర్థం చేసుకోవచ్చు. భయోత్పాతం సృష్టించడమే లక్ష్యంగా జరిగే పోలీసు కనుసన్నల్లో జరిగే ఈ తరహా సంఘటనలు ఎంతమాత్రం సమర్థనీయం కాదని కొందరు అంటున్నారు. నక్స్లకు మద్దతుగా నిలిచిన వారికి ఇది మారణహోమంగానే ఉంటుంది. అదే సందర్భంలో రాజకీయ నేతలను, పోలీసులను నక్సల్స్ అత్యంత కిరాతకంగా హత్య చేసిన పలు సందర్భాల్లో ఇప్పుడు విమర్శలు చేస్తున్నవారు ఏనాడూ స్పందించలేదు. నక్సల్స్‌కు భయపడి వీరంతా మిన్నకున్నారు. నిజానికి ఇటువంటి అప్రజాస్వామిక, హింసాత్మక విధానాలను ఎవరు అవలంబించినా ఖండించాల్సిందే. ఇకపోతే మరో నక్సల్ నాయకుడు తిప్పిరి తిరుపతి పోలీసుల అదుపులో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. అదే నిజమైతే పోలీసులు అదుపులోకి తీసుకున్న వారందరినీ తక్షణం న్యాయస్థానాల ముందు హాజరుపర్చాలి. ఇకపోతే రెండు రోజులుగా రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవల కాలంలో ఎన్నడూ లేని విధంగా వరుసగా జరుగుతున్న మావోయిస్టుల ఎన్‌కౌంటర్లు, అరెస్టులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక కుదుపు కుదిపాయి. ఎందుకంటే ఇటీవలి కాలంలో ఎపిలో నక్సల్స్‌ఉన్న జాడలేదు. అందుకే ఈ ఎన్‌కౌంటర్లపై సహజంగానే అనుమానాలు రవాడం సహజం. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీప్రాంతంలో మంగళవారం ఉదయం జరిగిన పోలీసు కాల్పుల్లో మావోయిస్టు పార్టీ అగ్రనేత హిడ్మా, ఆయన భార్య రాజక్కతో సహా ఆరుగురు మరణించారు. ఈ సంఘటన రేపిన కలకలం చల్లారకముందే, 24 గంటలలోపే బుధవారం ఉదయం దాదాపు అదే ప్రాంతంలో జరిగిన మరో ఘటనలో ఏడుగురు మావో యిస్టులు ప్రాణాలు నేలకొరిగారు. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వమే మావోయిస్టుల నిర్మూలన కార్యక్రమాన్ని అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఆయుధాలతో సహా బేషరతుగా లొంగిపోవడం తప్ప మరో మార్గంలేదని సాక్షాత్తు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా పదేపదే ప్రకటించారు. ఆ హెచ్చరికల నేపథ్యంలోనే ఇవన్నీ సాగుతున్నాయని భావించాల్సిందే. ఆపరేషన్ కగార్ చేపట్టినతరువాత అంతా అయిపోయిందనుకుంటే పొరపాటు. అక్కడ నివసిస్తున్న గిరిజనుల సమస్యలు పరిష్కరించకుండా ముందుకు సాగితే పరిస్థితుల్లో మార్పు రాదని ప్రభుత్వాలు గుర్తించాలి.

## అంతరిక్ష ప్రయాణమే సులువు

**- బెంగళూరు రోడ్లు, ట్రాఫిక్‌పై శుభాంశు శుక్లా వ్యాఖ్యలు**

**- వైరల్‌లగా మారి నెట్టింటో పెద్ద ఎత్తు చర్చ**




**బెంగళూరు,నవంబర్21( వెలుతురు):**

బెంగళూరులో రోడ్ల దుస్థితి , ట్రాఫిక్ సమస్యలపై విమర్శల వర్షం కొనసాగుతూనే ఉన్నది. బయోకాన్ చైర్‌పర్సన్ కిరణ్ మజుందార్ షా, ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్‌వో మోహన్‌దాస్ వంటి ప్రముఖులు కూడా ఈ సమస్యలను లేవనెత్తారు. ఇక ఆన్‌లైన్ ట్రక్కింగ్ స్టార్టప్ బ్లాక్‌బక్ సీఈవో రాజేశ్ యాబాజీ ఏకంగా తమ ఆఫీస్‌ను బెంగళూరు నుంచి మార్చేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ జాబితాలో వ్యోమగామి శుభాన్షు శుక్లా కూడా చేరారు. అంతరిక్షంలో ప్రయాణించ డమే తేలిక..అంటూ బెంగళూరు ట్రాఫిక్‌పై వ్యోమగామి శుభాన్షు శుక్లా కామెంట్ చేశారు. అంతరిక్షయానంపై తాను చేసే ప్రసంగ సమయంతో పోలిస్తే బెంగళూరు రహదారులపై ప్రయాణం మూడు రెట్లు అధికమని వ్యోమగామి శుభాన్షు శుక్లా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారయి. గురువారం బెంగళూరు టెక్నాలజీ సమ్మిట్ లో 'ఫ్యూచర్ మేకర్స్ కాంక్లేవ్'కు హాజరయ్యే క్రమంలో మారతహళ్లి నుంచి మూడు గంటలపాటు ప్రయాణం చేయాల్సి వచ్చిందని శు క్లా పేర్కొన్నారు. ఇందులో మూడో వంతు సమయంలోనే తాను ప్రసంగాన్ని పూర్తి చేశానన్నారు. గత జూన్‌లో 'యాగ్జియం మిషన్' ద్వారా చేపట్టిన అంతరిక్ష ప్రయాణంపై ఆయన మాట్లాడుతూ అంతరిక్షంలో అడుగుపెట్టాక మన గుండెపై మోటారు వాహనం ప్రయాణించినట్లు ఉంటుందన్నారు. అక్కడి పరిస్థితులకు అలవాటు పడేందుకు కనీసం వారం రోజులు పడుతుందని వివరించారు. భూమికి వచ్చాక రెండు వారాలపాటు మన శరీరం అదుపు తప్పే ఉంటుందని తన అనుభవాన్ని వివరించారు. ఈ ప్రయాణం భారతీయ అంతరిక్ష విజయానికి ప్రతీక అని తెలిశాక గర్వంగా ఉందన్నారు. మనకు, మన అంతరిక్ష ప్రగతికి హద్దుల్లేవని ప్రకటించారు. అంతరిక్షం నుంచి భారతదేశం ఎలా కనపడుతుందో శుభాన్షు వీడియో రూపంలో చూపారు. ఈ సందర్భంగా ఆయన బెంగళూరు రోడ్లు, ట్రాఫిక్ సమస్యపైనా చేసిన కామెంట్స్ వైరల్‌గా మారాయి. దేశ ఐటీ రాజధానిలో జరిగిన బెంగళూరు టెక్నాలజీ సమ్మిట్ లో 'ఫ్యూచర్ మేకర్స్ కాంక్లేవ్'కు శు భాన్షు శుక్లా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు తాను మారతహళ్లి నుంచి ఎగ్జిబిషన్ సెంటర్‌కు మూడు గంటలు ప్రయాణం చేయాల్సి వచ్చింది. ఇందులో మూడో వంతు సమయంలో నే తాను ప్రసంగాన్ని పూర్తి చేశానంటూ వ్యాఖ్యానించారు. మారతహళ్లి నుంచి బీఈఎస్ వేదిక అయిన బెంగళూరు ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ సెంటర్‌కు మధ్య 34 కిలోమీటర్ల దూరం ఉంటుంది. సాధారణంగా ఒక గంటలో ప్రయాణించవచ్చు.

## మద్యం కుంభకోణంలో రిమాండ్ పొడిగింపు

**అమరావతి,నవంబర్21( వెలుతురు):**



ఏపీ మద్యం కుంభకోణం కేసులో నిందితుల రిమాండ్ ముగియడంతో అధికారులు వారిని విజయవాడ జిల్లా జైలు నుంచి ఏసీబీ కోర్టుకు తరలించారు. రాజ్ కెసిరెడ్డి, సజ్జల శ్రీధర్ రెడ్డి, అనిల్ చోక్రా, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వెంకటేశ్ నాయుడు, బూనేటి చాణక్యను జిల్లా జైలు నుంచి న్యాయస్థానానికి తీసుకువచ్చారు. గుంటూరు జైలు నుంచి మరో ఇద్దరు నిందితులు నవీన్ కృష్ణ, బాలాజీ కుమార్ యాదవ్‌ను హాజరుపరిచారు. ఈక్రమంలో ఏపీ మద్యం కేసు నిందితులకు న్యాయస్థానం డిసెంబర్ 5 వరకు రిమాండ్ పొడిగించింది. డిఫాల్ట్ బెయిల్ పొందిన నిందితులు మినహా మిగతా వారికి రిమాండ్ పొడిగించింది.

## 42% రిజర్వేషన్ కథలో హీరో ఎవరు..? విలన్ ఎవరు..?

# బీసీల ఉద్యమం ఎవరిపై?



మన్నారం నాగరాజు
సామాజిక రాజకీయ విశ్లేషకులు.

తెలంగాణ రాజకీయాల్లో బీసీల ప్రశ్న మళ్లీ ఉత్కంఠతకు చేరింది. 42 శాతం రిజర్వేషన్ అనే మాట ఒక్కటే రాష్ట్రంలో చర్చలన్నింటిని కమ్మేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం "తీసుకొస్తాం" అంటోంది. బీజేపీ "ఇచ్చేది మేమే" అంటోంది. ప్రతిపక్షాలన్నీ "మద్దతు" అన్న మంత్రాన్ని జపిస్తున్నాయి. ఎవరి సభలో చూసినా రిజర్వేషన్లే చర్చ. ఎవరి ఫ్లెక్సీలో చూసినా బీసీలే నినాదం. కానీ ఈ హడావిడిలో ఒక ప్రాథమికమైన, మౌలికమైన, అసలు మూలమైన ప్రశ్న మాత్రం ఎక్కడో కోల్పోతోందిబీసీల ఉద్యమం అసలు ఎవరిపై? ఇది చెప్పుకోకుండా ఉండలేని వాస్తవం: గతంలో బంద్ పిలిస్తే అన్ని పార్టీలు మద్దతిస్తాయి. రిజర్వేషన్ గురించి మాట్లాడితే అన్ని పార్టీలు మనకోసం ఉన్నట్టు నటిస్తాయి. ఎవరి సభలో చూసినా బీసీ బీసీ అన్న నినాదమే. కానీ ఇదంతా బీసీలకు మేలు చేసే రాజకీయంకాదు,బీసీలను మళ్ళీ ఉపయోగించుకునే ప్రయత్నమే. ఏ పార్టీ అయినా బంద్‌కు మద్దతు ఇవ్వడం, సోషల్ మీడియాలో పరివారం పోస్టులు పెట్టడం, ఫోటోలు క్లిక్ చేయించుకోవడం,ఇవి అసలు మన పోరాటానికి సహాయం కాదు. బీసీల ఉద్యమాన్ని బీసీలు కాకుండా పార్టీలు కాపాడుతున్నట్టుగా చూపే నాటకం మాత్రమే. ఈ నేపథ్యంలో 42 శాతం రిజర్వేషన్ అంశం రాజకీయ మాయాజాలానికి ప్రతీకగా మారింది. కాంగ్రెస్ "మేం తెచ్చుతాం" అని గట్టిగా చెబుతోంది. కానీ తెచ్చేది ఎలా? ఎక్కడి నుండి? ఏ రాజ్యాంగ సవరణతో? కేంద్రంలో తమకు అధికారమా? తమకున్న రాష్ట్ర మెజారిటీ మీద బీసీల హక్కులను ఎంతవరకు నిజమైన ప్రయత్నంగా తీసుకెళ్లగలరు? ఎన్నికలు పూర్తయ్యేలోపు ఈ మాటలు చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు సెక్షన్ 9పై పార్లమెంటులో చర్చ పెట్టే ధైర్యం కూడా చూపలేదు. రాష్ట్రంలో "ఇస్తాం" అంటారు.. కానీ కేంద్రంలో "చెప్పం" కూడా అంటారు. ఇది ఉద్యమమా? ఇది మోసమా? బీజేపీ విషయానికి వస్తేఅది కూడా భిన్నం కాదు. "రిజర్వేషన్ ఇవ్వగలిగేది మేమే" అంటారు. ఎందుకంటే కేంద్రంలో వారే ఉన్నారు. కానీ పదేళ్ళుగా కేంద్రంలో ఉంటూ ఓబీసీ జనగణనను ఎందుకు వాయిదా వేశారు? బీసీ రిజర్వేషన్లపై సవరణ ఎందుకు తీసుకురాలేదు? జాతీయ స్థాయిలో బీసీలకు పదునైన హక్కులు ఇచ్చే నిర్ణయాల్లో ఎందుకు ముందుండలేదు? నేడు తెలంగాణలో రిజర్వేషన్ మాట పుట్టి వాతావరణం వేడెక్కినప్పుడు "మేమే ఇస్తాం" అని మాటలు పెడతారు. అంటే బీసీలు ఎంత మాత్రం సీరియస్‌గా చూడకూడదో, అంతగా తమను ఉపయోగించుకోవాలని ప్రయత్నిస్తున్నదే అన్ని పార్టీల ధోరణి. ఇదంతా చూస్తే బీసీల పోరాటం రాజకీయ పార్టీల మీద జరుగుతున్నట్టు కనిపిస్తుంది. కానీ నిజానికి బీసీల పోరాటం ఎవరి మీద లేదన్నది చేదు సత్యం. ఎందుకంటే బీసీలు పోరాటం చేస్తూనే.. అదే పార్టీలకు పెద్దగా ప్రశ్నలు వేయకుండా, అదే పార్టీల బంద్ మద్దతు ప్రకటనలతో సంతోష పడుతూ, అదే పార్టీలతో కలసి ఫోటోలకు నిలబడి ఉద్యమాన్ని బలహీనపరుస్తున్నారు. ఉద్యమానికి శత్రువు పార్టీలే. కానీ ఉద్యమానికి మద్దతుదారులాగే అవి వేషధారణ చేస్తున్నారు. ఇదే "పొలిటికల్ ట్రాప్". బీసీలు దీనిని గ్రహించకపోతే, 42 శాతం రిజర్వేషన్ అనే విషయం మళ్లీ ఒక ఎన్నికల మాయే. ఈ పరిస్థితిలో బీసీల ఐక్యత గురించి చాలా మాటలు వినిపిస్తున్నాయి. కానీ ఐక్యత అంటే ర్యాలీల్లో నిలబడటం కాదు, నినాదాలు కేకలు వేయడం కాదు, బంద్ పిలిచి రహదారులు మూయడం కాదు. బీసీల అసలు ఐక్యత ఓటు పెట్టే సమయంలో కనబడాలి. అసెంబ్లీలో, పార్లమెంట్‌లో కనబడాలి. ఎందుకంటే బీసీలకు నిజమైన హక్కులు తెచ్చేది వీధుల్లో కేకలు కాదు, చట్టసభల్లో సంఖ్యాబలం. బీసీలు వీధిలో ఎంత గట్టిగా కేకలు వేసినా ఎవ్వరూ చట్టాల్ని మార్చరు. కానీ ఓటు పెట్టే సమయంలో బీసీలు ఏకమైతే ప్రభుత్వమే వంగాల్సి వస్తుంది. తెలంగాణలో బీసీలు 52% పైచిలుకు. అంటే రాష్ట్ర రాజకీయాల్లో అసలు కీ బలం వీరే. ఇంత శాతం ఉన్న బీసీలు ఆ శాతానికి తగిన నాయకత్వాన్ని ఎన్నుకోలేకపోవడం, చట్టసభల్లో బీసీల సంఖ్య సరిగ్గా పెరగకపోవడం,ఇదే రాజకీయ పార్టీల ధైర్యానికి కారణం. బీసీ ఓటును పగలగొట్టి, చిన్న చిన్న ఉపవర్గాలుగా విడదీసి, పార్టీలు తమ తమ మేనిఫెస్టోల్లో బీసీల కోసం బంగారు పర్వతాలు చూపించి, చివరికి అధికారంలోకి వచ్చిన తరువాత ఏమీ చేయకుండా వెళ్లిపోవడం,ఇదే చరిత్ర. అదే చరిత్రను మళ్లీ మళ్లీ పునరావృతం చేయడం బీసీలే. ఇక్కడే మరొక ముఖ్యమైన ప్రశ్న వస్తుంది,"బంద్ ఎవరిపై చేస్తున్నాం?" అన్నది. బంద్‌కు కేవలం ప్రభుత్వం మాత్రమే మద్దతివ్వలేదు, ప్రతిపక్షాలంతా ముందున్నారు. అంటే బంద్‌కు బీసీలు మాత్రమే కాదు, బంద్‌ను రాజకీయ పార్టీలు పోటీగా మద్దతిస్తున్నాయి. ఇలాచేయడం వల్ల అసలు లక్ష్యమే కలిసిపోతుంది. బంద్ అసలు ఎదురు చేసే శక్తి పార్టీలనే. కానీ ఆ పార్టీలు మద్దతుగా నిలబడితే, ఉద్యమం కొంచెం కూడా పదునుగా ఉండదు. ఇది పార్టీలు బీసీ ఉద్యమాన్ని తమ రాజకీయ లాభం కోసం దుర్వినియోగం చేస్తున్న సంకేతం.అందుకే బీసీలు అర్థం చేసుకోవాల్సిన నిజం ఏంటంటే,ఇవే పార్టీలు గతంలో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వలేదు. ఇవే పార్టీలు బీసీ జనగణనను ఆపేశాయి. ఇవే పార్టీలు బీసీ కార్పొరేషన్లను పేరుకే ఉంచి నిధులు కేటాయించలేదు. ఇవే పార్టీలు బీసీలను ప్రధాన మంత్రిత్వం, ముఖ్యమంత్రిత్వం వంటి అగ్రస్థానాలకు దూరంగా ఉంచాయి. ఏ పార్టీ బీసీలకు పొట్టి మాటల్లో మేలు చేసిందని చెప్పుకోగలదు? రెస్టరేషన్ హక్కుల విషయంలో, కోర్టు కేసుల విషయంలో, తరగతుల మీదించే అసమానతల విషయంలో ఒక పార్టీ అయినా ముందుకు వచ్చిందా? సమాధానం లేదు.

అయితే బంద్ ఎందుకు? ర్యాలీలు ఎందుకు? నినాదాలు ఎందుకు? ఈ పోరాటం ఎవరిపై?
ఈ పోరాటం ఎవరిపై అంటే ఒకే ఒక సమాధానం ఉంది ఈ పోరాటం బీసీలు ఎవరి మీద చేయాలంటే ఆ పార్టీలన్నింటిపైనే చేయాలి. ఏ ఒక్క పార్టీ ఒకే రోజు ఓటు కోసం, ఒకే రోజు ఫ్లెక్సీ కోసం, ఒకే రోజు ట్వీట్ కోసం బీసీలను ప్రేమిస్తున్నట్టు నటిస్తోంది. ఈ ప్రేమ నిజమైతే గతంలో ఎందుకు కనబడలేదు? ఈ ప్రేమ ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఎందుకు కనబడలేదు? ఈ ప్రేమ చట్టసభల్లో బిల్లులు వస్తున్నప్పుడు ఎందుకు కనబడలేదు?అదేంటంటే, నమస్తే రాజుగారు బీసీల ఓటు విభజన పార్టీలకు మేలు చేస్తుంది. బీసీల ఐక్యత పార్టీలకు ప్రమాదం. కాబట్టి బీసీలు ఐక్యంగా రావడం పార్టీలకు ఇష్టం ఉండదు. కానీ బంద్‌కు మాత్రం మద్దతిస్తారు. ఎందుకంటే బంద్‌లో వాళ్ళకు నష్టం ఉండదు.

బంద్ రాజకీయంగా ప్రభావం చూపే అవకాశం తక్కువ. కానీ బీసీలు ఒకే దిశగా ఓటు వేస్తేఅది పార్టీలు భరించలేని పరిస్థితి. అందుకే అన్ని పార్టీలు బంద్‌లో కనిపిస్తాయి.. కానీ బీసీలు కోరిన చట్టాల వద్ద కనిపించవు.ఇక్కడే ఒక వాస్తవం స్పష్టంగా నిలుస్తుంది,బీసీలకు ఉద్యమం అవసరం, కానీ పార్టీలు నడిపే ఉద్యమాలు కాదు. బీసీలకు బంద్ అవసరం, కానీ పార్టీల చేతిలోకి వెళ్లే బంద్ కాదు. బీసీలకు మద్దతు అవసరం, కానీ ప్రజల మద్దతు, పార్టీల మద్దతు కాదు. ఎందుకంటే పార్టీ మద్దతు అంటే పార్టీ ప్రయోజనం. బీసీల ప్రయోజనం మాత్రం ఎప్పటికప్పుడు వెనుకబడినట్లే.ఈ నేపథ్యంలో బీసీలకు ఒక్కటే మార్గం స్పష్టమవుతోందిఓటు ద్వారా నిర్ణయం తీసుకోవడం. ఇది మీరు చెప్పినట్టుగా రాజ్యాంగం ఇచ్చిన అసలు ఆయుధం. స్థానిక సంస్థల నుంచి అసెంబ్లీ వరకు, పార్లమెంట్ వరకుబీసీలు తమ శాతానికి తగిన నాయకత్వాన్ని ఎన్నుకోగలిగితే, ఏ పార్టీ అయినా రిజర్వేషన్ విషయంలో తప్పించుకోవడం అసాధ్యం. చట్టసభల్లో బీసీలు ఎక్కువైతే, రిజర్వేషన్లు లేవన్న మాటే ఉండదు. ఓబీసీ జనగణన ఆపిందెవరు, బలపరిచిందెవరు అన్నది పట్టించుకోకుండా, బీసీలే చట్టసభల్లో శక్తిగా మారితే రాజ్యాంగపరమైన మార్పులు తప్పనిసరి అవుతాయి.అందుకే నేడు అత్యవసరంగా బీసీలు గ్రహించాల్సిన విషయం ఇదే, బంగారు హామీలు ఇచ్చే పార్టీలను నమ్మి ఉద్యమం చేస్తే ప్రయోజనం లేదు. పార్టీలన్నీ మీ బంద్‌కు మద్దతిస్తాయి, కానీ మీ రిజర్వేషన్లకు కాదు. బీసీల ఉద్యమం పార్టీలను బలపరచడానికి కాదు, పార్టీలను ఒత్తిడికి గురిచేయడానికి. ఈ ఒత్తిడి రహదారుల మీద కాదు, చట్టసభల్లోనే కనిపించాలి. 42 శాతం రిజర్వేషన్ అన్నది ఎవరూ మనకు తెచ్చిపెట్టరు. అది బీసీలు ఏకమై రాజకీయ శక్తిగా మారినప్పుడు మాత్రమే సాధ్యం. కాంగ్రెస్ తెచ్చేది కాదు. బీజేపీ ఇచ్చేది కాదు. బంద్‌కు మద్దతిచ్చేవారు కూడా కాదు. బీసీలు తాము ఏకం అయితేనే రిజర్వేషన్ సాధ్యం. వాగ్దానాలు కాదు, ఓటు అనేదే బీసీ శక్తి అని గుర్తించాల్సిన అవసరం బీసీ ప్రజలపై ఉంది.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కలెక్టరేట్ ముట్టడించారు



**బషీర్ బాగ్ వెలుతురు 21 నవంబర్ :**
స్థానిక సంస్థలలో బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ బిసి సంఘం వర్కింగ్ అధ్యక్షులు నీల వెంకటేష్, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పగుళ్ళ సతీష్ బిసి ఐక్య వేదిక అధ్యక్షులు అనంతయ్య ఆధ్వర్యంలో వేలాది మంది బీసీ విద్యార్థులతో భారీ ర్యాలీనీ చేపట్టి హైదరాబాద్ కలెక్టరేట్ ను ముట్టడి చేశారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బీసీలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పార్టీ పరంగా ఇస్తామంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. పార్లమెంటులో ఇండియా కూటమి 240 మంది ఎంపీలు ఉన్నారు. వారు పార్లమెంటులో ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-%ణ%6 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది. కావున అసెంబ్లీలో చట్టం చేశారు. ఏమైనా న్యాయపరమైన సమస్యలు వస్తే సుప్రీం కోర్టుకు, ఏ కోర్టుకు ఎవరైనా వెళ్లిన బీసీలు కేసులు గెలిచే అవకాశం ఉంది. జనాభా ప్రకారం విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లతో పాటు స్థానిక సంస్థల రిజర్వేషన్లకు కల్పించే సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడానికి రాజ్యాంగ సవరణ జరగాలనీ ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఇందుకోసం అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయముకు రావాలని విజ్ఞప్తి చేశారు. రిజర్వేషన్ల సమస్యకు ప్రతి సారి వ్యతిరేకంగా కోర్టు తీర్పులు వస్తున్నాయి. దీనికి రాజ్యాంగ బద్ధత కల్పించడమే శాశ్వత పరిష్కార మని ఆర్ కృష్ణయ్య తెలిపారు.

## బిఅర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరుట్ల మోడల్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ నోట్ బుక్ లు పంపిణీ

**- యువత విద్యారంగంలో ఎంతో ఎదగాలి**

**- బిఅర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి**



**మంచాల వెలుతురు నవంబర్ 21:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరుట్ల గ్రామ మోడల్ పాఠ శాలలో పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ నోట్ బుక్ లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా బి అర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి మాట్లాడుతూ యువత విద్యారంగంలో ఎంతో ఎదగాలని ఎదుగుదలను ఆపుతున్నటు వంటి డ్రగ్స్ భూతాన్ని తరిమేయాలని దృఢ సంకల్పంతో బిఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా అవేర్నెస్ తీసుకొస్తూ అలాగే పదవ తరగతి పరీక్ష లో 570 మార్కులు సాధించిన ప్రతిఒక్క విద్యార్థికి 25 వేలరూపాయలు ఇస్తానని అన్నారు విద్యార్థుల భవిష్యత్తుకోసం నావంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పున్నం రాము నరసింహారెడ్డి మంగ ఐలయ్య మడుపు గోపాల్ ఎండి సద్దాం హుస్సేన్ బర్మల వెంకటేష్ కొత్తపల్లి సాయిగౌడ్ బూర పవన్ సుంకరి భా ను తదితరులు పాల్గొన్నారు

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

**- బీసీ జేఏసీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్**



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 21:**
బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి ఈ పార్లమెంటు సమావేశాలలోనే రాజ్యాంగ సవరణ చేయాలని పార్టీ పరంగా కాకుండా చట్టబద్ధంగా బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు కాచిగూడ లోని అభినంద్ గ్రాండ్ హెూటల్ లో జరిగిన బీసీ జేఏసీ రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొని బీసీ సంక్షేమ సంఘం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ చట్టబద్ధమైన 42% బీసీ రిజర్వేషన్లు అమలు చేయకుండా నిర్వహించే గ్రామపంచాయతీ ఎన్నికలను తక్షణమే ఆపివేయాలి.బీసీ రిజర్వేషన్ల చట్టబద్ధ మైన సాధన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి ప్రధానితో భేటీ జరపాలి.డిసెంబర్ ఒకటవ తేదీ నుండి జరిగే పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో కాంగ్రెస్ పార్టీ నుండి బీసీ రిజర్వేషన్లపై ప్రైవేట్ బిల్లును ప్రవేశపెట్టాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బూడిద మల్లికార్జున యాదవ్ పాలకూరి కిరణ్ పానుగంటి విజయ్ గుడూరు భాస్కర్ నరసింహ నాయక్ చింతకింద స్వామి తదితరులు పాల్గొన్నారు

## ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో అయ్యప్ప మహా పడిపూజలో పాల్గొన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం వెలుతురు నవంబర్ 21:**



ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్ మాజీ కౌ న్సిలర్ ఈగల రాములు గురుస్వామి నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజా కార్యక్రమంలో పాల్గొని అయ్యప్పకు ప్రత్యేక పూజలు చేసిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తీర్థప్రసాదాలు స్వీకరించారు అనంతరం అయ్యప్ప స్వాములు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు అయ్యప్పస్వాములు తదితరులు పాల్గొన్నా రు


# మెడిట్రూ మెడికల్ షాపుల బోర్డుపై డిస్కౌంట్ పదం తొలగింపు..

**- కృతజ్ఞతలు తెలిపిన వివిధ మెడికల్ షాపుల యజమాను లు**

**వెలుతురు, హైదరాబాద్ నవంబర్ 21 :**









వివిధ మెడికల్ షాపుల యజమానుల విజ్ఞప్తి మేరకు తమ మెడికల్ షాప్ వద్ద ఏర్పాటు చేసిన బోర్డుపై డిస్కౌంట్ పదాన్ని తొలగించామని విద్యానగర్ లోని మెడీ ట్రూ ఫార్మసి యజమాని రవీందర్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఫార్మసీ రంగంలో విశేష ప్రజాధరణ పొందిన తాము విద్యానగర్ లో ఇటీల నూతనంగా మెడి ట్రూ మెడికల్ షాపు ఏర్పాటు చేసి, భారీ డిస్కౌంట్ కూడా ఇస్తుమన్నారు. ఈ క్రమంలో షాపు వద్ద డిస్కౌంట్ బోర్డు ఏర్పాటు చేశామని చెప్పారు. డిస్కౌంట్ బోర్డు ఏర్పాటు కారణంగా తమకు ఇబ్బం దులు కలుగుతున్నాయని, డిస్కౌంట్ పథం తొలగించాలని నియోజకవర్గంలోని కొందరు మెడికల్ షాపుల యజమానులు తమని కోరారని తెలిపారు. అందుకు సానుకూల దృక్పధంతో స్పందిస్తూ తమ మెడికల్ షాపు ఎదుట ఏర్పాటు చేసిన బోర్డులపై ముద్రించిన డిస్కౌంట్ పదాన్ని తొలగించామని ఆయన వివరించారు. కాగా కోటి ఇందర్ బాగ్ లో షార్మసి హెూల్ సేల్ వ్యాపారులు ఇస్తున్నట్లుగానే తమ మెడికల్ షాప్ లో హెూల్ సేల్ రేట్లకే రిటైల్ లో మందుల విక్రయాలు కొనసాగిస్తామని రవీందర్ ఈ సందర్భంగా చెప్పారు.

## సొంటిరెడ్డి పున్నారెడ్డి అధక్షతన జాతీయ కర్రసాము సదస్సు మరియు సెలెక్షన్స్ ప్రారంభోత్సవ వేడుకలు



**కుత్బుల్లాపూర్ వెలుతురు నవంబర్ 21:**
గాజులరామారం డివిజన్ నందు గల ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ నందు బూమ్స్ అకాడమీ వారిచే నిర్వహించబడుకున్న జాతీయ కర్రసాము సెలెక్షన్స్ మరియు సదస్సు యొక్క ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు జాతీయ కర్రసాము యొక్క నిర్వాహకులు మహమ్మద్ రఫీ షేక్ అధ్యక్షత వహించగా టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేశారు. రెండు రోజుల పాటు ఈ సదస్సు కొనసాగుతుందని, ఇలాంటి సంప్రదాయ క్రీడలను ఆదరించాలని, ఇలాంటి ఆటలే పిల్లల మేధస్సు ను పెంపొందిస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమానికి ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ వైస్ చైర్మన్ చైతన్య పున్నారెడ్డి, బూమ్స్ అకాడమీ నిర్వాహకులు కృష్ణ, కర్రసాము ప్రదర్శించే చిన్నారులు మరియు వారి తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# ఆటోనగర్ డంపింగ్ యార్డు కెమికల్ దుర్వాసనపై వెంటనే చర్యలు తీసుకోవాలి అని అధికారులను ఆదేశించిన ఏమ్మెల్యే



**మన్సూరాబాద్ వెలుతురు నవంబర్ 21:**
మన మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఆటోనగర్ డంపింగ్ యార్డు పరిసర కాలనీలలోని ప్రజలు దుర్భరమైన దుర్వాసనతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న విషయం గురించి మన్సూరాబాద్ BRS పార్టీ మాజీ అధ్యక్షులు టంగుటూరి నాగరాజు అధ్యక్షతన, డంపింగ్ యార్డు నిర్మూలన కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో మన ఎల్.బి.నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. కొన్ని రోజుల క్రితం ఈ డంపింగ్ యార్డు పరిసరాల్లో ప్రత్యక్షంగా తిరిగి అన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే, డంపింగ్ యార్డు నిర్మూలన కార్యాచరణ కమిటీ ద్వారా ప్రస్తుత వాస్తవాలు తెలుసుకుని GHMC, హైడ్రా, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, FOREST TSSIC(IALA) తదితర శాఖల అధికారులతో, RAMKY యాజమాన్యంతో అక్కడ ఉన్న ఘోరమైన పరిస్థితుల గురించి వివరించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఘోరమైన కెమికల్ వాటర్ తో, ఆటోనగర్ ఇండస్ట్రియల్ పొల్యూటెడ్ డ్రైనేజ్ వాటర్ తో, ఫారెస్ట్ ఏరియాలోని కుంట నిండిపోయిన ప్రాంతములోని డర్టీ వాటర్ ను ప్రత్యేకంగా ట్యాంకర్స్ ను పెట్టి అత్యవసరంగా తరలించి ప్రజలు రోగాల భారీన పడకుండా చూడాలని హైడ్రా వారికి తక్షణమే ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో హైడ్రా వారికి సహకరించాలని ఆటవీ అధికారులకు సూచించారు. గతంలో ఎమ్మెల్యే మంజూరు చేయించిన STP (Sewerage Treatment Plant) ను త్వరితగతిన పూర్తి చేసి ఆటోనగర్ ఇండస్ట్రియల్ ప్రాంత డ్రైనేజ్ మొత్తం ఆ STP కి తరలించి, ప్రజలను రాబోయే రోగాల నుండి కాపాడాలని AILA కమిషనర్ కు ఎమ్మెల్యే గారు ఆదేశాలు జారీ చేశారు. ఆటోనగర్ ఇండస్ట్రియల్ ఏరియా నుండి మళ్లీ కెమికల్స్ తో కూడిన ఇండస్ట్రియల్ వేస్టేజ్ ఈ డంపింగ్ యార్డు వద్ద ఉన్న ఫారెస్ట్ కుంటలోనికి వస్తూ ప్రజలు తీవ్రమైన దుర్వాసనతో సత



మత మవుతున్నారు అని, వెంటనే ఇన్స్పెక్షన్ చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గారు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులకు పిర్యాదు చేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఇట్టి కార్యక్రమాలను పర్యవేక్షించడానికి వెంటనే ఆటోనగర్ డంపింగ్ యార్డ్ ప్రాంతానికి వెళ్లి, పనులను పరిశీలించడం జరిగింది. అక్కడ ఉన్న సిబ్బందితో మాట్లాడి వాళ్లకు దిశానిర్దేశం చేయడం జరిగింది. వాళ్లకి ఏ అవసరం ఉన్నా, వాళ్ళ విధులకు ఎవరైనా ఇబ్బంది పెట్టినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలపడం జరిగింది. ఎమ్మెల్యే సహకారంతో త్వరలోనే ఈ సమస్యను పూర్తిగా నివారించి, ప్రజల కష్టాన్ని తొలగిస్తామని తెలియజేస్తున్నాము.

# చేనేత కార్మికుల రుణమాఫీ నిధులు విడుదల చేసినందుకు పాలాభిషేకం

**- తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం**



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 21:**
చేనేత కార్మికుల రుణమాఫీ నిధులు మంజూరు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మరియు వ్యవసాయ చేనేత శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ల కు నారాయణగూడ పద్మశాలి భవన్ లో శుక్రవారం తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా దతెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి, మాట్లాడుతూ రుణమాఫీ నిధులు విడుదల చేసినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఆప్కో చైర్మన్ మండల శ్రీరాములు, భారత పద్మశాలి సంఘం యువజన విభాగం జాతీయ ఇన్చార్జ్ అవ్వారి భాస్కర్ భాగం తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచంద్రరావు, చేనేత విభాగం, కందగట్ల బిక్షపతి అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ కార్యదర్శి బొడ్ల తిరుపతి, టీ పిఎస్ ఉపాధ్యక్షులు గుర్రం శ్రవణ్, ఎల్బీనగర్ సర్కిల్ అధ్యక్షులు పున్న గణేష్ నేత, జిహెచ్ఎంసి జనరల్ సెక్రెటరీ కల్లేపల్లి రాజు, నల్లగొండ జిల్లా అధ్యక్షులు, పొట్ట బత్తిని సత్యనారాయణ గుర్రం వెంకన్న, ఎల్బీనగర్ చేనేత కార్మికుల అధ్యక్షులు చెరుకు స్వామి,, మునుగోడు చేనేత సహకార సంగం ఉపాధ్యక్షులు సంగిశెట్టి పరమేశ, సంగం, తదితరులు పాల్గొన్నారు



## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

**- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**



**కుత్బుల్లాపూర్ వెలుతురు నవంబర్ 21:**
దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అనంతరం పలు శుభ కార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# కోర్టు ఆదేశాల ధిక్కరణ... కంటెంప్ట్ కేసు వేస్తా..

**- అధికారులపై కాంగ్రెస్ నేత యుగంధర్ రెడ్డి ఫైర్..**

**కూకట్ పల్లి నవంబర్ 21 వెలుతురు:**
అక్రమ నిర్మాణం పట్ల చర్యలు చేపట్టని అధికారులపై కోర్టు ధిక్కరణ కింద తప్పకుండా కేసు వేయాల్సి వస్తుందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి వినాయక నగర్ కాలనీలో అనుమతులకు మించి అక్రమంగా అదనపు అంతస్తులు నిర్మించడంతో అక్రమ నిర్మాణం పట్ల చర్యలు తీసుకోవాలని పలుమార్లు కూకట్ పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. సర్కిల్ అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో అప్పటి కూకట్పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ ను, ప్రస్తుతం అపూర్వ చౌహాన్ కు కూడా



లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. అభిలాష అభినవ్ చర్యలు చేపట్టకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో హై కోర్టులో కేసు వేయాల్సి వచ్చిందని అన్నారు. దీంతో నెల రోజుల్లో అక్రమ నిర్మాణంపై చర్యలు చేపట్టి కోర్టుకు తెలపాలని కోర్టు కోరింది. అప్పటికీ అధికారులు ఏ విధమైన చర్యలు చేపట్టకపోవడంతో కోర్టు ధిక్కరణ కింద కేసు వేయడం జరిగిందని తెలిపారు. సుమారు సంవత్సరం గడుస్తున్నా అక్రమ నిర్మాణం పట్ల చర్యలు తీసుకోవడంలో విఫలం అయ్యారని కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కలిసి అక్రమ నిర్మాణం పట్ల హైకోర్టు చెప్పిన మాటలను గుర్తు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అపూర్వ చౌహాన్ ఎట్టకేలకు స్పందించి కూల్చివేతలకు పోలీసు బందోబస్తును ఇవ్వాలని బాలానగర్ పోలీసులకు పలుమార్లు లేఖ కూడా రాసినట్లు పేర్కొన్నారు. అయినా అక్రమ నిర్మాణం కూల్చివేసేందుకు అధికారుల నిర్లక్ష్య ధోరణి పట్ల అధికారుల మీద హై కోర్టులో కోర్టు ధిక్కరణ కింద కంటెంప్ట్ కేసు వేస్తానని యుగేందర్ రెడ్డి పేర్కొన్నారు.

## చెరుకు పంటకు టన్నుకు రూ.500 బోనస్ ఇవ్వాలంటూ రైతుల వినతి

**- సిడిసి చైర్మన్ ఎండీ అబ్దుల్ ముబీన్ కు వినతి పత్రం అందజేసిన జహీరాబాద్ రైతులు...**



**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:**
చెరుకు పంటకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు, ప్రభుత్వం ఇతర పంటలకు అందిస్తున్నట్లే చెరుకు టన్నుకు రూ.500 బోనస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ చెరుకు రైతులు సిడిసి కార్యాలయంలో సిడిసి చైర్మన్ మహ్మద్ అబ్దుల్ ముబీన్‌కు వినతిపత్రం అందజేశారు. రైతులు మాట్లాడుతూ చెరుకు సాగు ఖర్చులు భారీగా పెరిగిపోయిన నేపథ్యంలో ప్రస్తుత ధరలతో సాగు కొనసాగించడం కష్టసాధ్యమైందన్నారు. ఎరువులు, కూలీల ఖర్చులు, రవాణా వ్యయాలు పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం చెరుకు పంటకు ప్రత్యేక ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇతర పంటలకు ప్రభుత్వం ప్రకటించినట్లే చెరుకు పంటకు కూడా టన్నుకు రూ.500 బోనస్ ఇవ్వాలని స్పష్టంగా వినతిలో పేర్కొన్నారు. వినతి పత్రం స్వీకరించిన సిడిసి చైర్మన్ ముబీన్ మాట్లాడుతూ త్వరలోనే జిల్లా మంత్రి వర్యులు, సంబంధిత శాఖ మంత్రి మరియు సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్. గిరిధర్ రెడ్డి దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి సరైన పరిష్కారం వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చెరుకు రైతుల సంక్షేమం కోసం అవసరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని చైర్మన్ స్పష్టం చేశారు. ఈ సందర్భంలో సిడిసి డైరెక్టర్ మల్లారెడ్డి, రైతులు శ్రీకాంత్ రెడ్డి, బిల్లిపురం మాధవ రెడ్డి, కొండల్ రెడ్డి, నర్సింహులు, గోవర్ధన్ రెడ్డి, భీమయ్య, మొహిజోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మంచి జరగాలంటే చెడును వదిలేయాలని ప్రముఖ

**- మోటివేషనల్ స్పీకర్ ఇంపాక్ట్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు తెలిపారు**





**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 21 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం లయన్స్ క్లబ్ మరియు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ రీజియన్ 17 ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా మెంటల్ వెల్నెస్ సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత చదువులు చదివి స్థిరపడాలని ఆకాంక్షించారు. చెడు వ్యసనాలను దూరం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి, సబ్ కలెక్టర్ ఉమా హారతి, డిఎస్పి వెంకటరెడ్డి, మాస్టర్ ప్రొఫెసర్ స్పీకర్ విశ్వనాథం, ప్రొఫెషనల్ స్పీకర్లు శ్రీపాదరం సుదీర్ సెంటర్ శ్రీధర్ వీరమల్ల సుధీర్ బంధం రావూరి, తదితరులు ప్రోత్సాహక ఉపన్యాసాలు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సంగమేశ్వర, ఇంపాక్ట్ బాధ్యులు బి సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కల్పించడానికి ఎల్ఈడి మొబైల్ IEC వ్యాన్





**రంగారెడ్డి జిల్లా వెలుతురు నవంబర్ 21:**
హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కల్పించడానికి కార్యక్రమాలు జరుగుతున్నాయని , ఎల్ఈడి మొబైల్ IEC వ్యాన్ ను ద్వారా అవగాహన ప్రచార కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నట్టు రంగారెడ్డి జిల్లా వైద్య అధికారులు తెలిపారు. శు క్రవారం రోజున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ -డిస్టిక్ ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ ఫర్ హెచ్ఐవి ఎయిడ్స్ (దిశ)- రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో సమావేశం జరిగింది ఈ సందర్భంగా మనసురాబాద్ UPHC నుండి హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కల్పించడానికి ఎల్ఈడి మొబైల్ IEC వ్యాన్ ను డాక్టర్ వై పాపారావు అడిషనల్ DMHO గాలాల్జండా ఊపి ప్రారంభించారు. డాక్టర్ Y. పాపారావు గారు మాట్లాడుతూ ఈ వ్యాను జిల్లాలో 15 రోజులు వివిధ ప్రాంతాలలో ఎల్ఈడి ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తుంది. ఈ కార్యక్రమం వలన ప్రజలకు హెచ్ఐవి ఎయిడ్స్ పై ఉన్న అపోహలు, హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు మందులు, హెచ్ఐవి ఎయిడ్స్ పై ఉన్న చట్టాలు, హెచ్ఐవి ఎయిడ్స్ పై ఉన్న వివక్ష మొదలైన వాటిపై పూర్తి అవగాహన కల్పిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యు పి హెచ్ సి మన్సురాబాద్ స్టాప్, దిశ ప్రోగ్రామ్ మేనేజర్ డానియల్, క్లినికల్ సర్వీసెస్ ఆఫీసర్ రమేష్, డిఎండిఓ శివప్రసాద్, ఎన్జీవో స్టాప్, టీబి స్టాప్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల వైద్యానికి అండగా సీఎం రిలీఫ్ ఫండ్

**- జహీరాబాద్‌లో 13 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ...**

**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో శుక్రవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన 13 మంది లబ్ధిదారులకు ఈ చెక్కులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా. సిద్దం ఉజ్వల్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా డా. ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ, పేదలు అనారోగ్యంతో బాధపడినప్పుడు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపన్నహస్తంలా నిలుస్తుందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చికిత్స ఖర్చులు భారం కాకుండా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రభుత్వం కీలక భరోసా కల్పిస్తోందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్యరంగాన్ని బలోపేతం చేస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధిని విస్తరించి మరిన్ని వ్యాధులకు ఉచిత వైద్యం అందుబాటులోకి తెచ్చిందని వివరించారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల







మంజూరులో సహకరించిన రాష్ట్ర వైద్య%-%ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, సెట్విన్ చైర్మన్ యన్. గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డా. సిద్దం ఉజ్వల్ రెడ్డికి లబ్ధిదారులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నర్సింహారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ భీమయ్య, డీసీసీ ఉపాధ్యక్షుడు ముల్తాని, మాజీ వైస్ యం.పి.పి. రాములు, సిడీసీ డైరెక్టర్లు మల్లారెడ్డి, బాణోత్ చందర్, మాజీ సోసైటీ మల్లికార్జున్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ధనసిరి శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రంగా అరుణ్ కుమార్, జహీర్ అరబ్బీ, మాజీ ప్రజాప్రతినిధులు ఖాసింపూర్ రాజు, జగన్మోహన్, తూంకుట రాజు, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, లీగల్ సెల్ జిల్లా చైర్మన్ నథానెయల్, జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్ బబ్లూ, జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ న్యాల్కల్ మండల అధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్, ఎన్ఎస్యూఐ అసెంబ్లీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్టీ సెల్ కో ఆర్డినేటర్ రాజు నాయక్, మల్లికార్జున్, జుబేర్ పటేల్, నర్సింహా యాదవ్, నిజాం, ముస్తఫా, సిద్ధా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ స్కూల్ విద్యార్థినుల అద్వితీయ ప్రతిభ

**- సైన్స్ ఫెయిర్‌లో మెరిసిన ప్రతిభ స్కూల్ విద్యార్థినులు నీదా, సోఫియా**
**- విద్యార్థినులను, ప్రోత్సహించిన గైడ్ ఉపాధ్యాయులను అభినందించిన పాఠశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ చంద్రకళ...**

**జహీరాబాద్ వెలుతురు, నవంబర్ 21:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని ప్రతిభ మోడల్






హైస్కూల్ విద్యార్థినులు మరోసారి తమ ప్రతిభను చాటుతూ జిల్లా సైన్స్ ఫెయిర్‌లో రెండు విభాగాల్లో మొదటి బహుమతులు సొంతం చేసుకున్నారు. నారాయణఖేడ్‌లో నవంబర్ 18 నుండి 20 వరకు మూడు రోజుల పాటు జరిగిన జిల్లా సైన్స్ ఫెయిర్‌లో వివిధ పాఠశాలల విద్యార్థులు భారీగా పాల్గొని తమ సైన్స్ ప్రతిభను ప్రదర్శించిన సందర్భంలో ప్రతిభ స్కూల్ విద్యార్థినులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా 9వ తరగతి విద్యార్థినులు నీదా పర్వీన్, సోఫియా మహేక్‌లు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో రూపొందించిన "వ్యర్థాల నుండి విద్యుత్ ఉత్పత్తి" ప్రాజెక్టు జిల్లా స్థాయిలో మొదటి బహుమతిని సాధించింది. అదేవిధంగా "గ్రీన్ ఎనర్జీ" విభాగంలో కూడా మొదటి స్థానాన్ని పొందడం ద్వారా పాఠశాల ప్రతిష్టను మరింతగా పెంచారు. ఈ విజయాన్ని పురస్కరించుకొని శుక్రవారం పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో పాఠశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ చంద్రకళ, కీర్తికుమార్ విద్యార్థినులను, వారిని ప్రోత్సహించిన గైడ్ ఉపాధ్యాయులు ఇందిరారాణితో పాటు ఇతర ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను శాలువాలు, పూలమాలతో సన్మానించారు. ప్రిన్సిపాల్ చంద్రకళ మాట్లాడుతూ... విద్యార్థులు తమ కృషి, పట్టుదలతో జిల్లాస్థాయిలో మొదటి స్థానాలను సాధించడం పాఠశాలకు గౌరవకార్యం అని పేర్కొన్నారు. సైన్స్ ఫెయిర్‌లు విద్యార్థులలో సృజనాత్మకత, పరిశోధనా తత్వం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా ఇదే రీతిలో రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థినులకు అభినందనలు తెలిపారు.

# కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామిదేవాలయ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు ఆరంభం..

**- మహాత్మానగర్లో శ్రీ అయ్యప్ప స్వామి, గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ దేవత విగ్రహాల ఊరేగింపు..**
**- ప్రతిష్ట మహోత్సవ వేడుకల కోసం విచ్చేసిన శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి ....**



**తిమ్మాపూర్ వెలుతురు నవంబర్ 21:**
తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్( ఎల్ ఎం డి) గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ పుణ్యక్షేత్ర ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు శుక్రవారం రోజున కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీ అయ్యప్ప స్వామి, గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా శాస్త్రోక్తకంగా పూజలు నిర్వహించి , ఆయా విగ్రహాలతో మహాత్మా నగర్ గ్రామంలో భారీ ఊరేగింపు చేపట్టారు. అయ్యప్ప నామ స్మరణతో , అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తజనుల సందడి మధ్య దేవత విగ్రహాల ఊరేగింపు కన్నుల పండుగగా కొనసాగింది. అలాగే శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతిష్ఠా మహాకుంభాభిషేక మహోత్సవాలలో భాగంగా శు క్రవారం రోజున ఉదయం 8:30 గంటల నుండి మంగళ వాయిద్యము, చతుర్వేదముల స్వస్తి, పుణ్యాహవాచనము, ఆచార్యది రుత్విక్ వర్ణములు, యజ్ఞశాల ప్రవేశము, యజ్ఞశాల సంస్కారము, నవగ్రహ, మాతృక, యోగిని, వాస్తు, క్షేత్రపాలక, బ్రహ్మాది మండల దేవతా స్థాపనములు, హోమ కుండ సంస్కారము, అగ్ని ప్రతిష్ట ప్రధాన దేవతా హోమములు, సాయంత్రం 4:30 గంటల నుండి గణపతి,



నవగ్రహ, ప్రధాన దేవత మూర్తుల, మూల మంత్ర వాహనములు, పంచగ వ్యాధి వాసపూర్వక జలాధివాసము, హారతి, మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వినియోగముల కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. శ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ విద్యారణ భారతీయ స్వామి ప్రతిష్ట మహోత్సవ వేడుకల కోసం శుక్రవారం మధ్యాహ్నం మహాత్మ నగర్ విచ్చేశారు.శు క్రవారం రోజున ప్రారంభమైన వైదిక కార్యక్రమాలు వేదమూర్తి బ్రహ్మశ్రీ జక్కి కృష్ణావధాని ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. గురు స్వామి కావేటి పరమేశ్వర స్వామి , ఆలయ కమిటీ నిర్వాహకులు , అయ్యప్ప భక్తులు , మహాత్మ నగర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ప్రతిష్టాపన మహోత్సవ వేడుకల కోసం తరలివచ్చిన అయ్యప్ప భక్తులు, ప్రజలకు అన్న ప్రసాద వితరణ , అల్పాహారం ఏర్పాటు చేశారు.

# పాలకవర్గం లేక బల్దియాలో పెచ్చరిల్లిన అవినీతి

**- ప్రత్యేక అధికారిగా కలెక్టర్ ఉన్నా నిధులు పక్కదారి పట్టడం ఏంటి..?**
**- స్వచ్ఛ సర్వేక్షన్ నిధుల గోల్ మాల్ పై విజిలెన్స్ విచారణ జరిపించాలి**
**- మాజీ డిప్యూటీ మేయర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుగ్గిల్లపు రమేశ్ డిమాండ్**

కరీంనగర్, వెలుతురు నవంబర్ 21
నగరపాలక సంస్థలో పాలకవర్గం లేక, ప్రత్యేక అధికారుల పాలనలోనూ అవినీతి హెచ్చరిల్లిపోతుందని మాజీ డిప్యూటీ మేయర్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుగ్గిల్లపు రమేష్ ఆరోపించారు. శుక్రవారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో రమేష్ ఈ విధంగా పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం ద్వారా విడుదల చేసిన 30 లక్షల నిధులు, బల్దియాకు ప్రత్యేక అధికారినిగా ఉన్నా కలెక్టర్ హయాంలో గోల్మాల్ కావడం ఏమిటని ప్రశ్నించారు. స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం అమలు చేసినప్పటి నుండి, ఇప్పటివరకు వచ్చిన నిధులపై వాటిని ఖర్చు చేసిన అంశాలపై విజిలెన్స్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. స్వచ్ఛ సర్వేక్షన్ వాల్పెయింటింగ్లు వేయకుండా, హోర్డింగ్స్ ఏర్పాటు చేయకుండా, ఎలాంటి ప్రోగ్రామ్స్ చేయకుండా, కొంతమంది



బల్దియా అధికారులు, ఉన్నతాధికారులను చేతుల్లో పెట్టుకొని రూ.30 లక్షల అవినీతి బాగోతానికి తెరలేపారని విమర్శించారు. దేశవ్యాప్తంగా పట్టణాలు, నగరాల్లో కేంద్ర ప్రభు త్వం స్వచ్ఛసర్వేక్షణ్ అమలులో ఇలాంటి అవినీతి అధికారుల పనితీరుతో కరీంనగర్ ర్యాంక్ పడిపోయిందన్నారు. నగరంలో స్వచ్ఛ సర్వేక్షణ్ పై ప్రజలకు ఎలాంటి అవగాహన కల్పించక పోయినా, ఈ సంవత్సరం నగరంలో స్వచ్ఛ సర్వేక్షణ్ విజయవంతానికి వాల్పెయింటింగ్స్, హోర్డింగ్స్ ద్వారా ప్రచారం కల్పించినట్లుగా పెద్ద ఎత్తున బిల్లు తీసుకోవడం చూసుకుంటే అవినీతి ఏ మేరకు కార్పొరేషన్ లో పెరిగిపోయిందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ ఏడాది ఒక కార్యక్రమాన్ని మినహాయిస్తే ఎన్ని కార్యక్రమాలు చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని కోరారు. వాల్పెయింటింగ్, హోర్డింగ్స్ ద్వారా ప్రచారంతో పాటు, కార్యక్రమాల నిర్వహణ పేరిట నగరపాలకసంస్థలో రూ.30 లక్ష లు బిల్లు చేయడం అధికారుల అవినీతికి పరాకాష్టగా మారిందన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు ప్రత్యేక అధికారిగా ఉన్న జిల్లా కలెక్టర్ స్పందించి స్వచ్ఛ స్వచ్ఛ సర్వేక్షన్ నిధుల గోల్ మాల్ పై విచారణ అధికారిని నియమించి లోతుగా దర్యాప్తు చేయాలని విజ్ఞప్తి చేశారు. అవినీతి కి పాల్పడిన అధికారిని గుర్తించి సర్వీస్ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిజెపి పార్టీ ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని హెచ్చరించారు.

## ప్రజలకు ఇబ్బంది కలవకుండా రోడ్డు పనులను చేపట్టాలి

**- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ వెలుతురు నవంబర్ 21:**
శుక్రవారం రోజున 126 – జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని బీరప్ప నగర్ – మగ్దూం నగర్ మసీదు – పైపులైన్ రోడ్డు వరకు నూతనంగా నిర్మించనున్న రోడ్డు పనులను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మగ్దూం నగర్ మసీదు నుంచి బీరప్ప నగర్ మీదుగా పైప్ లైన్ రోడ్డు వరకు నూతనంగా చేపట్టనున్న రోడ్డు నిర్మాణం ద్వారా అవుట్ పోస్ట్ వద్ద ట్రాఫిక్ రద్దీ తగ్గడంతోపాటు త్వరగా గమ్యాన్ని చేరుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, స్థానిక నాయకులు, కాలనీ వాసులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.ం

## ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ కి శుభాకాంక్షలు తెలిపిన డా. సత్యం శ్రీరంగం...



**కూకట్ పల్లి నవంబర్ 21 వెలుతురు:**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల పరిశీలకుడి గా నూతనంగా నియమితులైన ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ ని శుక్రవారం గాంధీ భవన్ లో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, పీసీసీ ఉపాధ్యక్షులు టి. కుమార్ రావు, కైలాష్ కుమార్ లు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇరువురి భేటీలో పలు అంశాల గురించి సుదీర్ఘంగా చర్చించారు.

## విద్యార్థి సమస్యలపై పోరాడుతున్న ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకుడు ఉప్పల ఉదయ్ ను అరెస్ట్ చేయడం సబబు కాదు.

**- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్**



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 21:**
విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకుడు ఉప్పల ఉదయ్ కుమార్ ను అరెస్టు చేయడం సబబు కాదని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ఒక ప్రకటనలో ఖండించారు.ఓయూ డిప్యూటీ రిజిస్ట్రార్ శారద గారు ఫిర్యాదు మేరకు కేసు పెట్టి అరెస్టు చేయడాన్ని బీసీ జేఏసీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నాం వెంటనే అరెస్టు చేసిన ఉదయ్ కుమార్ ని బేషరతుగా విడుదల చేయాలని అదేవిధంగా కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నా.

## నేడు ఓయూలో జాబ్‌మేళా

**హైదరాబాద్,నవంబర్21( వెలుతురు):**
ఉస్మానియా యూనివర్సిటీ లోని ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో మిత్రా ఏరిన ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ నెల 22 న శనివారం ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నది. ఉస్మానియా యూనివర్సిటీ, ఆర్ట్స్ కాలేజ్ ఎదురుగా ఉన్న ఎంప్లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారు. మిత్రా ఏరిన ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ లోని ,(టెక్నీషియన్ / సర్వీస్ అడ్వైజర్ )25 పోస్టులను ఈ జాబ్ మేళా ద్వారా భర్తీ చేయనున్నారు. డిగ్రీ చేసిన యువతి యువకులకు18 నుండి 30 సంవత్సరాల వయసు వారికి మాత్రమే ఈ జాబ్ మేళాలో అవకాశం కల్పిస్తున్నట్లు యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డిప్యూటీ చీఫ్ ఒక ప్రకటనలో తెలియజేసింది. రూ.15,000 నుండి రూ.25,000 వేలవరకు వేతనం ఉండే ఈ టెక్నీషియన్ / సర్వీస్ అడ్వైజర్స్ ఉద్యోగాలకు మరిన్ని వివరాలకు 7799884996, 7799464344 నంబర్లను సంప్రదించాలని ఆ ప్రకటనలో కోరారు. విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ తో ఉస్మానియా యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ బ్యూరో వద్ద నేరుగా నవంబర్ 22 ,2025 న హాజరు కావాలని ప్రకటనలో పేర్కొన్నారు.

## భారీగా పెరిగిన యాదాద్రి ఆదాయం

**- కార్తీకంలో 20 లక్షల 52 వేల మంది దర్శనం**

**యాదాద్రి,నవంబర్21( వెలుతురు):**



కార్తీక మాసం నేపథ్యంలో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని భారీగా భక్తులు దర్శించుకున్నారు. దేవాలయంలో భక్తుల రద్దీ ఎప్పటిలాగే భారీ స్థాయిలో నమోదైంది. ఈ మాసంలో స్వామివారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 20 లక్షల 52 వేల దాటింది. భక్తుల సంఖ్య పెరగడంతో దేవాలయ ఆదాయం కూడా గణనీయంగా పెరిగింది. ఈ కార్తీక మాసంలో యాదాద్రికి వచ్చిన మొత్తం ఆదాయం రూ.17 కోట్లు 62 లక్షలు 33 వేల 331. గతేడాది ఇదే కాలంలో వచ్చిన ఆదాయం రూ. 14 కోట్లు 30 లక్షలు 69 వేల 481. అంటే ఈసారి గతేడాదితో పోలిస్తే రూ. 3 కోట్లు 31 లక్షలు 63 వేల 850 అదనపు ఆదాయం స్వామివారి దేవాలయానికి వచ్చింది. అధిక భక్తులు, సేవలు, విరాళాలు, ప్రసాద అమ్మకాల కారణంగా ఆదాయం పెరిగిందని దేవస్థానం అధికారులు పేర్కొంటున్నారు. కార్తీక మాసంలో యాదాద్రి యాత్రకు భక్తుల విశ్వాసం, ఆసక్తి ఏ స్థాయిలో ఉందో ఈ సంఖ్యలు మరోసారి రుజువు చేస్తున్నాయి.

# ఇందిరానగర్ స్కూల్ టాప్ 3

**- ఇక్కడికి రావాలంటే ఎంతో ఉత్సాహం కలుగుతుంది**

**- స్కూల్‌లో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన హరీష్ రావు**



**సిద్దిపేట,నవంబర్21( వెలుతురు):**
సిద్దిపేట పట్టణంలోని ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. రాష్ట్రంలో టాప్ 10 స్కూల్స్‌లో ఇందిరానగర్ టాప్ 3 లో ఉందని హరీశ్‌రావు తెలిపారు. ఇంకొంచెంఫెసిలిటీస్ ఇవ్వగలిగితే ఇంకా ముందుకెళ్తారని అన్నారు. పాఠశాల అభివృద్ధికి ల్యాబ్, డైనింగ్ హాల్ కావాలని అడిగారని.. అవి నెల రోజుల్లోనే అందిస్తానని తెలిపారు. అవసరమైతే తన సొంత డబ్బులతో చేస్తానని.. లోటు మాత్రం రానియ్యనని పేర్కొన్నారు. నేను ఏది చేయాలనుకున్నా కూడా ఫస్ట్ చేయగలిగింది ఇందిరానగర్ స్కూల్‌కు మాత్రమేనని స్పష్టం చేశారు. నేనెప్పుడూ ఈ స్కూల్‌కి వచ్చినా ఒక కొత్త శక్తిగా తిరిగి వెళ్తాను.. ఇది ఒక గొప్ప భావన అని హరీష్ రావు అన్నారు. ఇంత బాగా తీర్చి దిద్దినందుకు, విద్యార్థులను ఇంత బాగా ప్రోత్సహిస్తున్నందుకు ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. సిద్దిపేటకు ఉపాధ్యాయులు రావాలని కొందరు అనుకుంటారు, కానీ ఇందిరానగర్ రావాలంటే చాలామంది భయపడతారని హరీశ్‌రావు అన్నారు. కానీ ఇక్కడికి వచ్చిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు అభినందనలు అని అన్నారు. ఇష్టంతో పనిచేస్తున్నారు కాబట్టి ఇంతటి ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. నేను సహకారం మాత్రమే చేయగలుగుతాను.. కానీ ఆ విజయం మన ఉపాధ్యాయుల పట్టుదల, కృషి తోనే సాధ్యమని చెప్పారు. నిజంగా విద్యార్థులు, తల్లిదండ్రుల పక్షాన మా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు. సిద్దిపేటలో ఫార్మసీ కాలేజ్ కట్టించామని. దానికి మన ఎగ్జిబిషన్ సొసైటీ వాళ్ల సహకరంతో నా సొంత డబ్బులతో ఆరు ఎకరాల స్థలం కొని బీ ఫార్మసీ కళాశాల కట్టించానని హరీశ్‌రావు తెలిపారు. సిద్దిపేటలో రెండు మెడికల్ కాలేజీలు, రెండు నర్సింగ్ కాలేజీలు, రెండు పారామెడికల్ కాలేజీలు, నాలుగు పాలిటెక్నిక్ కాలేజీలు, ఃఙూఇ అగ్రికల్చర్ ఇలా అన్ని విద్యాలయాలు ఉన్నాయని అన్నారు. ఇక్కడ విద్యార్థులు విద్యతో పాటు జాతీయస్థాయి క్రీడల్లో రాణిస్తున్నారని తెలిపారు. జి.ఖ.ఊ.ఙూ ఇందిరానగర్ నుంచి మహమ్మద్ అనాస్ నేషనల్ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో కెప్టెన్‌గా ఉండటం చాలా గర్వకారణమని పేర్కొన్నారు. ప్రతి మ్యాచ్‌లో రన్నర్ అయ్యాడని.. ప్రతి మ్యాచ్‌లో గోల్ కొట్టి ప్రతిష్ట పెంచాడని. మన స్కూల్ విద్యార్థి ఇంద్రానగర్ విద్యార్థి అని అన్నారు. ఈ సంవత్సరం స్కాలర్‌షిప్‌లో మొత్తం 45 మందికి సీట్లు వస్తే.. సిద్దిపేట నుంచి కేవలం ఇందిరానగర్ నుంచే 16 మందికి సీట్లు వచ్చాయన్నారు. అంటే దాని ముందు టీచర్ మరియు విద్యార్థుల డెడికేషన్ ఉందని తెలిపారు. ఆటో డ్రైవర్ పిల్లలు, ఆటో కార్మికుల పిల్లలు, కూలీల పిల్లలు టాప్‌లో ఉండటం మనకు గర్వకారణమని చెప్పారు. 260 మంది టెన్త్ స్టూడెంట్స్ ఉన్నారని అన్నారు. ఈ సంవత్సరం కూడా 600 మార్కుల్లో 550 పైగా సాధించిన వారు 16 మంది ఉన్నారని.. 550 మార్కులకు పైగా ఎంతమంది తెచ్చుకుంటే అందరికీ నేను క్యాష్ ప్రైజ్ ఇస్తానని ప్రకటించారు. క్యాష్ ప్రైజ్ తో పాటు సిల్వర్ మెడల్ ఇస్తానని తెలిపారు. టీవీలు చూడొద్దు, ఫోన్ వాడొద్దు, ఫంక్షన్స్‌కి వెళ్లొద్దని.. చదువులో ఏకాగ్రత సాధించి భవిష్యత్తుకి అడుగులు వేయండని సూచించారు. త్వరలోనే మీ అమ్మానాన్నలకు ఉత్తరం రాస్తానని అన్నారు. ముఖ్యమంత్రి ఆఫీస్ నుంచి కూడా రికమండేషన్స్ రావడం ఇదే ఇందిరానగర్ స్కూల్ గొప్పదనమని అన్నారు. భవిష్యత్ లో ఇంకా ఏమి కావాలన్నా నేను అన్ని విధాలా అండగా ఉంటానని తెలిపారు. ఎవరైతే మంచిగా చదువుకుంటారో, ఎవరైతే స్కూల్‌కి సెలవులు పెట్టకుండా రెగ్యులర్‌గా వస్తారో వారికి ప్రత్యేకంగా ఒక బస్సు పెడతానని తెలిపారు. అందులో నుంచి కొందరిని అసెంబ్లీకి తీసుకెళ్లి చూపిస్తానని చెప్పారు.

# ప్రభుత్వ వైఫల్యాలు ఎత్తి చూపినందుకే కక్షసాధింపు

**- కెటిఆర్‌పై విచారణకు అనుమతి ఇందులో భాగమే**

**- మండిపడ్డ మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్**



**హైదరాబాద్,నవంబర్21( వెలుతురు):**
అనునిత్యం ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతున్నందుకే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కాంగ్రెస్ సర్కారు కక్ష సాధిస్తున్నదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. ఫార్ములా– ఈ రేస్ కేసులో కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి ఇవ్వడం కక్ష సాధింపు చర్య అని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రతీకార రాజకీయాల్లో భాగంగా కేటీఆర్‌పై ఈ కార్ రేస్ కేసును తెరపైకి తెచ్చారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. కేంద్రంలోని బీజేపీతో చీకట్లో చేతులు కలిపి బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నారని, ఫార్ములా ఈ కేసులో చట్టపరమైన స్థిరత్వం, వాస్తవ ఆధారాలు, సాక్ష్యాలు లేవు, ఫార్ములా ఈ రేస్‌పై గతంలో లైడిటెక్టర్ టెస్ట్‌కు సిద్ధమని కేటీఆర్ చేసిన సవాల్‌కు రేవంత్ రెడ్డి తోకముడిచారని ఆరోపించారు.రెండేండ్లుగా ఫార్ములా ఈ రేస్‌పై విచారణ పేరిట సాగదీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం సాధించింది ఏమీ లేదని ఆయన అన్నారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను నిలువరించేందుకు మరోసారి ఈ–కార్ రేస్ కేసు పేరిట కుట్రలను తెరపైకి తెచ్చిందని హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచిన కేటీఆర్‌పై రేవంత్‌రెడ్డి అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా పెట్టుకుని రెండు జాతీయ పార్టీలు పని చేస్తున్నాయని ఆరోపించారు. కేటీఆర్‌ను ప్రజాక్షేత్రంలో ఎదుర్కొనే దమ్ములేకే కుట్రలకు తెగబడుతున్నాయని మాజీ మంత్రి మండిపడ్డారు.దేశంలో కాంగ్రెస్, బీజేపీలు కేంద్రంలో బద్ధ శత్రువులు కానీ, తెలంగాణలో మాత్రం వారిది అన్నదమ్ముల అనుబంధం అని అన్నారు. ప్రాంతీయ పార్టీలను, యువ నాయకత్వాన్ని రాజకీయంగా నిర్మూలించడం, ప్రాంతీయ పార్టీలను బలహీనపరచడమే జాతీయ పార్టీల ప్రధాన అజెండా అని ఆరోపించారు. నిన్నటికి నిన్న బీహార్‌లో ఆర్జేడీని కాంగ్రెస్, బీజేపీలు కలిసి మట్టికరిపించాయని, అలాగే యూపీలో సమాజ్‌వాదీ పార్టీని, కర్ణాటకలో జేడీఎస్‌ను, ఢిల్లీలో ఆప్‌ను, మహారాష్ట్రలో ఎన్సీపీ, శివసేనలను ఇంకా అనేక ప్రాంతీయ పార్టీలను పూర్తిగా బలహీన పరిచాయని గుర్తు చేశారు.దేశంలో యువ నాయకత్వం ఎదుగుదలను నిరోధించడమే మోదీ–బీజేపీల ఎజెండా. అందుకే అఖిలేష్ యాదవ్, తేజస్వీ యాదవ్, కేటీఆర్, ఉదయనిధి స్టాలిన్ వంటి యువ నేతలను బీజేపీ టా÷–గ్గ÷ట్ చేసింది, ఉత్తరాదిలో అనుసరించిన వ్యూహాన్నే తెలంగాణలోనూ బీజేపీ–కాంగ్రెస్ పార్టీలు అనుసరిస్తున్నాయని, అందులో భాగంగానే తెలంగాణలో కేసీఆర్ కుటుంబాన్ని ఇబ్బందులు పెట్టేందుకు జాతీయ స్థాయిలో బద్ధ విరోధులు అప్రమిత్రులు అయ్యారు. దర్యాప్తు సంస్థలను గుప్పిట్లో పెట్టుకొని బీఆర్ఎస్ నేతలపై రాజకీయ ప్రేరేపిత కేసులు పెడుతున్నారు. ఈ క్రమంలోనే ఫార్ములా ఈ– రేస్‌ను పదే పదే తెరపైకి తెస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ పేరుతో కేసీఆర్‌ను వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక ఎన్నికల నేపథ్యంలోనే రేవంత్, బీజేపీలు కలిసి మళ్లీ ఈ–కార్ రేస్‌ను తెరపైకి తీసుకువచ్చారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసింది. 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని నమ్మించి గొంతుకోసింది. ఇచ్చిన హామీని తుంగలో తొక్కి, మాటమార్చి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం సాధ్యం కాదని తేల్చేసింది. రాజ్యాంగబద్ధంగా కాకుండా, పార్టీ పరంగా బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని బీసీ సమాజాన్ని తడిగుడ్డతో గొంతుకోసింది కాంగ్రెస్ ప్రభుత్వం. అటు బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ పార్టీ ప్రత్యక్ష పోరాటం చేస్తున్నది. అందుకే డైవర్షన్ రాజకీయాలు, డ్రామా పాలిటిక్స్‌కు స్థానిక సంస్థల ఎన్నికల వేళ ఈ–రేస్‌ను తెరపైకి తీసుకువచ్చారని అన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ద్రోహంపై, రేవంత్ నయవంచక పాలనపై ప్రజల్లో చర్చ జరగకుండా మీడియా అటెన్షన్ మొత్తం ఈ–రేస్ చుట్టే ఉండాలని రేవంత్ కుట్రలు చేస్తున్నాడని రేవంత్ రెడ్డి మండిపడ్డారు.

# హమాస్ తరహాలో దాడులు..ఆయుధాల సమీకరణ

**- ఆయుధాగారాలుగా ఆస్పత్రుల ఎంపిక**

**- ఎన్ఐఎ దర్యాప్తులో వెల్లడవుతున్న కుట్రలు**



**న్యూఢిల్లీ,నవంబర్21( వెలుతురు):**
ఢిల్లీ పేలుడు ఘటనపై అధికారులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తులో భాగంగా అరెస్టయిన టెర్రర్ వైద్యులను విచారిస్తున్నారు. ఈ విచారణలో వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ కుట్రలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఇజ్రాయెల్‌పై 2023 అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదులు జరిపిన దాడి తరహాలో ఢిల్లీలోని రద్దీ ప్రదేశాల్లో దాడులకు కుట్ర పన్నినట్లు తేలిన విషయం తెలిసిందే. తాజాగా మరో విషయం వెలుగులోకి వచ్చింది. హమాస్ తరహాలోనే ఆయుధాలను దాచేందుకు ఈ వైట్ కాలర్ ఉగ్ర ముఠా ఆసుపత్రులను ఎంచుకున్నట్లు తేలింది. ఇజ్రాయెల్‌తో యుద్ధం సమయంలో గాజాలోని పలు ఆసుపత్రుల కింద హమాస్ స్థావరాలు బయటపడిన సంగతి తెలిసిందే. పెద్ద ఎత్తున పేలుడు పదర్థాలు, ఆయుధాలను ఆసుపత్రుల కింద డంప్ చేసినట్లుగా ఐడీఎఫ్ గుర్తించింది. అదే తరహాలో జమ్ము ఆసుపత్రుల కింద ఆయుధ డంప్‌ను ఏర్పాటు చేసేందుకు వైట్ కాలర్ టెర్రర్ కుట్ర పన్నినట్లు అధికారులు గుర్తించారు. ఢిల్లీ పేలుడు, ఫరీదాబాద్ ఉగ్ర మాడ్యూల్‌తో సంబంధం ఉన్న వైద్యులు మొహమ్మద్ షకీల్, అదిల్ అహ్మద్ రాథర్, షాహీన్ సయీద్‌ను దర్యాప్తు అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్న విషయం తెలిసిందే. వీరిలో షకీల్, షాహీన్ ఫరీదాబాద్‌లోని అల్ ఫలాహ్ ఆసుపత్రిలో పనిచేస్తున్నారు. ఇక అహ్మద్ రాథర్ మాత్రం జమ్ము కశ్మీర్ అనంత్‌నాగ్‌లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఉద్యోగి. అతడిని విచారించగా ఈ ఆయుధ డంప్ కుట్ర విషయం బయటపడింది. విదేశాల నుంచి ఇంపోర్ట్ చేసుకున్న ఆయుధాలను దాచేందుకు అనంత్‌నాగ్, శ్రీనగర్, బారాముల్లా, బుద్గాం, నౌగమ్‌లోని ఆసుపత్రులను ఈ ఉగ్ర మాడ్యూల్ పరిశీలించినట్లు దర్యాప్తులో తేలినట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. మరోవైపు ఈ కేసు దర్యాప్తులో హమాస్ తరహాలో డ్రోన్లతో దాడులకు కుట్ర పన్నినట్లు వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఎర్ర కోట వద్ద ఈ నెల 10న ఆత్మాహుతి దాడికి ముందు ఈ ఉగ్ర ముఠా భారీ ఆయుధాలతో కూడిన డ్రోన్లతో రద్దీ ప్రదేశాల్లో దాడులు చేయాలని ప్రణాళిక రచించింది. ఇజ్రాయెల్‌పై 2023 అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదులు జరిపిన దాడి తరహాలో దాడులకు పాల్పడాలని వీరు ప్రయత్నించారు. సూసైడ్ బాంబర్, డాక్టర్ ఉమర్ ఉన్ నబీతో కలిసి పని చేసిన జసిర్ బిలాల్ వానీ వురపు డానిష్ ఈ భయానక వివరాలను వెల్లడించాడు.

ఇతనిని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) బృందం శ్రీనగర్‌లో అరెస్ట్ చేసింది. కారు బాంబు పేలుడుకు ముందే, డ్రోన్లకు భారీ ఆయుధాలను అమర్చి, రాకెట్లను తయారు చేసి, రద్దీ ప్రదేశాల్లో దాడులకు పాల్పడేందుకు సాంకేతిక సహకారాన్ని డానిష్ అందించాడని ఎన్ఐఏ ఓ ప్రకటనలో తెలిపింది. సూసైడ్ బాంబర్ ఉమర్‌తో సహ కుట్రదారుగా డానిష్ పని చేసినట్లు తెలిపింది. మీడియా కథనాల ప్రకారం, పెద్ద బ్యాటరీలతో అత్యంత శక్తిమంతమైన బాంబులను తీసుకెళ్లగలిగే డ్రోన్లను తయారు చేయడానికి డానిష్ ప్రయత్నించాడు. ఆయుధాలతో కూడిన డ్రోన్లను తయారు చేయడంలో అతనికి అనుభవం ఉంది. రద్దీ ప్రదేశాల్లో డ్రోన్ల దాడి చేయాలని నిందితులు ప్రయత్నించారు.

# రైతుల ఆత్మహత్యపై స్పందించరేం

**- ధరణి పోయి భూమాత వచ్చినా సమస్యలు పరిష్కరించరా**

**- సిఎం రేవంత్ రెడ్డి తీరుపై హరీష్ రావు విమర్శలు**

**హైదరాబాద్,నవంబర్21( వెలుతురు):**

ఒక్క రైతు కూడా భూ సమస్య వల్ల ఆత్మహత్య చేసుకోకూడదు. రైతుల భూమి హక్కులు 100 శాతం కాపాడతాం అని ఎన్నికల ప్రచారంలో అదరగొట్టిన రేవంత్ రెడ్డికి మీ పార్టీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల వద్ద, తహసిల్దార్ కార్యాలయాల వద్ద జరుగుతున్న రైతు ఆత్మహత్యాయత్నాలు కనిపించడం లేదా అని మాజీ మంత్రి హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. అధికారం లోకి వస్తే 3 నెలల్లో భూమి సమస్యలు పరిష్కరిస్తాం అన్న హామీ ఏమైంది రేవంత్ రెడ్డి అని నిలదీశారు. భూముల రికార్డులు సరిచేస్తాం, రైతుల హక్కులు కాపాడతాం అని చెప్పి మీరు రెండేళ్లుగా కుంటి సాకులు చెబుతూ రిజిస్ట్రేషన్లు చేయకుండా రైతుల జీవితాలతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు. రైతు భూమి మీద ఆ రైతుకే హక్కు లేకుండా చేస్తున్న దుర్మార్గ ప్రభుత్వం మీది. ఇది రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ద్రోహం. ఆపదకో, అవసరానికో ఉన్న భూములు అమ్ముకోలేక.. అధిక వడ్డీకి రుణాలు తీసుకోలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.ప్రజా పాలన దరఖాస్తులు ఏమయ్యాయి? రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు ఏమయ్యాయని అన్నారు. ధరణి పేరు మార్చి తెచ్చిన భూ భారతి ఏమైందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 70 వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటే మీ ప్రభుత్వం ఏం చేస్తున్నట్లు? నెలల తరబడి రెవెన్యూ ఆఫీసులు,కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా రైతులు, ప్రజల సమస్యలు మాత్రం పరిష్కారమవడం లేదు. ఇప్పటికే మీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాల వల్ల 700 పైగా అన్నదాతలు ప్రాణాలు కోల్పోయారు. రుణమాఫీ కాక, రైతు భరోసా అందక, పంట బోనస్ ఇవ్వక పోవడంతో రైతులు ఆత్మస్థైర్యం కోల్పోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, రెవెన్యూ శాఖ మేలుకుని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, రైతు ఆత్మహత్యలు చేసుకోకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# ఎన్‌కౌంటర్లపై మావోల ఆగ్రహం

**- 23న భారత్ బంద్‌కు పిలుపు**

**- అధికార ప్రతినిధి అభయ్ పేరిట లేఖ విడుదల**



**రాయపూర్,నవంబర్21( వెలుతురు):**

మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, ఆ పార్టీ అగ్రనేత హిడ్మాతో పాటు పలువురిని పోలీసులు క్రూరంగా హత్య చేసి ఎన్‌కౌంటర్‌గా చిత్రీకరించారంటూ మావోయిస్టు పార్టీ ఆరోపించింది. అందుకు నిరసనగా నవంబర్ 23వ తేదీన భారత్ బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ మేరకు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట శుక్రవారం లేఖ విడుదల చేసింది. పోలీసుల క్రూర హత్యకు నిరసనగా దేశవ్యాప్తంగా బంద్‌కు పిలుపు ఇచ్చినట్లు వివరించింది.నవంబర్ 18వ తేదీ ఉదయం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం అటవీ ప్రాంతం సమీపంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిడ్మా, ఆయన భార్య రాజేతోపాటు పలువురు మావోయిస్టులు మృతి చెందారు. వారి మృతదేహాలకు రంప చోడవరం ఏరియా ఆసుపత్రిలో పోస్ట్‌మార్టం నిర్వహించి.. ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలోని పువ్వర్తి గ్రామానికి తరలించారు. ఈ మృతదేహాలకు హిడ్మా కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. ఏడాది మేలో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 28 మంది మావోయిస్టులు మరణించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో పార్టీ అగ్రనేత సంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరణించారు. ఈ ఎన్‌కౌంటర్‌ను నిరసిస్తూ.. జూన్ 10వ తేదీన భారత్ బంద్‌కు మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిడ్మాతోపాటు పలువురు మావోయిస్టులు మృతి చెందడంతో.. నవంబర్ 23వ తేదీ ఆదివారం భారత్ బంద్‌కు పార్టీ పిలుపునిచ్చింది. 2026, మార్చి నెలాఖారు నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్రం ప్రకటించింది. మావోయిస్టులు లొంగిపోయి.. జన జీవన స్రవంతిలో కలిసి దేశాభివృద్ధికి పాటుపడాలని కేంద్రం పిలుపునిచ్చింది. దేశంలోని వివిధ రాష్టాల్లో మావోయిస్టులు పూర్తిగా తుడిచి పెట్టుకుపోయారు. ఛత్తీస్‌గఢ్‌లో వీరి ప్రాబల్యం అధికంగా ఉంది. భద్రతా బలగాలతో కూంబింగ్ నిర్వహిస్తోంది. వరుస ఎన్‌కౌంటర్లతో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. పలువురు మావోయిస్టులు అరెస్టయ్యారు. ఇంకొందరు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టు పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లింది. దేశంలో ఆ పార్టీ దాదాపుగా కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడింది.

## మావోయిస్ట్ అగ్రనేతల విడుదలపై విచారణ

**- పోలీసుల వద్ద ఉన్నారనే ఆధారాలు లేవు**

**- హెబియస్ కార్పస్ పిటిషన్‌పై హైకోర్టు స్పష్టీకరణ**

**అమరావతి,నవంబర్21( వెలుతురు):**



మావోయిస్టు అగ్రనేతల ఆచూకీ కోసం ఏపీ హైకోర్టులో దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై శుక్రవారం మరోసారి విచారణ జరిగింది. మావోయిస్ట్ పార్టీ కీలక నేతలు దేవ్ జీ, రాజిరెడ్డి... పోలీసుల వద్ద ఉన్నారనేందుకు ప్రాథమిక ఆధారాలు లేవని.. వ్యాజ్యంలో జోక్యం చేసుకోలేమని హైకోర్టు ధర్మాసనం తేల్చిచెప్పింది. పోలీసుల వద్ద ఆ ఇద్దరు అగ్రనేతలు ఉన్నారనే దానిపై ఆధారాలు లభిస్తే న్యాయస్థానాన్ని ఆశ్రయించేందుకు పిటిషనర్లకు వెసులుబాటు కల్పించింది. ఆపై మావోయిస్ట్ నేతల బంధువులు వేసిన పిటిషన్‌పై విచారణను ధర్మాసనం మూసివేసింది. పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు దేవ్ జీ, మల్లా రాజిరెడ్డిని కోర్టులో హాజరుపరచాలని పోలీసులను ఆదేశించాలని కోరుతూ రాజారెడ్డి కుమార్తె స్నేహలత, దేవ్ జీ సోదరుడు హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేశారు. దీనిపై గురువారం హైకోర్టులో విచారణ జరిగిన విషయం తెలిసిందే. మావోయిస్టు కీలక నేతలు తమ ఆధీనంలో ఉన్నారని పోలీసులు ప్రెస్‌స్టేట్‌మెంట్ ఇచ్చారని పిటిషనర్ తరఫు న్యాయవాది తెలుపగా.. ఆధారాలు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. దీంతో నేటి విచారణలో పోలీసుల ప్రెస్ స్టేట్‌మెంట్‌కు సంబంధించిన వీడియోను పిటిషనర్ల తరుఫు న్యాయవాది కోర్టుకు సమర్పించారు. వీడియోను చూసిన ధర్మాసనం.. సెక్యూరిటీ సిబ్బంది తమ అదుపులో ఉన్నారని పోలీసులు చెప్పినట్లు గుర్తించింది. దేవ్ జీ గురించి మీడియా ప్రతినిధులు అడగ్గా.. తమ ఆధీనంలో లేరని పోలీసు ఉన్నతాధికారులు చెప్పినట్లు వీడియోలో ఉందని న్యాయస్థానం గుర్తించింది. దీంతో దేవ్ జీ, రాజిరెడ్డిలు పోలీసుల నిర్బంధంలో ఉన్నట్లు ప్రాథమిక ఆధారాలు లేవని ధర్మాసనం నిర్ధారించింది. ఈ వ్యాజ్యంలో తాము జోక్యం చేసుకోలేమని హైకోర్టు స్పష్టం చేస్తూ.. పిటిషన్‌ను క్లోజ్ చేసింది.

# గవర్నర్లకు గడువు ఉండాల్సిందే

**- అవసరమైతే రాజ్యాంగ సవరణ చేయాలి**

**- సుప్రీం తీర్పుపై తమిళనాడు సిఎం స్టాలిన్ వ్యాఖ్య**



**చెన్నై,నవంబర్21( వెలుతురు):**

శాసనసభలు ఆమోదించి పంపించిన బిల్లులకు సమ్మతి తెలిపే విషయంలో రాష్ట్రపతి,గవర్నర్లకు న్యాయస్థానాలు గడువు విధించలేవని సుప్రీం కోర్టు స్పష్టం చేయడంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్రంగా స్పందించారు. బిల్లులపై నిర్ణయం తీసుకునేలా గవర్నర్లకు గడువు విధించే విధంగా రాజ్యాంగంలో సవరణలు తెచ్చేవరకు తమ పోరాటం ఆపబోమని వెల్లడించారు. ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్‌లో సుప్రీంకోర్టు ఇచ్చిన అభిప్రాయం.. ఏప్రిల్ 8 నాటి తీర్పును (తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్) ప్రభావితం చేయలేదు. వాస్తవానికి ఎన్నికైన ప్రభుత్వం డ్రైవర్ సీటులో ఉండాలని, రాష్ట్రంలో రెండు పాలక వర్గాలు ఉండకూడదని సుప్రీం తీర్పు పునరుద్ఘాటించింది. బిల్లులను పక్కన పడేసేలా వీటో అధికారం చూపే అవకాశం గవర్నర్లకు ఉండదు. బిల్లులను నిలిపివేసే అధికారం వారికి లేదు. రాష్ట్ర హక్కులు, సమాఖ్యవాదం కోసం మా పోరాటం కొనసాగుతూనే ఉంటుందని స్టాలిన్ స్పష్టం చేశారు. తమిళనాడు గవర్నర్ బిల్లులను నిరవధికంగా నిలిపివేయడాన్ని సవాల్‌చేస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్ ధర్మాసనం ఏప్రిల్ 8న నిర్ణయం వెలువరించింది. ఆ తీర్పు రాష్ట్రపతి, గవర్నర్ అధికారాల్లో జోక్యం చేసుకున్నట్లుగా ఉండటంతో మే 13న ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము 14 ప్రశ్నలతో సీజేఐకి లేఖ రాశారు. ఈ నేపథ్యంలోనే సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం గురువారం కీలక తీర్పు వెలువరించింది. బిల్లులకు సమ్మతి తెలిపే విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు న్యాయస్థానాలు గడువు విధించలేవని రాజ్యాంగ ధర్మాసనం తెలిపింది. అయితే తమ వద్దకు వచ్చిన బిల్లులను గవర్నర్లు అకారణంగా, నిరవధికంగా నిలిపివేయడం తగదని, సహేతుక సమయంలోగా నిర్ణయం తీసుకోవాలని సూచించింది. అందుకు రాజ్యాంగ సవరణ అవసరమని ఇప్పుడు సిఎం స్టాలిన్ అభిప్రాయపడ్డారు.

# నాగార్జున సాగర్ కుడికాలువకు గండి

**- అధికారులను అప్రమత్తం చేసన మంత్రులు**

**- యుద్ధ ప్రాతిపదికన గండి పూడ్చివేత చర్యలు**

**అమరావతి,నవంబర్21( వెలుతురు):**



నాగార్జున సాగర్ కుడికాలువ గండిపై ఇరిగేషన్ అధికారులను మంత్రి నిమ్మల రామానాయుడు అప్రమత్తం చేశారు. సమీప గ్రామాల్లోకి నీరు వెళ్లకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు చెప్పారు. గండి పడటానికి గల కారణాలను నివేదిక రూపంలో అందించాలని ఇరిగేషన్ అధికారులను మంత్రి నిమ్మల ఆదేశించారు. అధికారులు యుద్ధ ప్రాతిపదికన గండి పూడ్చుతున్నారు. ఆందోళన వద్దని గ్రామస్తులకు సూచిస్తున్నారు. మధ్యాహ్నం కల్లా గండి పూడ్చి వేత పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. అలాగే పల్నాడు జిల్లాలో నాగార్జునసాగర్ కుడికాలువ కట్టకు గండి పడిన ఘటనపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో మాట్లాడారు. అధికారులు అప్రమత్తమై నష్టాన్ని గణనీయంగా తగ్గించారని పేర్కొన్నారు. గండిని పూడ్చేయటంతో ఇప్పుడు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. ఇకపై పూర్తి అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పల్నాడు జిల్లాలో నాగార్జునసాగర్ కుడికాలువ కట్టకు గురువారం అర్ధరాత్రి గండిపడింది. ఎస్కేప్ ఛానల్ వద్ద కట్టకు గండి పడటంతో నాగులేటి వాగుకు ప్రవాహం పెరిగింది. దీంతో వాగు పరీవాహక ప్రాంత ప్రజలు భయాందోళన చెందారు. ఈక్రమంలో అధికారులు అప్రమత్తమై శుక్రవారం ఉదయం గండిని పూడ్చారు.నాగార్జున సాగర్ కుడికాలువ కట్టకు గండి పడింది. కారంపూడి ఎస్కేప్ ఛానల్ వద్ద అర్ధరాత్రి వేళ కట్టకు గండి పడింది. కాలువకు గండి పడటంతో నాగులేటి వాగుకు ప్రవాహం అంతకంతకూ పెరుగుతూ పోతోంది. వీరుల తిరునాళ్లలో ఏర్పాటు చేసిన దుకాణాల్లోకి నీరు చేరింది.




వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తుండటంతో సమీప ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలీక బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. సమాచారం అందుకున్న స్థానిక అధికారులు హుటాహుటిన గండిపడ్డ చోటుకు చేరుకున్నారు. గండిని పూడ్చే పనులు చేపట్టారు. ప్రాజెక్టు వద్దే నీటిని నిలుపుదల చేయాల్సి ఉందని స్థానిక అధికారులు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. గుర్తు తెలియని వ్యక్తులు కట్టను ధ్వంసం చేసి ఉండొచ్చని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# జగన్ ఆర్థిక దోపిడీకారు

**- వేలకోట్లు దోచిన ఘనుడు**

**- మండిపడ్ మాజీమంత్రి దేవినేని**

**అమరావతి,నవంబర్21( వెలుతురు):**



వేల కోట్లు దోచేసి సాక్షి, భారతి సిమెంట్స్‌లో జగన్ రెడ్డి పెట్టుబడులు పెట్టారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు ఆరోపించారు. ప్రజల ఆస్తులు, ప్రభుత్వ భూములు దోచుకొని ఆర్థిక ఉగ్రవాదానికి జగన్ రెడ్డి పాల్పడ్డారంటూ మండిపడ్డారు. గతంలో తండ్రి వైఎస్సార్ అధికారాన్ని అడ్డంపెట్టుకొని జగన్ రూ. 43 వేల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. ఈ మేరకు మాజీ సీఎం జగన్‌పై మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు మరోసారి విరుచుకుపడ్డారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో పేదవాడైనా, సంపన్నుడైనా అందరికీ ఒకటే న్యాయమని.. చట్టం ముందు అందరం సమానమే అని అన్నారు. జగన్ ఆర్థిక నేరాలపై 11 సీబీఐ, 9 ఈడీ ఛార్జిషీట్లు ఫైల్ అయ్యాయని అన్నారు. అక్రమాస్తుల కేసులో జగన్ రెడ్డి కోర్టుకు హాజరయ్యారని చెప్పే దమ్ము, ధైర్యం బ్లూ మీడియాకు లేదని మండిపడ్డారు. తనకు ఫోనే లేదని చెప్పిన జగన్ రెడ్డి యూరప్ పర్యటన సందర్భంగా న్యాయస్థానానికి ఇచ్చిన నెంబర్ ట్రాక్ కాలేదన్నారు. ప్రజల పక్షాన పోరాటాలు చేసినందుకు తనపై తండ్రి, కొడుకులు తొంభై కేసులు పెడితే 19 ఏళ్లుగా వాయిదాలకు తిరుగుతున్నట్లు చెప్పుకొచ్చారు. పక్క రాష్టాల్లో ఉండి ఏపీపై విషం చిమ్ముతున్న బ్లూ మీడియా ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. సిద్ధం సిద్ధం అంటే ప్రజలు 11 ఇచ్చారని.. ఇక రప్పా.. రప్పా అంటే ఒక్క సీటుకే పరిమితం చేస్తారంటూ మాజీ మంత్రి దేవినేని ఉమా వ్యాఖ్యలు చేశారు.

# గురుకుల పాఠశాలలో విషాదం

**- ఉరేసుకుని విద్యార్థిని ఆత్మహత్య**

**ఏలూరు,నవంబర్21( వెలుతురు):**

ఏలూరు జిల్లాలోని జంగారెడ్డిగూడెంలో విషాదం అలముకుంది. తరగతి గదిలోనే విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జంగారెడ్డిగూడెం మండలం జొన్నవారిగూడెం గ్రామానికి చెందిన పొడపాటి కావ్య (15).. జంగారెడ్డిగూడెం పట్టణంలోని గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. శుక్రవారం పాఠశాలలో భోజన విరామ సమయంలో విద్యార్థులందరూ భోజనం చేసేందుకు వెళ్లగా.. ప్లేట్ తెచ్చుకునేందుకు కావ్య తిరిగి తరగతి గది వద్దకు వెళ్లింది. భోజనం చేసేందుకు కావ్య ఎంతకీ రాకపోవడంతో.. తీసుకొచ్చేందుకు తోటి విద్యార్థులు వెళ్లారు. అయితే కావ్య.. తరగతి గదిలో చున్నీతో ఫ్యానుకు ఉరివేసుకొని ఉండడాన్ని గమనించి కేకలు వేశారు. వెంటనే స్పందించిన ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది జంగారెడ్డిగూడెం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే విద్యార్థిని మృతి చెందిందని వైద్యులు నిర్ధరించారు. ఘటనా స్థలాన్ని జంగారెడ్డిగూడెం సీఐ సుభాష్, ఎస్సై వీరప్రసాద్ పరిశీలించారు. తోటి విద్యార్థులతో మాట్లాడి వివరాలు సేకరించారు. కావ్య తండ్రి గంగాధర్ కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. తల్లి ఉష డయాలసిస్ పేషెంట్ కావడంతో కొంతకాలంగా చికిత్స పొందుతున్నారు. విద్యార్థిని ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# రాయపూర్‌లో మూడ్రోజుల పాటు డిజిపిల సమావేశం

**- హాజరవుతున్న ప్రధాని మోడీ, అమిత్ షాల హాజరు**




**రాయపూర్,నవంబర్ 20 ( వెలుతురు):**

ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో ఈ నెల 28 నుంచి 30 వరకు అన్ని రాష్ట్రాల డీజీపీల సమావేశం జరగనున్నది. ఈ సమావేశానికి ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా హాజరుకానున్నారు. ఈ సమావేశంలో అన్ని రాష్ట్రాల డీజీపీలు, ఐజీలు, సీనియర్ అధికారులు పాల్గొంటారు. ఈ వార్షిక సమావేశంలో ప్రధానంగా ఆపరేషన్ కగార్ పురోగతి, ఉగ్రవాద దాడుల నిరోధక వ్యూహాలు ప్రధాన అజెండాగా ఉండనున్నాయని తెలిసింది. మావోయిస్టుల లొంగుబాట్లు, వరుస ఎన్‌కౌంటర్లు జరుగుతున్న నేపథ్యంలో ప్రధాని, కేంద్ర హోంమంత్రి హాజరవుతుండటంతో సమావేశానికి మరింత ప్రాధాన్యత ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే కేంద్రం, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం భారీ స్థాయిలో భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ప్రత్యేక కమాండోలు, సీఆర్‌పీఎఫ్, ఎన్‌ఐఏ, ఐబీ బృందాలు రాయ్‌పూర్ చేరుకుని వ్యూహాత్మక భద్రతా ప్రణాళికను అమలు చేస్తున్నాయి. ఈ సమావేశానికి తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ డీజీ విజయ్‌కుమార్, ఎస్‌ఐబీ చీఫ్ సుమతి తదితరులు హాజరుకానున్నారు. శాటిలైట్ నిఘా, డ్రోన్ పెట్రోలింగ్, గ్రౌండ్ ఆపరేషన్స్ ను మరింత సమర్థవంతంగా మార్చడంపై కీలక నిర్ణయాలు తీసుకుంటారని అధికారవర్గాలు చెప్తున్నాయి. ఇటీవలి వరుస ఎన్‌కౌంటర్లు, హిడ్మా తదితరుల హతం తరవాత దీనికి ప్రత్యేకత ఏర్పడింది.

## భాహక్కుల కమిటీ ముందు రావాల్సిందే

**- జగన్ మీడయాకు మాజీ స్పీకర్ యనమల సూచన**

**అమరావతి,నవంబర్21( వెలుతురు):**

సభాహక్కుల కమిటీకి జగన్ మీడియా ఎందుకు భయపడుతోందని తెదేపా సీనియర్ నేత యనమల రామకృష్ణుడు ప్రశ్నించారు. తప్పుడు వార్తలు రాసి.. ఇప్పుడు ప్రొసీడింగ్స్‌ను అడ్డుకుంటారా అని ప్రశ్నించారు. సాక్షిలో తప్పుడు వార్తలపై అసెంబ్లీకి వచ్చి వివరణ ఇవ్వొచ్చన్నారు. ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతుల పేరుతో రూ.కోట్ల ప్రజాధనాన్ని వృథా చేశారంటూ శాసనసభ, సభాపతిని చులకన చేసేలా సాక్షిలో కథనం ప్రచురించిన విషయం తెలిసిందే. ఇకపోతే గురువారం హైదరాబాద్‌లో నాంపల్లి సీబీఐ కోర్టుకు హాజరయ్యే సమయంలో జగన్ బలప్రదర్శన చేసిన తీరును కూడా యనమల తప్పుబట్టారు. కోర్టుకు హాజరు కావాలంటే, నేరస్థుడిగా ఆరోపించబడిన వ్యక్తి ప్రజలకు ఇబ్బంది కలిగించాల్సిన అవసరం లేదు. ఆయన చర్యలు న్యాయస్థానాన్ని బెదిరించేలా ఉన్నాయి. 2029లో జగన్ అధికారం చేపట్టి ప్రజల ఆస్తులను దోచుకుంటాడు అన్నట్లుగా ఆయన అనుచరుల నినాదాలు ఉన్నాయని యనమల అన్నారు.

## ఇంట్లోనే గంజాయి మొక్కల పెంపు

**- పోలీసులకు దొరికిన యువకుడు**

**అచ్చంపేట,నవంబర్21( వెలుతురు):**

బహిరంగ ప్రదేశాల్లో నిషేదిత గంజాయి పండిస్తే పోలీసులకు దొరికిపోతామన్న భయంతో ఓ యువకుడు ఏకంగా ఇంట్లోనే గంజాయి సాగును మొదలు పెట్టాడు. స్థానికుల ఫిర్యాదు మేరకు ఎట్టకేలకు పోలీసులకు దొరికి పోయాడు. పోలీసులు దాడి జరిపి ఆ యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన నాగర్ కర్నూల్ జిల్లాలో చోటు చేసుకుంది. జిల్లాలోని అచ్చంపేట మండలం పల్కపల్లి గ్రామంలో నాగనులు మధు అనే యువకుడు గంజాయికి బానిసగా మారి ఇంట్లోనే గంజాయి మొక్కలు పెంచుతున్నాడు. గంజాయి సాగు, అక్రమ రవాణాపై , విక్రయాలపై పోలీసులు గట్టి నిఘా వేయడంతో పాటు తనిఖీలు, దాడులు చేస్తూ గంజాయిని పట్టుకుంటున్నారు.ఈ క్రమంలో సమాచారం అందుకున్న పోలీసులు గ్రామంలోని మధు ఇంటిపై దాడి జరిపి గంజాయి మొక్కను గుర్తించి యువకుడిని అదుపులోకి తీసుకున్న స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పులివెందుల మాజీ సీఐ శంకరయ్య డిస్మిస్

**కడప,నవంబర్21( వెలుతురు):**

పులివెందుల మాజీ సీఐ శంకరయ్యను సర్వీసు నుంచి తొలగిస్తూ కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఉత్తర్వులు జారీ చేశారు. క్రమశిక్షణ చర్యల్లో భాగంగా ఆయన్ని తొలగించినట్లు పేర్కొన్నారు. ఇటీవల సీఎం చంద్రబాబుకు శంకరయ్య లీగల్ నోటీసు పంపారు. సీఎం తనపై చేసిన ఆరోపణల వల్ల పరువునష్టం వాటిల్లిందని నోటీసులో పేర్కొన్నారు. ఈ క్రమంలోనే శంకరయ్యపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్టు తెలుస్తోంది. వివేకా హత్య జరిగిన సమయంలో శంకరయ్య పులివెందుల సీఐగా ఉన్నారు.

## వరుస చోరీలకు పాల్పడుతున్న నలుగురు అరెస్ట్

**నరసరావుపేట,నవంబర్21( వెలుతురు):**

పల్నాడు జిల్లా నరసరావుపేటలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నలుగుర్ని పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.80 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను పల్నాడు జిల్లా ఎస్పీ కృష్ణారావు శుక్రవారం మీడియా సమావేశంలో వెల్లడించారు. నిందితులు నరసరావుపేట పట్టణం, గ్రామీణ ప్రాంతాలతోపాటు వినుకొండలో ఆరు చోట్ల చోరీలకు పాల్పడ్డారని తెలిపారు. సిమెంట్ పనులు చేసుకొని జీవించే వారి ఇళ్లనే లక్ష్యంగా చేసుకొని రాత్రి వేళల్లో చోరీలకు పాల్పడినట్లు తెలిపారు. ఈ నెల 4 నుంచి 9 వరకు వరుస దొంగతనాలకు పాల్పడ్డారని, బాధితుల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు చెప్పారు.

# కుప్పంలో సంజీవని ప్రాజెక్టు అమలు

నిర్వహించారు. కుప్పంలో సంజీవని ప్రాజెక్టు అమలు, యూనివర్సల్ హెల్త్ స్కీమ్‌పై చర్చించారు. తొలివిడతలో చేపట్టనున్న ఆదోని, మదనపల్లి, మార్కాపురం, పులివెందుల మెడికల్ కాలేజీల నిర్మాణంపై కూడా చర్చించారు. విద్యార్థులు, ప్రజలు, సామాజిక ప్రయోజనం కోసం వీటిని ప్రభుత్వం పీపీపీ ప్రాతిపదికన నిర్మిస్తోంది. దీంతో బోధనాసుపత్రులు వేగంగా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఇదిలావుంటే ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా మత్స్యకార సోదరులకు, ఆక్వా రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు  శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ సముద్ర తీరం, డెల్టా ప్రాంతం, సరస్సులు, రిజర్వాయర్లు మనల్ని బ్లూ ఎకానమీలో దేశంలోనే ముందు నిలిపాయని గుర్తుచేశారు. రాష్ట్ర జీఎస్డీపీలోనూ మత్స్య రంగానిదే అగ్ర వాటా అని పేర్కొన్నారు దీనికి మరింత మద్దతిచ్చేలా మత్స్యకారులకు, ఆక్వారైతులకు ప్రోత్సాహకాలు ఇస్తున్నామని వెల్లడించారు. వేట నిషేధ సమయంలో 'మత్స్యకారుల సేవలో' పథకం కింద ఒక్కొక్కరికి రూ.20 వేలు ఆర్థిక సాయంగా ఇచ్చినట్లు తెలిపారు. గంగపుత్రులు కోరుకున్నట్టుగా 217 జీవో రద్దు చేసి సొసైటీలకే హక్కు కల్పించినట్లు వివరించారు. ఆక్వా రంగాన్ని ఆంధ్రప్రదేశ్‌కు ఆశాకిరణంలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. మరోవైపు టిడ్కో, గృహనిర్మాణ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. మూడేళ్లలో 17 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్టు స్పష్టం చేశారు. ప్రతి 3 నెలలకోసారి సామూహిక గృహప్రవేశాలు చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వచ్చే ఉగాది నాటికి 5 లక్షల మంది లబ్దిదారులకు ఇళ్ల తాళాలు అప్పగించాలన్నారు. లబ్దిదారుల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని తేల్చిచెప్పారు. గత ప్రభుత్వ కక్షసాధింపుతో నిలిపివేసిన ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ బిల్లులు వచ్చేలా కేంద్రంతో సంప్రదించాలని సీఎం సూచించారు.

# పూర్తికాలం సిఎంగా సిద్ధరామయ్యే

**- ఊహాగానాలకు తెరదించిన డికె**



**బెంగళూరు,నవంబర్21( వెలుతురు):**

కర్ణాటక లో సిద్ధరామయ్య ను సీఎం పదవి నుంచి తొలగించి ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కు ఆ పదవిని కట్టబెట్టబోతున్నారనే ఊహాగానాలకు తెరపడినట్లే. కర్ణాటక కాంగ్రెస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు తాజాగా పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే  తో డిన్నర్‌లో పాల్గొనడం ఈ ఊహాగానాలకు తెరతీసింది. అయితే డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఈ డ్రామాకు తెరదించారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్యేనని చెప్పారు. పూర్తికాలం ఆయనే సీఎంగా కొనసాగుతారని చెప్పారు. తామంతా ఆయనతో కలిసి పని చేస్తామని అన్నారు. ఖర్గేతో ఎమ్మెల్యేల సమావేశం గురించి ప్రశ్నించగా.. వాళ్లు పీసీసీ అధ్యక్ష పదవి, నాలుగైదు డిప్యూటీ సీఎం పదవులను కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. ఇలాంటి మీటింగ్‌లు గత రెండున్నరేళ్లుగా కొనసాగుతున్నాయని డీకే చెప్పారు. ఇందులో కొత్తదనం ఏమీ లేదని అన్నారు. వాళ్లు ఇలాంటి మీటింగ్‌లు ఇంకా మరిన్ని పెట్టుకోనీయని వ్యాఖ్యానించారు.

# సిఎస్ విజయానంద్‌కు మూడు నెలల పొడిగింపు



**అమరావతి,నవంబర్21( వెలుతురు):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ సర్వీసును పొడిగించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. ఈ నెలాఖరుతో ముగియనున్న సీఎస్ కె. విజయానంద్ సర్వీసును మరో 3 నెలల పాటు పొడిగించాలని ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. మూడు నెలల సర్వీసు పొడిగింపుతో వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు సీఎస్‌గా కొనసాగనున్నారు విజయానంద్. మూడునెలల తర్వాత స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి. సాయి ప్రసాద్‌కు సీఎస్‌గా అవకాశం కల్పించనున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు. 2026 మేతో ముగియనుంది సాయి ప్రసాద్ పదవీ కాలం. ఆ తర్వాత కూడా సీఎస్‌గా సాయి ప్రసాద్‌ను కొనసాగించ నుంది రాష్ట్ర ప్రభుత్వం. ఈ మేరకు ఇరువురు అధికారులకు ప్రభుత్వ పెద్దల నుంచి సమాచారం అందినట్లు వార్తలు వస్తున్నాయి.

# ఎపి టెన్త్ పరీక్షల తేదీలు విడుదల

**- మార్చి 16వ నుంచి ఏప్రిల్ 1వ వరకు షెడ్యూల్**

**అమరావతి,నవంబర్21( వెలుతురు):**

ఆంధ్రప్రదేశ్ పదోతరగతి పరీక్షల షెడ్యూల్ విడుదలయ్యింది. ఈమేరకు  రాష్ట్ర ఎస్-ఎస్‌సీ బోర్డు వివరాలను వెల్లడించింది. 2026 మార్చి 16వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు ఏపీ టెన్త్ ఎగ్జామ్స్ జరుగనున్నాయి. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని ప్రకటించింది.16న ఫస్ట్ లాంగ్వేజ్, 18న సెకెండ్ లాంగ్వేజ్, 20న ఇంగ్లీష్, 23న మ్యాథ్స్, 25న భౌతికశాస్త్రం, 28న జీవశాస్త్రం, 30న సాంఘిక శాస్త్రం, 31న ఫస్ట్ లాంగ్వేజ్ (పేపర్2), ఏప్రిల్ 1న సెకెండ్ లాంగ్వేజ్ పేపర్2 పరీక్షలు జరుగుతాయని అధికారులు ప్రకటించారు. ఈ మేరకు ఏపీ ఎస్ఎస్‌సీ బోర్డు అధికారులు ఇవాళ(శుక్రవారం) ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు అధికారులు.




# హోంశాఖను వదులుకున్న నితీశ్

**- బిజెపి ఉపముఖ్యమంత్రి సామ్రాట్‌కు కేటాయింపు**

**- పలువురు మంత్రులకు శాఖలు కేటాయిస్తూ ఉత్తర్వులు**

**పట్నా,నవంబర్21( వెలుతురు):**

భాజపా సీనియర్ నేత, డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌధరికి హోంశాఖను కేటాయించారు. దాదాపు 20 ఏళ్ల పాటు తన వద్ద ఉన్న కీలకమైన హోంశాఖను సీఎం నీతీశ్ వదులుకున్నారు. అత్యంత కీలకమైన ఈ శాఖను బిజెపికి కేటాయించారు. బిహార్‌ను సుదీర్ఘకాలంగా పాలిస్తున్న జేడీయూ అధినేత నీతీశ్ కుమార్ పదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన విషయం తెలిసిందే. ఆయనతో పాటు మరో 26 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. బిహార్‌లో సీఎం నీతీశ్ కుమార్ సారథ్యంలో కొలువుదీరిన కొత్త ప్రభుత్వంలో మంత్రులకు శాఖల కేటాయింపు చేపట్టారు. మంత్రిత్వశాఖల కేటాయింపుల్లో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. మంత్రులకు శాఖల కేటాయింపునకు సంబంధించి శుక్రవారం అధికారిక నోటిఫికేషన్ విడుదలైంది. మరో డిప్యూటీ సీఎం, భాజపా నేత విజయ్ కుమార్ సిన్హాకు రెవెన్యూ, భూసంస్కరణలు, భూగర్భగనుల శాఖను అప్పగించారు. సీఎం నీతీశ్ వద్ద సాధారణ పరిపాలన విభాగం, క్యాబినెట్ సెక్రటేరియట్, విజిలెన్స్ తదితర శాఖలు మాత్రమే ఉన్నాయి. మరోవైపు, జేడీయూతో పొత్తు పెట్టుకున్న ప్రతిసారీ భాజపా చేతిలో ఉన్న ఆర్థికశాఖను ఈసారి జేడీయూకి కేటాయించడం గమనార్హం. దీంతో ఆర్థిక, వాణిజ్య పన్నుల శాఖలను జేడీయూ సీనియర్ నేత బిజేంద్ర ప్రసాద్ యాదవ్‌కు అప్పగించారు. జేడీయూ సీనియర్ నేత శ్రవణ్



కుమార్‌కు గ్రామీణాభివృద్ధి, రవాణాశాఖ కేటాయించగా.. అదే పార్టీకి చెందిన అశోక్ చౌదరికి గ్రామీణ పనుల విభాగం శాఖను కేటాయించారు. జేడీయూ నేత విజయ్ చౌధరికి భవన నిర్మాణం, జలవనరులు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖలు అప్పగించగా.. మదన్ సాహ్నికి సాంఘిక సంక్షేమ మంత్రిత్వశాఖను కేటాయించారు. భాజపా నేత శ్రేయసి సింగ్‌కు క్రీడలు, ఐటీ శాఖ అప్పగించిన నీతీశ్.. ఆ పార్టీకి చెందిన నేతలు అరుణ్ శంకర్ ప్రసాద్‌కు పర్యాటక శాఖ, సంజయ్ టైగర్‌కు కార్మిక శాఖను అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రీయ లోక్ సమతా పార్టీకి చెందిన దీపక్ ప్రకాశ్‌కు పంచాయతీరాజ్, హెచ్ఏఎం నేత సంతోష్ సుమన్‌కు జలవనరుల శాఖను కేటాయించారు.

# ఢిల్లీలో ప్రమాదకరంగా గాలి కాలుష్యం

**- మరింతగా క్షీణించినట్లు గుర్తింపు**

**- స్పోర్ట్స్ యాక్టివిటీస్‌పై నిషేధం విధింపు**

**- ప్రజలను హెచ్చరించిన అధికారులు**




**న్యూఢిల్లీ,నవంబర్21( వెలుతురు):**

ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలకు చేరుకుంది. పలు ప్రాంతాల్లో పరిస్థితి అత్యంత దారుణంగా తయారైంది. గత నెల ఢిల్లీ - ఎన్‌సీఆర్ ప్రాంతాల్లోని 80 శాతం ఇళ్లలో విషపు గాలి కారణంగా కనీసం ఒక సభ్యుడు అనారోగ్యానికి గురైనట్లు సర్వేలు చెబుతున్నాయి. గాలి కాలుష్యం కారణంగా ప్రజల ఆయుర్దాయంపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఎన్ని చర్యలు తీసుకుంటున్నా కూడా పూర్తి స్థాయిలో ప్రజలకు రక్షణ లభించటం లేదు. మాస్కులు, ఎయిర్ ప్యూర్గి÷యైర్లు కొంత మేరకు మాత్రమే రక్షణ ఇస్తాయని, కాలుష్యాన్ని నియంత్రించడానికి పాలసీలో మార్పులు రావాలని వైద్యులు సూచిస్తున్నారు. కాలుష్యం తీవ్ర స్థాయికి చేరుకున్న నేపథ్యంలో ఢిల్లీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. స్పోర్ట్స్ యాక్టివిటీస్‌పై నిషేధం విధించింది. ఢిల్లీలో కాలుష్యం పెరుగుతుండటంతో స్పోర్ట్స్ యాక్టివిటీస్ ఆపేయాలని రెండు రోజుల క్రితం దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తం అయింది. సాధారణంగా ఢిల్లీలోని స్కూల్స్ చలికాలంలో స్పోర్ట్స్ మీట్స్ కండక్ట్ చేస్తూ ఉంటాయి. కాలుష్యం పెరగటంతో నవంబర్, డిసెంబర్ నెలలో నిర్వహించే క్రీడలను నిర్వహించొద్దని ఢిల్లీ ప్రభుత్వం స్కూళ్లను ఆదేశించింది. ఇకపోతే ఢిల్లీలో గాలి నాణ్యతలు క్షీణించాయి. ఢిల్లీలో కొన్ని ప్రాంతాల్లో ప్రమాదకర స్థాయిలో గాలి నాణ్యతలు నమోద్యాయి. దీంతో ఆ గాలి ప్రాణాంతకంగా మారుతుందని పలువురు నిపుణులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని ప్రాంతంలో 80 శాతం నివాసితులు గాలి నాణ్యతలు క్షీణించడం వల్ల అనారోగ్యాలపాలవుతున్నారు. కనీసం కుటుంబంలో ఒక్కరైనా శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారని పలు సర్వేలు వెల్లడించాయి. మాస్కులు, ఎయిర్ ప్యూర్గి÷యైర్‌లు కొంత రక్షిస్తున్నప్పటికీ.. ఈ సమస్యను పరిష్కరించడానికి ఏడాది పొడవునా కచ్చితమైన విధాన మార్పు అవసరమని వైద్యులు సూచించారు. శుక్రవారం ఉదయం 9 గంటల సమయానికి ఎక్యూఐ 370 స్థాయి వద్ద నమోదైంది. దీంతో వీటి స్థాయిల్ని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి వెరీపూర్ కేటగిరీలో వర్గీకరించింది.

ఢిల్లీలో కొన్ని ప్రాంతాల్లో ఎక్యూఐ తీవ్ర స్థాయిలో నమోదైంది. చాందినీ చౌక్, ఆనంద్ విహార్, ముండ్కా, బవానా, నరేలా, డిటియు- వజీర్‌పూర్‌లలో 400కి పైగా ఎక్యూఐ నమోదైంది. 18 పర్యవేక్షణా కేంద్రాల్లో 400 పైగానే ఎక్యూఐ నమోదైంది. గత కొన్ని రోజుల్లోనే కాకుండా.. వచ్చే వారంలో ఆరు రోజులు కూడా తీవ్ర ప్రమాదకర స్థాయిలోనే గాలి నాణ్యతలు నమోదయ్యే అవకాశం ఉందని భూశాస్త్రాల మంత్రిత్వశాఖ అంచనా వేసింది. గాలి కదలికలు సరిగ్గా లేకపోవడం, శీతాకాలం కారణంగా గాలి నాణ్యతలు ప్రమాదకర స్థాయిలో నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఢిల్లీలో గాలి ఎంత కాలుష్యంగా ఉందో నెట్టింట వైరల్ అవుతున్న ఫొటోలే నిదర్శనం. దేశ రాజధానిలో వాయు కాలుష్యం పెరిగిపోవటానికి పంట వ్యర్థాలను తగలబెట్టడం ప్రధాన కారణం అవుతోంది. ఢిల్లీ చుట్టు పక్కల ఉండే రాష్ట్రాల ప్రజలు పెద్ద సంఖ్యలో పంట వ్యర్థాలను తగలబెడుతూ ఉన్నారు. దాని కారణంగా ఢిల్లీలో కాలుష్యం పెరుగుతోంది. అధికారులు పోలీస్ కేసులు నమోదు చేస్తున్నా.. భార్గీ ÷న్లు వేస్తున్నా కూడా రైతులు మారటం లేదు. పంట వ్యర్థాలను కాలుస్తూనే ఉన్నారు.

# మత్స్యకారులను మోసం చేసిన గత ప్రభుత్వం

**- ఫిష్ ఆంధ్రా పేరుతో నిధుల దోపిడీ**

**- మంత్రి అచ్చన్నాయుడు విమర్శ**

**శ్రీకాకుళం,నవంబర్21( వెలుతురు):**

గత వైసీపీ ప్రభుత్వం మత్స్యకారులను మోసం చేసిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆరోపించారు. ఫిష్ ఆంధ్రా అని పేరు పెట్టి గత జగన్ ప్రభుత్వం మొత్తం డబ్బులను దోచుకుందని విమర్శించారు. గత ప్రభుత్వం మత్స్యకారులకు కనీసం డీజిల్ సబ్సిడీ కూడా ఇవ్వలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం శ్రీకాకుళం జిల్లాలో మంత్రి అచ్చెన్న పర్యటించారు. ఈ నేపథ్యంలో మత్స్యకార దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత్స్యకారులందకీ కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు నాయుడు తరపున శుభాకాంక్షలు తెలిపారు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు. రాష్ట్రంలో సుదీర్ఘమైన 1,100 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉందని.. అందులో శ్రీకాకుళం జిల్లాకు 193 కిలోమీటర్ల తీరం ఉందని వివరించారు. టీడీపీ ఆవిర్భవించి 42 సంవత్సరాలు అయిందని గుర్తుచేశారు. నాటి నుంచి నేటి వరకు టీడీపీ మత్స్యకారులకు అండగా ఉందని తెలిపారు. ఏపీలో మత్స్యకారులకు పెద్దపీట వేసింది టీడీపీ ప్రభుత్వమేనని చెప్పుకొచ్చారు. 50 సంవత్సరాలకే వారికి పింఛన్ ఇచ్చింది తెలుగుదేశం ప్రభుత్వమని గుర్తుచేశారు. ఏ తుఫాన్ వచ్చినా



మత్స్యకారులకు 50 కేజీల ఉచిత బియ్యం ఇస్తున్నామని వివరించారు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు. గత ఐదు సంవత్సరాల్లో వైసీపీ ప్రభుత్వం మత్స్యకారులకు చేసిందేమీ లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి మత్స్యకారులకు వలలు, బోట్లకి సబ్సిడీ ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. సీ కోస్ట్ అంతా సోలార్ విద్యుత్ స్తంభాలు వేయించామని అన్నారు. మూలపేటలో పోర్టు తయారవుతుందని.. బుడగట్లపాలెంలో జట్టీ ఏర్పాటు చేస్తామని వివరించారు. మంచినీళ్లపేటలో ఫిష్ ల్యాండ్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి రిక్వెస్ట్ పెట్టామని.. మత్స్యకారులంతా తమ కుటుంబసభ్యులుగా భావిస్తున్నామని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# ఉపరితల ఆవర్తన ప్రభావం

**- రాష్ట్రంలో పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు**

**అమరావతి,నవంబర్21( వెలుతురు):**

వాతావరణంలో నెలకొన్న పరిస్థితుల ప్రభావంతో ఏపీలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో  శనివారంకి దక్షిణ అండమాన్ సముద్రంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించారు. ఇది పశ్చిమ - వాయవ్య దిశగా కదులుతూ సోమవారం నాటికి దక్షిణ బంగాళాఖాతం మధ్య ప్రాంతాల్లో వాయుగుండంగా మారే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆ తర్వాత 48 గంటల్లో పశ్చిమవాయవ్య దిశగా కదులుతూ నైరుతి బంగాళాఖాతంలో మరింత బలపడే అవకాశం ఉందని వివరించారు. దీంతో ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. శనివారం ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు పేర్కొన్నారు. వర్షాల దృష్ట్యా ప్రజలు, రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# మంగళగిరిలో సూరత్ తరహా డైమండ్ ఫ్యాక్టరీ

**- జ్యువెలరీ ఎగ్జిబిషన్ ప్రారంభంలో మంత్రి భరత్**

**విజయవాడ,నవంబర్21( వెలుతురు):**

గుజరాత్‌లోని సూరత్ తరహాలో గుంటూరు జిల్లా మంగళగిరి కేంద్రంగా రత్నాల ఫ్యాక్టరీ నెలకొల్పేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. మంత్రి నారా లోకేశ్ చొరవతో ఈ ఫ్యాక్టరీ, క్లస్టర్ ఏర్పాటు కోసం 12 ఎకరాలు  కేటాయించినట్లు చెప్పారు. విజయవాడలో ఏపీ బులియన్, గోల్డ్, సిల్వర్ అండ్ డైమండ్ మర్చంట్స్ అసోయేషన్, చెన్నైలోని యునైటెడ్ ఎగ్జిబిషన్ సంయుక్తంగా శుక్రవారం నుంచి మూడు రోజులపాటు నిర్వహిస్తున్న బీ2బీ జ్యూయలరీ ఎగ్జిబిషన్‌ను మంత్రి భరత్ లాంఛనంగా ప్రారంభించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి విచ్చేసిన జ్యూయలరీ వర్తకులను ప్రత్యేకంగా అభినందించారు.

రాష్ట్రంలో పరిపాలన గాడిలో పడినందునే చాలా మంది వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు ఏపీ వైపు వస్తున్నారని భరత్ అన్నారు. జ్యూయలరీ మార్కెట్‌లోకి ఎందరు వచ్చినా లాభదాయకంగానే ఉంటుందని, ప్రతి ఒక్కరికీ ఒక్కో రకమైన ప్రత్యేకత ఉంటుందన్నారు. అమరావతిలో త్వరలోనే లక్ష చదరపు అడుగుల కన్వెన్షన్ సెంటర్‌ను అన్ని వసతులు, ఆధునిక టెక్నాలజీతో ప్రారంభించనున్నామని చెప్పారు. ఇందుకు పది ఎకరాల స్థలాన్ని కేటాయించాల్సిందిగా మున్సిపల్‌శాఖ మంత్రిని కోరామన్నారు. ఇలాంటి ప్రదర్శనల ద్వారా వివిధ ప్రాంతాల అత్యాధునిక నగల డిజైన్ల గురించి వ్యాపారులంతా తెలుసుకోగలుగుతారన్నారు. ప్రాంతీయ జ్యూయలర్స్ ఎక్కడికో వెళ్లకుండా వారి ప్రాంతంలోనే నగలు కొనుగోలు చేసుకునే అవకాశం ఉంటుందని ఏపీ బులియన్ గోల్డ్ సిల్వర్, డైమండ్ మర్చంట్స్ అసోయేషన్ రాష్ట్ర అధ్యక్షులు కపలవాయి విజయకుమార్ అన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి కేసు

- డ్రైవర్‌కు ఫోన్ చేసిన పరామర్శించిన పొన్నం
- కారు డ్రైవర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు



**రాజన్నసిరిసిల్ల,నవంబర్21( వెలుతురు):**
జిల్లాలో కారుకు సైడ్ ఇవ్వలేదని ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై ఓ వ్యక్తి దాడి చేసిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. పెద్దాయనను కాలితో తన్నుతూ దాడి చేసిన కారు డ్రైవర్‌పై సర్వత్రా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ దాడిపై రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. దాడికి గురైన ఆర్టీసీ డ్రైవర్ బాలరాజుతో ఫోన్లో మాట్లాడారు. ఈ సందర్భంగా బాలరాజు కంటతడి పెట్టుకున్నారు. మంత్రితో ఫోన్లో మాట్లాడుతూనే తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు.'ఇన్నేళ్లుగా ఎలాంటి రీమార్క్ లేకుండా పని చేశా. బెస్ట్ డ్రైవర్‌గా అవార్డు కూడా అందుకున్నా సార్. నా తప్పు లేకున్నా నన్ను కొట్టాడు. తాగి వచ్చి తలపై కొట్టాడు... కాళ్లతో తన్నాడు' అంటూ బాలరాజు కన్నీటి పర్యంతమయ్యారు. దీంతో ఆయనను ఫోన్లోనే ఓదార్చారు మంత్రి. ధైర్యంగా ఉండాలని.. దాడి చేసిన వ్యక్తిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ డ్రైవర్‌కు మంత్రి పొన్నం భరోసా ఇచ్చారు.మరోవైపు ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన కారు డ్రైవర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లాలోని చిన్నకోడూరు మండలం గంగాపూర్‌కు చెందిన శ్రీకాంత్ బుధవారం నాడు ఇల్లంతుకుంట మండలం వల్లంపట్ల నుంచి స్వగ్రామానికి వెళ్తున్నాడు. అతడి ముందు ఆర్టీసీ బస్సు వెళ్తోంది. అయితే తన కారుకు సైడ్ ఇవ్వలేదన్న కోపంతో బస్సును చేజ్ చేసి ఆపి మరీ బస్సులోకి వచ్చి డ్రైవర్ బాలరాజుపై విరుచుకుపడ్డారు. డ్రైవర్‌పై ఇష్టం వచ్చినట్లు దాడి చేశాడు. కాళ్లతో తన్నుతూ విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాడు. పక్కనే ఉన్న ప్రయాణికులు కారు డ్రైవర్‌ను ఆపేందుకు ప్రయత్నించినప్పటికీ పట్టించుకోలేదు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ దాడి దృశ్యాలను బస్సులోని కొందరు వ్యక్తులు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ఆ వీడియో వైరల్‌గా మారింది.

# దళారుల నుంచి మత్స్యకారులకు విముక్తి

- ఉచిత చేపపిల్లలను పంపిణీలో పోచారం



**నిజామాబాద్, నవంబర్21( వెలుతురు):**



చేపిల్లల పంపిణీతో చెరువులపై దళారుల పెత్తనం పోయిందని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారంశ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పుడు వారే స్వయంగా చేపలను పెంచుకుని ఆర్థికంగా ఎదిగే అవకాశం వచ్చిందన్నారు. ఇంతకాలం కొంత మంది దళారులు మత్స్య కార్మికుల శ్రమను దోపిడీ చేసారని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. వర్ని మండలంలోని జలాల్పూర్‌లోని పెద్ద చెరువులో ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజ్‌తో కలిసి చేప పిల్లలను విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..గతంలో మత్స్యకారులకు చేప పిల్లలను కొని చెరువులో విడుదల చేసే ఆర్థిక స్థోమత లేకపోవడంతో దళారులు పెట్టుబడులు పెట్టి చెరువులపైన పెత్తానం చెలాయించేవారన్నారు. శ్రమ మత్స్యకారులది.. లాభం దళారులకు చెందేదన్నారు. ప్రభుత్వం దళారులకు అడ్డుకట్ట వేసేందుకు వందశాతం రాయితీపై చేప పిల్లలను పంపిణీ చేస్తుందన్నారు. దళారులకు చేపలను విక్రయించొద్దని, స్వయంగా కార్మికులు చేపలు పట్టి విక్రయించాలని సూచించారు. అనంతరం జాకోరా ఎత్తిపోతల పథకం పనులు, సిద్దాపూర్ జలాశయ నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. పనులు త్వరగా పూర్తిగా చేయించాలని అధికారులకు సూచించారు. ఈ సబ్ కలెక్టర్ వికాస్ మహో, జిల్లా మత్స్యశాఖ అధికారి అంజనేయ స్వామి, పీసీసీ డెలిగేట్ డాక్టర్ రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పత్తి, సోయాబిన్ కొనుగోళ్లలో నిర్లక్ష్యం

- అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆందోళన
- జాతీయ రహదారి 44 పై ధర్నా

**ఆదిలాబాద్, నవంబర్21( వెలుతురు):**
ఆదిలాబాద్ జిల్లాలోని పత్తి ,సోయాబిన్ కోనుగోళ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వైఖరిని నిరసిస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. హైదరాబాద్ –నాగపూర్ జాతీయ రహదారి 44 పై నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి రైతులు భారీగా తరలివచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసనగా జాతీయ రహదారిపై బైఠాయించిన రైతులు నిరసన తెలిపారు. పంటల కొనుగోలలో రెండు ప్రభుత్వాలు నిబంధనల పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని నాయకులకు తెలిపారు. సీసీఐ తేమశాతం పేరిట పత్తిని మద్దతు ధరతో కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. రైతులకు మద్దతు ధర లభించకపోవడంతో మధ్య దళారులకు విక్రయించి పత్తి క్వింటాలుకు రూ.1500 చొప్పున నష్టపోతున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాకు ఏడు క్వింటాళు మాత్రమే సీసీఐ కొనుగోలు చేస్తుందని, మిగిలిన పత్తిని రైతులు ప్రైవేట్ వ్యాపారులకు విక్రయిస్తున్నారని తెలిపారు. సోయాబీన్ కొనుగోలు సైతం పలు నిబంధనలు అమలు చేస్తున్నారని, వేలిముద్ర తప్పనిసరి చేయడంతో రైతులు పంటను అమ్ముకునే పరిస్థితి లేదని వాపోయారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న సోయాబిన్ పంటను మార్క్ ఫెడ్ కొనుగోలు చేయకపోవడంతో ప్రైవేటు వ్యాపారులకు విక్రయించిన నష్టపోతున్నారని తెలిపారు. పంటల కొనుగోలులో నిబంధనలు ఎత్తివేసే వరకు ఆందోళన నిర్వహించనునట్లు అఖిలపక్షం నాయకులకు తెలిపారు. రైతుల ఆందోళన ఫలితంగా జాతీయ రహదారిపై వాహనాలు ఎక్కడికి అక్కడ నిలిచిపోయాయి.

# విశాఖ భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ

- సమగ్ర భూ సర్వే అంశాలపై అధికారులతో సమీక్ష
- శాసనసభపక్ష ఫిర్యాదుల కమిటీ ఛైర్మన్ రఘురామ కృష్ణరాజు

**విశాఖపట్నం, నవంబర్21( వెలుతురు):**
విశాఖపట్నంలో భూ సంబంధిత సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, రాష్ట్ర శాసనసభపక్ష ఫిర్యాదుల కమిటీ ఛైర్మన్ రఘురామ కృష్ణరాజు సూచించారు. శుక్రవారం విశాఖపట్నం కలెక్టరేట్‌లో సమగ్ర భూ సర్వే అంశాలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు రఘురామ కీలక సూచనలు చేశారు. ఈ సమావేశానికి సభ్యులు కొణతాల రామకృష్ణ, పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, శాసన సభ డిప్యూటీ సెక్రటరీ రాజ్ కుమార్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ విభాగ కమిషనర్ ఆర్. కూర్మనాథ్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, విశాఖ, భీమిలి ఆర్డీవోలు సుధాసాగర్, సంగీత్ మాధుర్, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘురామ కృష్ణంరాజు మాట్లాడారు. విశాఖపట్నంలో భూముల రీసర్వేలో ప్రజల నుంచి వస్తున్న ఇబ్బందులపై చర్చించినట్లు







తెలిపారు. రీసర్వేలో తమ కమిటీకి స్థానికుల నుంచి పలు ఫిర్యాదులు వచ్చాయని.. వీటిని పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రీసర్వేలో తమ కమిటీ కొన్ని సూచనలు చేసిందని తెలిపారు. భూ సమస్యలను రీసర్వే ద్వారా పరిష్కరించడానికి ఒక సంవత్సరం గడువు పెంచమని ప్రభుత్వానికి సూచించామని అన్నారు. ప్రజలు గందరగోళానికి గురికాకుండా పారదర్శకమైన రీతిలో రీ–సర్వే జరగాలని రఘురామ రాజు ఆదేశించారు. భూముల రీసర్వేను 6,688 గ్రామాల్లో పూర్తి చేశామని ఏపీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డుల విభాగం డైరెక్టర్ ఆర్. కూర్మనాథ్ తెలిపారు. రీసర్వేలో 7 లక్షల ఫిర్యాదులు వచ్చాయని.. 3 లక్షల కేసులు పరిష్కరించలేనివిగా ఉన్నాయని వివరించారు. ఇప్పటికే ప్రజల నుంచి వచ్చిన రెండు లక్షల ఫిర్యాదులను పరిష్కరించామని చెప్పుకొచ్చారు. 7200 గ్రామాల్లో రీసర్వే చేయాల్సి ఉందని కూర్మనాథ్ పేర్కొన్నారు.

# ముందు నుయ్యి వెనుక గొయ్యి... కాంగ్రెస్ కిం కర్తవ్యం

**హైదరాబాద్, నవంబర్21( వెలుతురు):**
తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముందు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హతా పిటిషన్లపై విచారణ ముగిసే దశలో ఉంది. సుప్రీం కోర్టు ధిక్కరణ నోటీసు జారీ చేయడంతో విచారణ వేగం పెంచారు. ఎనిమిది మంది ఎమ్మెల్యేల క్రాస్–ఎగ్జామినేషన్ పూర్తి అయింది. దానం నాగేందర్, కడియం శ్రీహరిలుక తాజాగా నోటీసులు జారీ చేశారు. వీరిద్దరి విషయం పరిస్థితి మరింత సంక్లిష్టంగా ఉంది. ఈ ఇద్దరూ పార్టీ మారినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి. పార్టీ మారలేదని పిటిషన్లు తిరస్కరించడానికి అవకాశం లేకుండా పోయింది. 10 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేపై 'అంటీ–డిఫెక్షన్ లా' కింద అనర్హతా పిటిషన్లు దాఖలు చేసింది. 10వ షెడ్యూల్ ప్రకారం, పార్టీ విప్ ధిక్కరించి మరో పార్టీలోకి చేరితే అనర్హతా వేటు వేయాలి. సుప్రీం కోర్టు జూలై 31, 2025న స్పీకర్‌కు మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోమని ఆదేశించింది. అయితే, స్పీకర్ ఇంకా సమయంకోరారు. బీఆర్ఎస్ మళ్లీ సుప్రీంకోర్టులో ధిక్కరణ పిటిషన్ వేసింది. నవంబర్ 17న కోర్టు 'కాంటెంప్ట్' నోటీసు జారీ చేసి, "రాజకీయ పక్షపాతం లేకుండా వెంటనే నిర్ణయం తీసుకోవాలి" అని హెచ్చరించింది. దీంతో స్పీకర్ వేగాన్ని పెంచుకుని, విచారణ పూర్తి చేస్తున్నారు. డిసెంబర్ 20లోపు నిర్ణయం ప్రకటించనున్నారు. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని వాంగ్మూలం ఇచ్చారు. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు క్రాస్–ఎగ్జామినేషన్‌లో "మేము బీఆర్ఎస్‌లోనే ఉన్నాం" అని చెప్పారు. వారు అఫిడవిట్‌లు సమర్పించి, "పార్టీ మార లేదు, ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నాం అంతే" అని వాదించారు. బీఆర్ఎస్ వద్ద విప్ ధిక్కరణకు సంబంధించిన గట్టి ఆధారాలు లేకపోవడం వల్ల, ఈ ఎనిమిది మందిపై అనర్హతా వేటు వేయకపోవచ్చునని నిపుణులు అంచనా వేస్తున్నారు. "అంటీ–డిఫెక్షన్ లా ప్రకారం, పార్టీ మారినట్లు ప్రూఫ్ లేకుండా అనర్హతా వేయలేరు" అని నిపుణులు చెబుతున్నారు. స్పీకర్ బీఆర్ఎస్ పిటిషన్లను తిరస్కరించవచ్చు. వారు కోర్టుకు వెళ్తారా లేదా అన్నది తర్వాత విషయం. కానీస్పీకర్ అయితే నిర్మయం తీసుకుంటారు. కడియం శ్రీహరి, దానం నాగేందర్ విషయంలో బీఆర్ఎస్ వద్ద గట్టి ఆధారాలు ఉన్నాయి. శ్రీహరి కుమార్తె కాంగ్రెస్ టికెట్‌పై ఎంపీగా గెలిచారు. ఆయన తాను బీఆర్ఎస్ లో ఉన్నానని చెప్పుకునేందుకు అంగీకరించడం లేదు. నాగేందర్ 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికెంద్రాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆ విషయాన్ని కాదనలేరరు. ఇద్దరూ నోటీసులకు స్పందించకుండా అదనపు సమయం అడిగారు. ఇప్పుడు అఫిడవిట్లు సమర్పించాల్సి ఉంటుంది. ఈ ఇద్దరిపై నిర్ణయం తీసుకోవాలంటే అనర్హతా వేటు వేయాల్సిందే. అనర్హతా వేటు వేయాల్సిన పరిస్థితి వస్తే ఆ ఇద్దరితో రాజీనామాలు చేయించి ఉపఎన్నికలకు వెళ్లే అవకాశాలు ఉన్నాయని రాజకీయవర్గాలుచెబుతున్నాయి. అనర్హాత వేటు కంటే.. రాజీనామా ద్వారా ఉపఎన్నికలకు వెళ్లడం కీలకం. అయితే పార్టీ మార్పు ద్వారా వచ్చిన ఉపఎన్నికల విషయంలో ప్రజలు వ్యతిరేకంగా స్పందించడానికి అవకాశాలు ఉంటాయి. అందుకే సీఎం రేవంత్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపఎన్నికలు రావు అంటున్నారు. ఇలాంటి విషయాల్లో స్పీకర్ నిర్ణయమే ఫైనల్ అవుతుంది. అందుకే ఈ వివాదం.. సుప్రీంకోర్టులో కొనసాగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి.

# ఢిల్లీకి చేరిన కాంగ్రెస్ కర్ణాటక పంచాయితీ

**బెంగళూరు, నవంబర్21( వెలుతురు):**
ఇప్పటికే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పరిస్థితి దారుణంగా మారింది. కర్ణాటక , తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఆ పార్టీ అధికారంలో ఉంది. ఇటీవల బీహార్ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహా ఘట్ బంధన్ గెలుస్తుందని.. అందులో కాంగ్రెస్ పార్టీకి సింహభాగం లభిస్తుందని అందరూ అనుకున్నారు. కానీ ఊహించిన విధంగా బీహార్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఫలితాలు రాలేదు. పైగా ఈసారి సింగిల్ డిజిట్ స్థానాలకు మాత్రమే కాంగ్రెస్ పార్టీ పరిమితం అయిపోయింది. ఒకరకంగా ఆ పార్టీ అగ్రనాయకత్వానికి బీహార్ ఎన్నికలు తీవ్ర ఇబ్బందికరంగా పరిణమించాయి.ఈ పరిణామాలు ఇలా ఉండగానే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటక రాష్ట్రంలో పరిస్థితులు వేగంగా మారిపోతున్నాయి.. కర్ణాటక రాష్ట్రంలో సిద్ధరామయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. అయితే కొంతకాలంగా ఇక్కడ ముఖ్యమంత్రి మార్పు ఖాయమని ప్రచారం జరుగుతోంది. ఆ మధ్య సిద్ధరామయ్య ఓ భూ కుంభకోణంలో చిక్కుకున్నారు. దీనికి సంబంధించి సిద్ధరామయ్య, ఆయన కుటుంబ సభ్యులపై రకరకాల ఆరోపణలు వినిపించాయి. అయితే దీనిపై ఇప్పటికి విచారణ కొనసాగుతూనే ఉంది. ఇది ఇలా ఉండగానే సీతారామయ్య ను మార్చుతారని.. ఆయన స్థానంలో డీకే శివకుమార్ ను ముఖ్యమంత్రిగా చేస్తారని ప్రచారం మొదలైంది. అయితే నిన్నటి వరకు ఇది మీడియాలో ప్రచారంగా మాత్రమే ఉండేది. ఉన్నట్టుండి కర్ణాటక రాష్ట్రంలో ఊహించని విధంగా రాజకీయ పరిణామాలు మారిపోయాయి. ముఖ్యంగా ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ చుట్టూ అక్కడి రాజకీయాలు కేంద్రీకృతమయ్యాయి.కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్, కొంతమంది ఎమ్మెల్యేలతో కలిసి ఢిల్లీ వెళ్లారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సరిగ్గా రెండున్నర



సంవత్సరాలు అవుతోంది. ఈ క్రమంలో పవర్ షేరింగ్ కోసం అధిష్టానం మీద ఒత్తిడి తీసుకురావడానికి డీకే శివకుమార్ ఢిల్లీ వెళ్ళినట్టు తెలుస్తోంది. బుధవారం రాత్రి ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తో, గురువారం తీసి వేణుగోపాల్ తో డీకే ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు భేటీ అవతారని తెలుస్తోంది. జాతీయ మీడియాలో ప్రధానంగా ఈ వార్తలు ప్రసారం అవుతున్న నేపథ్యంలో కచ్చితంగా ముఖ్యమంత్రి మార్పు ఉంటుందని తెలుస్తోంది. అయితే ఈ పరిణామాలపై డీకే వర్గం ఇంతవరకు నోరు మెదపలేదు. ఢిల్లీ ఎందుకు వెళు _న్నారని విషయంపై కూడా క్లారిటీ ఇవ్వలేదు. కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన తర్వాత వాస్తవానికి డీకే శివకుమార్ కు ముఖ్యమంత్రి పీఠం ఇవ్వాలని అధిష్టానం నిర్మించినట్లు సమాచారం. కర్ణాటకలో కాంగ్రెస్ గెలవడానికి కూడా శివకుమారే ప్రధాన కారణం. అయితే అధిష్టానంలో కొంతమంది వ్యక్తులు సిద్ధరామయ్యకు అనుకూలంగా ఉండడంతో శివకుమార్ కు దక్కాల్సిన ముఖ్యమంత్రి పీఠం సిద్ధ రామయ్యకు సొంతమైంది. అయితే అప్పట్లో పవర్ షేరింగ్ ఒప్పందం కుదిరినట్టు సమాచారం. అందువల్లే డీకే శివకుమార్ ఆ విషయాన్ని గుర్తు చేయడానికి ఢిల్లీ వెళ్లినట్టు సమాచారం.

# రేషన్ కార్డుదారులకు బిగ్ అలర్ట్!

- భారీ సంఖ్యలో లబ్ధిదారుల తొలగింపు

**న్యూఢిల్లీ, నవంబర్21( వెలుతురు):**
దేశంలో చాలా మంది ఆర్థికంగా చాలా బలహీనంగా ఉన్నారు. పేద, అవసరమైన ప్రజలకు రెండు పూటలా ఆహారం కూడా దొరకదు. ఇలాంటి పరిస్థితుల్లో భారత ప్రభుత్వం నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ కింద వీరికి ఉచిత రేషన్ సౌకర్యం కల్పిస్తుంది. దేశంలో ఉచిత రేషన్, తక్కువ ధరలో రేషన్ పొందడానికి రేషన్ కార్డు తప్పనిసరి. ఇటీవల రేషన్ కార్డుల నుంచి పెద్ద సంఖ్యలో పేర్లు తొలగిస్తున్నారనే వార్త వచ్చింది. అర్హత లేని వారిని తొలగించాలని ప్రభుత్వం భావిస్తోంది. అయినప్పటికీ కార్డును ఉపయోగించుకుం టున్నారు. అనేక చోట్ల తనిఖీల్లో మరణించిన వ్యక్తుల పేర్లతో కూడా సంవత్సరా లుగా రేషన్ తీసుకుంటున్నట్లు తేలింది. ఇదంతా ఆపడానికి ధృవీకరణ వేగవంతం చేశారు. అనర్హులైన లబ్ధిదారులను నిరంతరం తొలగిస్తూనే ఉన్నారు. గత కొన్ని నెలల్లో ప్రభుత్వం ఉచిత రేషన్ పథకం నుంచి 2.25 కోట్ల పేర్లను తొలగించింది.ఆ పథకం కోసం అర్హత లేని వారిపైనే ఈ చర్య తీసుకున్నారు. లబ్ధి కేవలం అర్హులకే అందాలని మంత్రిత్వ శాఖ అధికారులు చెబుతున్నారు. అందుకే అసలైన అవసరమైన వారు మాత్రమే వ్యవస్థలో కొనసాగేలా ప్రతి రాష్ట్రంలోనూ రికార్డులను మళ్లీ పరిశీలిస్తున్నారు. పరిశోధనలో చాలా మంది ప్రభుత్వ పథకాల ప్రయోజనం పొందడానికి మాత్రమే రేషన్ కార్డులు పొందారని తేలింది. కొంతమంది 6 నెలలుగా రేషన్ తీసుకోలేదు. దీని కారణంగా ప్రభుత్వం అలాంటి కుటుంబాలను PDS జాబితా నుంచి తొలగించడానికి సిద్ధమవుతోంది.మీ పేరు కూడా జాబితా నుంచి తొలగించారని మీరు భావిస్తే ఆ విషయాన్ని తనిఖీ చేయడం సులభం. దీని కోసం nfsa.gov.in ని సందర్శించండి. ఇక్కడ రేషన్ కార్డ్ ఎంపికను ఎంచుకోండి. తరువాత Ration Card Details On State Portalsపై క్లిక్ చేయండి. ఇప్పుడు మీ రాష్ట్రం, జిల్లా, బ్లాక్, పంచాయతీని ఎంచుకోండి. తరువాత మీ రేషన్ షాప్, కార్డ్ రకాన్ని ఎంచుకోండి.మీ ముందు ఒక జాబితా కనిపిస్తుంది. మీ పేరు ఉంటే, మీ కార్డు యాక్టివ్ గా ఉంది. లేకపోతే, పేరు తొలగించారో తెలుస్తుంది. ఒకవేళ మీ రేషన్ కార్డు యాక్టివ్గా లేకపోయే e-KYC చేయడం మర్చిపోవద్దు. e-KYC అప్డేట్ చేయని కార్డులు మొదట డీయాక్టివేట్ చేస్తారు.

# అక్రమార్జన కేసులో సూర్యకళ అరెస్ట్

**అమరావతి,నవంబర్21( వెలుతురు):**



అక్రమార్జన కేసులో రాష్ట్ర వైద్య మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ జనరల్ మేనేజర్ మల్లాది వెంకట సూర్యకళను అవినీతి నిరోధకశాఖ అధికారులు అరెస్టు చేశారు. అక్రమంగా ఆస్తులు కూడబెట్టారనే అభియోగాలపై వచ్చిన సమాచారం మేరకు హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడలోని సూర్యకళకు చెందిన, బంధువుల ఇళ్లల్లో సోదాలు జరిపారు. నాలుగు చోట్ల ఏకకాలంలో తనిఖీలు నిర్వహించారు. ఇంకా ఈ సోదాలు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు, వ్యవసాయ భూములకు సంబంధించి 27 డాక్యుమెంట్లను గుర్తించారు. వివిధ బ్యాంకుల్లో రూ.2కోట్ల వరకు ఫిక్సిడ్ డిపాజిట్లు కనుగొన్నారు. సూర్యకళ నివాసంలో రూ.9లక్షల నగదు, బంగారం, వెండి ఆభరణాలు, రెండు కార్లను గుర్తించారు. వీటి విలువ రూ.6 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేశారు. సూర్యకళను అరెస్టు చేసినట్లు ఏసీబీ అధికారులు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి జరుగుతుంటే ఆ సమాచారాన్ని ఏసీబీ టోల్ ఫ్రీ నెంబరు 1064 లేదా ఏసీబీ మెబైల్ నెంబరు 9440440057 లేదా ఏసీబీ ఈ మెయిల్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు.

# దుబాయ్ ఎయిర్ షోలో ప్రమాదం

- ప్రదర్శన సమయంలో కుప్పకూలిన తేజస్





**న్యూఢిల్లీ, నవంబర్21( వెలుతురు):**
దుబాయ్‌లో జరుగుతున్న ఎయిర్ షోలో ప్రమాదం చోటు చేసుకుంది. భారత్‌కు చెందిన తేజస్ యుద్ధ విమానం కూలిపోయింది. ఎయిర్ షోలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ప్రదర్శన జరుగుతుండగా.. విమానం ఒక్కసారిగా కూలిపోయింది. ఆ వెంటనే పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. ఈ ఘటనతో అక్కడ ఒక్కసారిగా భయాందోళనకర వాతావరణం నెలకొంది. పైలట్ ప్రమాదం నుంచి బయటపడ్డాడా..? లేదా..? అన్నది స్పష్టంగా తెలియలేదు. కానీ, ప్రమాద తీవ్రతను చూస్తుంటే పైలట్ బతికే ఛాన్స్ లేదనే తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన దృష్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కూడా ఇంకా ఎలాంటి ప్రకటనా చేయలేదు. కాగా, పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో ఈ యుద్ధ విమానాన్ని బెంగళూరులోని హిందూస్తాన్ ఎరోనాటికల్ లిమిటెడ్ తయారు చేసింది.

# ప్రభాస్ అభిమానులకు ఇక పండగే

## 23న రాజసాబ్ నుంచి పాట విడుదల



**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) నవంబర్ 21:** యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ అభిమానులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ది రాజా సాబ్' సినిమాకు సంబంధించిన కీలక అప్‌డేట్ విడుదలైంది. హారర్ చిత్రాల దర్శకుడు మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ మాస్ ఎంటర్‌టైనర్ 'ది రాజా సాబ్' నుంచి మొట్టమొదటి పాట విడుదల తేదీని చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ మూవీ ఫస్ట్ సింగిల్ రెబల్ సాబ్ ను నవంబర్ 23న విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమాకు థమన్ సంగీతం అందిస్తుండగా.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నాడు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, జరీనా వాహాబ్, రిద్ది కుమార్ కథానాయికలుగా నటిస్తుండగా బోమన్ ఇరానీ, సంజయ్ దత్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు.

# భన్సాలీ ప్రొడక్షన్ నుంచి మరో లవ్ స్టోరీ

బాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థలు జీ స్టూడియోస్, భన్సాలీ ప్రొడక్షన్స్ కలిసి ఒక భారీ ప్రాజెక్ట్‌ను నిర్మించబో తున్నాయి. ఈ ప్రాజెక్ట్‌కి 'దో దీవానే షెహర్ మే' అనే టైటిల్‌ను ఖరారు చేయగా.. ఇందులో బాలీవుడ్ నటుడు సిద్దాంత్ చతుర్వేది, మృణాల్ ఠాకూర్ జంటగా నటించబో తున్నారు. లవ్ స్టోరీగా రాబోతున్న ఈ చిత్రంకి రవి ఉద్యవార్ దర్శకత్వం వహిస్తుండగా.. సంజయ్ లీలా భన్సాలీ, ప్రేరణ సింగ్, ఉమేష్ కుమార్ బన్సాల్, భరత్ కుమార్‌లు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది ఫిబ్రవరి 26న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి అనౌన్స్‌మెంట్ వీడియోను పంచుకుంది చిత్రయూనిట్. ఈ టీజర్ చూస్తుంటే మెట్రో లవ్‌స్టోరీగా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది.





# 'NC 24' మేకింగ్ వీడియోతో సర్ప్రైజ్ చేసిన నాగచైతన్య...




**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) నవంబర్ 21 :** యువ సామ్రాట్ నాగచైతన్య నటిస్తున్న మితికల్ త్రిల్లర్ NC24 అనే పేరుతో పిలుచుకుంటున్నారు. నాగచైతన్య బర్తడే సందర్భంగా టైటిల్ ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చెయ్యనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. విరుపాక్ష తో సంచలన విజయాన్ని అందుకున్న కార్తీక్ దండు ఈ చిత్రాన్ని దర్శకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో మీనాక్షి చౌదరి కథానాయకగా నటిస్తున్నారు. బీవీఎస్ఎన్ ప్రసాద్ సుకుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీ అప్డేట్ కోసం వేచి చూస్తున్నా అభిమానుల కోసం తాజాగా ఓ స్పెషల్ వీడియోని చైతు చేశారు. టైటిల్ అండ్ ఫస్ట్ లుక్ లాంచ్ చేయలేదని ఫ్యాన్స్ కాస్త డిసప్పాయింట్ అవుతున్నారు ఈ నేపథ్యంలో నాగచైతన్య బర్త్డే స్పెషల్ గా నవంబర్ 23న టైటిల్ అండ్ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చెయనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా NC24 ప్రపంచం మరింత పెద్దదిగా క్రేజీగా మారుతుంది వదిలిన మేకింగ్ వీడియో సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేస్తుంది. ప్రొడక్షన్ డిజైనర్ శ్రీ నాగేంద్ర కుమార్ తంగాల ఓ భారీ సెట్ ను నిర్మిస్తున్న గా వందలాది టెక్నీషియన్స్ దీనికోసం కష్టపడుతున్నారు. నాగచైతన్య యాక్షన్ ట్రైనింగ్ తీసుకుంటూ కనిపించారు. ఇంటర్నేషనల్ యాక్షన్ కొరియోగ్రాఫర్ జూజి మాస్టర్ పర్యవేక్షణలో ఆయన చేసిన ట్రైనింగ్ పాత్ర కోసం తీసుకున్న ట్రాన్స్ఫర్మేషన్ అద్భుతంగా ఉన్నాయి. నాగచైతన్య ఈ సినిమా కోసం ఇంతగా కష్టపడుతున్నాడో ఈ వీడియోలో మనం చూడొచ్చు . అజనీష్ లోకనాథ్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు . రఘుల్ దారుమన్ సినిమాటోగ్రఫీ నిర్మిస్తున్నంగా నవీన్ నులి ఎడిటింగ్ వర్క్ చేస్తున్నారు.

# బెట్టింగ్ యాప్ కేసు.. విచారణకు హాజరైన నిధి అగర్వాల్, శ్రీముఖి,



రాష్ట్రంలో బెట్టింగ్ యాప్స్ ప్రచారంపై నమోదైన కేసు దర్యాప్తును సీఐడీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) మరింత వేగవంతం చేసింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురు సెలబ్రిటీలను సిట్ ఇప్పటికే విచారించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ విచారణలో విజయ్ దేవరకొండతో పాటు ప్రకాశ్ రాజ్, రానా తదితరులు హాజరయ్యారు. అయితే ఈ దర్యాప్తులో భాగంగా నటి నిధి అగర్వాల్ , యాంకర్ శ్రీముఖి , నటి అమృతా చౌదరి నేడు విచారణకు హాజరయ్యారు. శ్రీముఖి విచారణ ఇప్పటికే పూర్తికాగా.. నిధి అగర్వాల్, అమృత చౌదరిలను అధికారులు ప్రస్తుతం ప్రశ్నిస్తున్నారు. కొన్ని నెలల కిందట బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన సెలబ్రిటీలపై కేసు నమోదైన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో బెట్టింగ్ యాప్‌ల అక్రమ కార్యకలాపాలపై లోతుగా దర్యాప్తు చేసేందుకు ప్రభుత్వం సీఐడీ సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ విచారణ ద్వారా యాప్‌ల నిర్వాహకులు, ప్రమోటర్ల పాత్రపై మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# అనుష్కలా అన్ని పాత్రలు చేయగలగాలి


## అరుంధతి పాత్ర చాలా ఇష్టం అన్న భాగ్యశ్రీ




అరుంధతీ'లో అనుష్క చేసిన తరహా పాత్రలంటే ఇష్టం అని నటి భాగ్యశ్రీ భోర్సే అన్నారు. రామ్ పోతినేని హీరోగా నటించిన 'ఆంధ్రా కింగ్ తాలుకా' చిత్రంలో ఆమె కథానాయికగా నటించారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలోమహేష్ బాబు.పి దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 27న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే విలేకర్లతో మాట్లాడారు. నాకోసం ఎలాంటి కథలు రాసిపెట్టి ఉన్నాయో నాకు తెలియదు. వచ్చిన ప్రతి క్యారెక్టర్‌కి వందశాతం న్యాయం చేసేలా పని చేస్తా. వెర్సటైల్ యాక్ట్రెస్‌గా పేరు తెచ్చుకోవాలని కోరిక. ' అలాంటి పాత్రలు నాకూ వస్తాయని ఆశిస్తున్నా' అని భాగ్యశ్రీ భోర్సే అన్నారు. సినిమాలో మహాలక్ష్మి క్యారెక్టర్‌లో కనిపిస్తాను. కాలేజ్ గోయింగ్ గర్ల్. సాగర్‌తో ప్రేమలో ఉంటుంది. అంతకుమించి ఇప్పుడు ఎక్కువ క్యారెక్టర్ గురించి రివీల్ చేయకూడదు. కథకు ఈ పాత్ర చాలా ఇంపార్టెంట్.. అదేంటి అనేది తెరపైనే చూడాలి. నా పాత్రను ఆడియన్స్ తప్పకుండా గుర్తుపెట్టుకుంటారు. ఇందులో ప్రేమ కథ చాలా స్వచ్ఛంగా ఉంటుంది. లవ్ స్టోరీ, డైలాగ్స్ చాలా బ్యూటిఫుల్‌గా ఉంటాయి. రామ్‌తో పనిచేయడం అమేజింగ్ ఎక్స్‌పీరియన్స్. అతని ఎనర్జీకి మ్యాచ్ చేశానని అనుకుంటున్నాను. సినిమా ఓ ఇంపార్టెంట్ సీన్‌ను దర్శకుడు వివరించారు. ఆ సన్నివేశాన్ని నేను ఎలా అనుకుంటున్నానో చేసి చూపిస్తానని దర్శకుడిని రిక్వెస్ట్ చేశా. నేను చేసింది అందరికీ నచ్చింది. అంత క్రియేటివ్ స్పేస్ ఇవ్వడం ఆనందం కలిగించింది. నిర్మాత సంస్థ కూడా అంతే స్పేస్ ఇచ్చింది. కాంప్రమైజ్ కాకుండా సినిమా తీశారు. ఈ సినిమాలో తులసీ, రావు రమేశ్, మురళి శర్మ వంటి అద్భుతమైన ఆర్టిస్టలతో పని చేశా. వారి నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నా. ఉపేంద్రగారితో నాకు ఒక్క సీనే ఉంది. ఆయన వెరీ హంబుల్, డౌట్ టు ఎర్త్ యాక్టర్. ఆయనతో వర్క్ చేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది.అభిమానం అనేది డివైన్ ఎమోషన్. నేను నార్త్ నుంచి సౌత్ కొచ్చినప్పుడు ఇక్కడ ప్రేక్షకులు చూపించిన అభిమానానికి ఒక స్టార్‌ని ఇంతగా అభిమానిస్తారా అన్నది ప్రత్యక్షంగా చూశా. చాలా గొప్ప ఎమోషన్ అది. ఎలాంటి రిలేషన్ లేకుండా పరిచయం లేకుండా ఒక వ్యక్తిని అంతలా ఎలా అభిమానిస్తారని ఆశ్చర్యపోయా. మహేశ్ ఈ కథ చెప్పిన తర్వాత అభిమానం అన్నదానికి ఆన్సర్ దొరికింది. రెండు సినిమాలకే మంచి పేరు, ఫ్యాన్ ఫాలోయింగ్ పెరిగింది అంటుంటే చాలా ఆనందంగా ఉంది. ఆర్టిస్ట్‌కు మాత్రమే ఆ అదృష్టం ఉంటుంది. అందరూ తమ అమ్మాయిగా అభిమానాన్ని చూపించారు. ఆ అభిమానం మరింత పొందాలని కోరుకుంటున్నట్లు భాగ్యశ్రీ వెల్లడించింది.

# వారణాసిలో.. రక్తం తాగే సీన్

## ఛిన్నమస్తాదేవి రూపంగా ఊహాగానాలు




దర్శక ధీరుడు రాజమౌళి ఒక సినిమా తెరకెక్కిస్తున్నాడంటే..వడుదలయ్యే వరకు కథపై చర్చిస్తూనే ఉంటారు. తాజాగా ఇప్పుడు వారణాసిపై ఎవరికి వారు తమ ఊహలను జోడించి కథలు అల్లుతున్నారు. జక్కన్న మహేష్ బాబుతో కలిసి వారణాసి సినిమాను తెరకెక్కిస్తున్నాడు. ఈ మధ్యనే ఈ సినిమా టైటిల్ గ్లింప్స్ ను రిలీజ్ చేశారు. అందరిలా వీడియోని రిలీజ్ చేయకుండా సినిమా కథను తెలిపే ప్లేసెస్, షాట్స్ ను చూపించి వారణాసి టైటిల్ ను రిలీజ్ చేశారు.అందులో ఒక్క షాట్ ఇండస్ట్రీ మొత్తాన్ని షేక్ చేసింది. అదే ఒక దేవత షాట్.. ఆ దేవత చాలా భయంకరంగా కనిపిస్తుంది. నగ్నంగా ఉన్న ఆ దేవత ఒక చేతిలో కత్తి.. ఇంకో చేతిలో తన తలను పట్టుకొని.. సంభోగంలో ఉన్న స్త్రీపురుషుల మీద కాళ్లు పెట్టి.. తన మెడ నుంచి మూడు రక్తధారల్లో.. రెండు కింద ఉన్న ఇద్దరు ఆడవారు చెరో వైపు తాగుతుండగా.. మూడో రక్తధార.. డైరెక్ట్ గా చేతిలో ఉన్న తల నోట్లోకి వెళ్తున్నట్లు కనిపించింది. దేవతలందరిలో చాలా పవర్ ఫుల్ దేవతగా కొలవబడే ఛిన్నమస్తా దేవినే ఆ షాట్ లో కనిపించే దేవత. ఛిన్నా అంటే ఖండించినా అని అర్థం.. మస్తా అంటే తల.. తన తలను తానే ఖండించుకోవడంతో ఆమెకు ఛిన్నమస్తా దేవి అనే పేరు వచ్చింది. ఇక అలా ఖండించడం వెనుక ఉన్న కథను చాలామంది చాలారకాలుగా చెప్పుకొస్తారు. అందులో ఒకటి.. మందాకినీ నదిలో పార్వతి దేవి స్నానం ఆచరిస్తుండగా ఆ నీటిలో ఉన్న మాయనో ఏమో తెలియదు కానీ దేవికి కామ కోరిక రగులుతూ ఉంటుంది. సమయం కానీ సమయంలో ఇలాంటి కోరిక రావడంతో పార్వతి దేవి కోపోద్రికురాలు అవుతుంది. ఇంకోపక్క తనతో పాటు స్నానం ఆచరిస్తున్న చెలికత్తెలు అయిన డాకిని, వర్ణినిలకు తీవ్ర ఆకలి వేస్తుంటుంది. వారు దేవిని తమకు చాలా ఆకలి వేస్తుందని అడుగుతారు.ఇక అన్నపూర్ణాదేవి అయిన పార్వతి దేవి.. ఆకలి అన్నవారి ఆకలి తీర్చడానికి తనను తానే ఆహారంగా మార్చుకుంది. శరీరంలో రగులుతున్న కామాన్ని ఆపడానికి.. రతీ మన్మథుల శరీరాల మీద నిలబడి.. తన తలను తానే ఖండించుకొని.. డాకిని, వర్ణినిలకు రక్తాన్ని ఇచ్చి ఆకలి తీరుస్తోంది. మరో రక్తధార



నేలమీద పడితే.. తన రక్తంతో సృష్టి నాశనం అవుతుందని.. తన నోటికే ఆ రక్తధారను అందిస్తుంది. పార్వతి దేవిని అలా చూస్తే ఎవరికైనా గగుర్పాటు పుడుతుంది అని చెప్పొచ్చు. పార్వతి దేవి ఈ రూపాన్ని రౌద్ర రూపంగా పూజిస్తారు. ఇక వారణాసికి ఛిన్నమస్తా దేవికి సంబంధం ఏంటి అంటే.. రణ కుంభ( పృథ్వీరాజ్ సుకుమారన్) ఈ సినిమాలో ఒక తంత్ర విద్యను అభ్యసిస్తాడు. అందులో భాగంగానే ఈ దేవతకు పూజ చేస్తాడు. ఇక ఆ శక్తితో మందాకినీ(ప్రియాంక చోప్రా)ను అంతమొందించే ప్రయత్నంలో రుద్ర( మహేష్ బాబు) ఆమెను కాపాడడానికి వస్తాడు..అని నెటిజన్స్ చెప్పుకుంటున్నారు. మరి ఇందులో నిజం ఎంత అనేది తెలియాలంటే సినిమా విడుదలయ్యేవరకు ఆగాల్సిందే.

# నాస్తిక వాదనలు అర్థం లేనివి

## రాజమౌళికి అండగా నిలబడ్డ ఆర్జీవి

దిగ్గజ దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి ఇటీవల తాను దేవుడిపై పెద్దగా నమ్మకం లేదని చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. గ్లోబ్ ట్రాటర్ సినిమా ఈవెంట్‌లో ఆయన చేసిన ఈ కామెంట్స్‌పై పలు హిందూ సంఘాలు, బీజేపీ నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తూ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ వివాదంపై తాజాగా దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. రాజమౌళికి మద్దతుగా నిలడడమే కాకుండా విమర్శకులకు గట్టి కౌంటర్ ఇచ్చాడు. రాజమౌళిపై విషం కక్కుతున్న సోకాల్డ్ ధర్మ రక్షకులు తెలుసుకోవాల్సింది ఏంటంటే? భారతదేశంలో నాస్తికుడిగా ఉండటం నేరం కాదు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 దేవుడిని విశ్వసించకపోవడాన్ని కూడా రక్షిస్తుంది. అందుకే, మీరు దేవుడిని నమ్ముతున్నామని చెప్పే హక్కు మీకు ఎంత ఉందో, రాజమౌళికి కూడా తనకు దేవుడిపై నమ్మకం లేదని చెప్పే హక్కు అంతే ఉంది. అయితే రాజమౌళి దేవుడిని నమ్మకపోతే తన సినిమాల్లో దేవుడిని ఎందుకు చూపిస్తున్నాడు? అనేది మూర్ఖపు వాదన. ఆ లెక్కన, గ్యాంగ్‌స్టర్ సినిమా తీయాలంటే దర్శకుడు గ్యాంగ్‌స్టర్‌గా మారాలా? హారర్ సినిమా కోసం దెయ్యంగా మారాలా? అని ఆర్జీవీ విమర్శకులను ప్రశ్నించారు. నిజం చెప్పాలంటే? రాజమౌళి దేవుడిని నమ్మకపోయినా చాలా మంది దేవుడిని నమ్మేవారు కూడా తమ జీవితాల్లో చూడనంత విజయం, సంపద నాస్తికుడైన రాజమౌళికి ఇచ్చాడు. దీనిని బట్టి చూస్తే దేవుడు నాస్తికులనే ఎక్కువగా ప్రేమిస్తున్నాడేమో, లేదా దేవుడు అసలు జనాలను పట్టించుకోడేమో? లేదంటే ఎవరు నమ్ముతున్నారని లెక్కలు రాసుకునే నోట్‌ప్యాడ్ పట్టుకొని దేవుడు కూర్చోలేదేమో? అని ఆర్జీవీ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. రాజమౌళితో దేవుడికే సమస్య లేనప్పుడు, ఈ స్వయం ప్రకటిత ధర్మ రక్షకులైనవారు ఎందుకు బీపీ, అల్సర్ తెచ్చుకుంటున్నారు? నిజమైన సమస్య ఆయన నాస్తికత్వం కాదు. దేవుడిని నమ్మకుండానే ఆయన విజయం సాధించడమే అసలు సమస్య. ఎందుకంటే దేవుడిని పిచ్చిగా ప్రార్థించినా విజయం సాధించలేని వారిని ఇది భయపెడుతోంది అని ఆర్జీవీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. విశ్వాసులు దేవుడిని రక్షించడం మానేయాలి. అది దేవుడిని అవమానించినట్లే. రాజమౌళి నాస్తికుడైనంత మాత్రాన దేవుడి శక్తి తగ్గదు. నమ్మకం ఆగిపోయిన వెంటనే విశ్వాసం కూలిపోతుందని భావించే వారి ఇన్ సెక్యూరిటీ మాత్రమే పెరుగుతుంది అని ఆర్జీవీ అన్నారు. చివరిగా.. దేవుడు బాగానే ఉన్నాడు. రాజమౌళి బాగానే ఉన్నాడు. వీరిద్దరినీ అర్థం చేసుకోలేని వారు మాత్రమే బాధపడుతున్నారు. రాజమౌళి తదుపరి చిత్రం 'వారణాసి' ద్వారా దేవుడు ఆయన బ్యాంకు బ్యాలెన్స్‌ను మరింత పెంచుతాడు. దేవుడి నమ్మకం పేరుతో అసూయ పడుతున్న వాళ్లు ఏడుస్తూ కూర్చోవడమే. జై హనుమాన్ అంటూ ఆర్జీవీ తన వ్యాఖ్యలను ముగించారు.

# మావోలు అద్దెకున్న ఇళ్ల పరిశీలన

**- కేబుల్ పనికోసం వచ్చినట్లుగా గుర్తింపు**

**- ఆరా తీసిన స్థానిక పోలీసులు**



**ఏలూరు,నవంబర్21( వెలుతురు):**

ఏలూరులో మావోయిస్టుల అరెస్టు నేపథ్యంలో వారు నివసించిన ఇంటి పరిసర ప్రాంతంలోని స్థానికులను పోలీసులు విచారించారు. ఈ సందర్భంగా పలు కీలకాంశాలు వెలుగులోకి వచ్చాయి. వీరంతా కేబుల్ పని చేస్తామంటూ ఇల్లు అద్దెకు దిగారు. నెలకు రూ. 10 వేలు చొప్పున అద్దె చెల్లిస్తామంటూ ఆ ఇంట్లోకి మావోయిస్టులు దిగారు. ఆ ఇంట్లో భారీగా మనుషులు ఉన్నా.. వారిలో ఇద్దరు మాత్రమే బయటకు వచ్చి.. ఆహారం తీసుకువచ్చే వారని స్థానికులు వెల్లడించారు. మిగిలిన వారంతా ఇంట్లోనే ఉండేవారని చెప్పారు. అక్టోబర్ 26వ తేదీన మావోయిస్టులు ఇల్లు అద్దెకు తీసుకున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇంటి యజమానిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మావోయిస్టులు ఇల్లు వెతుక్కుంటూ స్వయంగా వారే వచ్చారా? లేకుంటే ఎవరైనా మధ్యవర్తిత్వం వహించారా? అలా అయితే ఆ మధ్యవర్తిత్వం వహించిన వాళ్లు ఎవరనే కోణంలో పోలీసులు.. ఆ ఇంటి యజమానిని ప్రశ్నిస్తున్నారు. వంబర్ 18వ తేదీ తెల్లవారుజామున అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రంప చోడవరం అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మా, ఆయన భార్య రాజేతోపాటు పలువురు మావోయిస్టులు మరణించారు. అదే రోజు రాష్ట్రంలో వివిధ జిల్లాల్లోని ప్రధాన నగరాలు విజయవాడ, కాకినాడ, ఏలూరుల్లో మొత్తం 50 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారిని కోర్టులో హాజరుపరిచారు. వారికి కోర్టు రిమాండ్ విధించింది. ఈ నేపథ్యంలో పోలీసులు వారి నుంచి కీలక సమాచారాన్ని రాబట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారు.

# వీరవల్లిలో ప్రత్యేక సేవా కార్యక్రమం

**- రైతులకు పనిముట్లు అందించిన తానా సభ్యులు**



**విజయవాడ,నవంబర్21( వెలుతురు):**

రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. రైతు కోసం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి రైతులకు ఎంతో సాయపడుతోంది. తాజాగా, వీరవల్లిలో ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని తానా విజయవంతంగా నిర్వహించింది. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులకు రూ. 20 లక్షల విలువైన పవర్ స్ప్రేయర్లు, పరజాలు, భద్రతా కిట్లు అందజేసింది. ఈ కార్యక్రమానికి కార్మిక శాఖ మంత్రి వాసంసెట్టి సుభాష్, కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ, గన్నవరం ఎమ్మెల్యే వెంకటరావు యర్లగడ్డ, గన్నవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ గుడవల్లి నరసయ్య లాంటి ప్రముఖులు హాజరయ్యారు. తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు, ట్రెజరర్ రాజా కసుకుర్తి నాయకత్వంలో, పురుగుమందులు తగ్గించడానికి ఉపయోగపడే ఆధునిక పవర్ స్ప్రేయర్లు, కోత అనంతరం పంటలను వర్షం, గాలి వంటి సమస్యల నుండి రక్షించే పరజాలు పంపిణీ చేశారు. గ్రామ రైతులు తానా చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ పేద, మధ్య తరగతి రైతులు, వ్యవసాయ కార్మికుల జీవితాల్లో ఇవి ఎంతో ఉపయోగకరమని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా పాల్గొన్న నాయకులు.. తానా ట్రెజరర్ రాజా కసుకుర్తితో పాటు ఇతర నాయకుల సేవాస్ఫూర్తిని అభినందించారు. భారతీయ రైతుల సంక్షేమం కోసం ప్రవాస భారతీయ సంస్థ చేస్తున్న ఈ సేవ 'అమూల్యమైనది, మాతృభూమికి గొప్ప సేవ' అని పేర్కొన్నారు. స్థానిక తానా వాలంటీర్, రైతు నాయకుడు శ్రీధర్ కలపాల కార్యక్రమాన్ని సమన్వయం చేస్తూ, పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. రైతులు ప్రపంచాన్ని పోషించే వారు కాబట్టి, ఇలాంటి సేవలు చాలా అవసరమని తెలిపారు. గ్రామంలోని పలువురు రైతులు, రైతు సంఘం నాయకులు అళ్ళ గోపాలకృష్ణ, బుజ్జి గుండపనేని, శ్రీనివాస్ వెములపల్లి ఈ కార్యక్రమంలో పాల్గొని తానాకు కృతజ్ఞతలు తెలిపారు.

# ట్రేడ్ లైసెన్స్ ఫీజులో మోసం

**- అన్నపూర్ణ, రామానాయుడు స్టూడియోలకు నోటీసులు**

**హైదరాబాద్,నవంబర్21( వెలుతురు):**



అన్నపూర్ణ స్టూడియో, రామానాయుడు స్టూడియోలకు జిహెచ్ఎంసి నోటీసులు జారీ చేసింది. ఇరు సంస్థలు ట్రేడ్ లైసెన్స్ ఫీజ్ తక్కువగా చెల్లిస్తున్నాయని, వ్యాపార విస్తీర్ణం తక్కువ చూపిస్తూ భారీగా ట్యాక్స్ ఎగవేస్తున్నట్లు జిహెచ్ఎంసి అధికారులు గుర్తించి శుక్రవారం నోటీసులిచ్చారు. పూర్తి స్థాయిలో ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించాలంటూ జిహెచ్ఎంసి అధికారులు నోటీసులిచ్చారు. తెలుగు రాష్ట్రాల్లో పరిచయం అవసరం లేని అన్నపూర్ణ, రామానాయుడు సంస్థలు ట్యాక్స్ ఎగవేస్తున్నాయంటూ వార్తలు రావడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఇంతవరకు ఆ రెండు సంస్థల నుండి ఎలాంటి స్పందన రాలేదు. అన్నపూర్ణ స్టూడియో లక్షా 92 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో వ్యాపారం చేస్తూ కేవలం 8 వేల100 చదరపు అడుగులకు మాత్రమే ట్యాక్స్ పే చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అన్నపూర్ణ స్టూడియో రూ. 11 లక్షల 52 లక్షలు ఫీజు చెల్లించాల్సి ఉండగా, కేవలం రూ.49 వేలు మాత్రమే చెల్లిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రామానాయుడు స్టూడియో 68 వేల చదరపు అడుగుల్లో వ్యాపారం చేస్తూ? కేవలం 19 వందల చదరపు అడుగులకు ట్యాక్స్ పే చేస్తోందని.. రూ. 2 లక్షల 73 వేలు చెల్లించాల్సిన రామానాయుడు స్టూడియోస్ కేవలం 7 వేల 600 మాత్రమే చెల్లిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

# వీరఘట్టంలో మంత్రి అచ్చన్న పర్యటన

**- రైతు సేవా కార్యక్రమాలతో చైతన్యం**

**మన్యం,నవంబర్21( వెలుతురు):**



వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుక్రవారం మన్యం జిల్లా వీరఘట్టానికి విచ్చేశారు. అక్కడ సమీక్షా సమావేశానికి హాజరవుతున్న సందర్భంగా వీరఘట్టం పట్టణంలో నిమ్మక జయకృష్ణ, టీడీపి నియోజకవర్గ మాజీ ఇంచార్జి నిమ్మక పాండురంగ, తోటపల్లి ప్రాజెక్ట్ చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు, మండల టీడీపి అధ్యక్షులు ఉదయ్ భాస్కర్, పట్టణ పార్టీ అధ్యక్షులు జామి లక్ష్మి నారాయణ, కళింగ వైశ్య డైరెక్టర్ తూముల రమేష్, నీటి సంఘ అధ్యక్షులు చింత ఉమా, గౌరునాయుడు, బల్ల హరి, జంపు శేఖర్, మత్స వెంకటరమణ, లింగాల చంటి, చుక్కా శ్రీను, ఇషాక్ తదితరులు కలిసి మంత్రికి సాదర స్వాగతం పలికారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ..మీకోసం.. రైతన్నా' పేరుతో ఈ నెల 24 నుంచి 29వ తేదీ వరకూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సిఎం చంద్రబాబు ఆదేశాలతో పలు వ్యవసాయ కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు వెల్లడించారు. వ్యవసాయంలో పంచ సూత్రాల విధానాన్ని అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారని తెలిపారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు అనే పంచ సూత్రాలతో వ్యవసాయరంగం అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ప్రతి రైతుకి, అతని కుటుంబ సభ్యులకు దీనిపై అవగాహన కల్పించాలని నిర్ణయించామని చెప్పారు. వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, రైతు సేవ కేంద్రాల సిబ్బందితో సహా 10 వేల మందితో సిఎం చంద్రబాబు గురువారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ' పంచ సూత్రలపై రైతులతో పాటు పశుపోషకులు, పౌల్ట్రీ, గొర్రెల పెంపకందారులు, ఆక్వా, ఉద్యాన, పట్టు పరిశ్రమ రైతులకు అవగాహన కల్పించాలన్నారు. డిసెంబరు 3న రైతు సేవా కేంద్రాల పరిధిలో శిక్షణా కార్యశాలలు నిర్వహించాలని ఆదేశించారు. రైతులకు వ్యవసాయ గిట్టుబాటు అయ్యేలా అధునిక పద్ధతులతో పంటలకు మరింత విలువను జోడించేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఇంటింటికీ వెళ్లి వివరించాలన్నారు. రైతు బజార్లలోను ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను మరింత ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమాల ద్వారా రైతులను చైతన్యం చేస్తామని మంత్రి అచ్చన్నాయుడు తెలిపారు.

# బంగ్లాదేశ్‌లో భూ ప్రకంపనలు

**- కోల్‌కతా పరిసరాల్లోనూ ప్రభావం**

**ఢాకా,నవంబర్21( వెలుతురు):**



పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో భారీ భూప్రకంపనలు సంభవించాయి. రిక్టర్ స్కేలుపై భూప్రకంపనల తీవ్రత 5.2 మాగ్నిట్యూడ్‌గా నమోదు అయింది. శుక్రవారం ఉదయం 10 గంటల 8 నిమిషాల ప్రాంతంలో ఘోరాశల్ దగ్గర భూప్రకంపనలు సంభవించాయి. యునైటెడ స్టేట్స్ జియోలాజికల్ సర్వే ప్రకారం.. నార్సింగ్డికి 14 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉంది. ఇక, బంగ్లాదేశ్‌లో భూకంపం రావటంతో కోల్‌కతాతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల్లో భూమి స్వల్పంగా కంపించింది. ఇళ్లలోని ఫ్యాన్లతో పాటు ఇతర వస్తువులు అటు, ఇటు ఊగాయి. దీంతో జనం భయపడిపోయారు. ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. పెద్ద సంఖ్యలో జనం వీధుల్లోకి వచ్చి చేరారు. అయితే, భూ ప్రకంపనల కారణంగా ఎవరైనా చనిపోయారా? లేక గాయాలు అయ్యాయా? అన్న దానిపై ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. భూ ప్రకంపనలకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియ రావాల్సి ఉంది. బంగ్లాదేశ్‌లో భూ ప్రకంపనలకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఓ వీడియోలో ఢాకాలోని బద్దా లింక్ రోడ్ ఏరియాలోని ప్రజలు పెద్ద సంఖ్యలో వీధిలోకి వచ్చి నిలబడ్డారు. పక్కన ఉన్న అపార్ట్‌మెంట్స్ స్వల్పంగా కంపిస్తూ ఉన్నాయి. జనం భయంభయంగా అటు, ఇటు చూస్తూ ఉన్నారు. కొంతమంది వాటిని వీడియో తీస్తూ ఉన్నారు.

# పోలి పాడ్యమి సందర్భంగా దీపాలవెలుగు

**విజయవాడ,నవంబర్21( వెలుతురు):**

కార్తిక మాసం ముగింపులో భాగంగా పోలి పాడ్యమి వేడుకలను తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా నిర్వహిస్తున్నారు. తెల్లవారుజామునే పుణ్యస్నానాలు ఆచరించి పూజలు నిర్వహించారు. అనంతరం అరటి డొప్పలలో దీపాలను ఉంచి నీటిలో విడిచిపెడుతున్నారు. దీంతో చెరువులు, నదులు దీప కాంతులతో వెలిగిపోతున్నాయి. స్థానిక శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

# అల్ ఫలా యూనివర్శిటీ కార్యకలాపాలపై నిఘా

**- ప్రత్యేక దర్యాప్తు బృందం**

**సిట్ ఏర్పాటు చేస్తూ ఆదేశం**





**న్యూఢిల్లీ,నవంబర్21( వెలుతురు):**

అల్ ఫలా యూనివర్శిటీ కార్యకలాపాలపై నిఘా కోసం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్)ను ఏర్పాటు చేసినట్లు ఫరీదాబాద్ పోలీసులు శుక్రవారం తెలిపారు. ఇద్దరు అసిస్టెంట్ కమిషనర్స్ ఆఫ్ పోలీస్, ఇన్‌స్పెక్టర్ మరియు ఇద్దరు సబ్ ఇన్‌స్పెక్టర్లతో కూడిన సిట్‌యూనివర్శిటీ కార్యకలాపాలపై సమగ్ర నివేదికను రూపొందిస్తోందని అన్నారు. ఫరీదాబాద్‌లోని అల్ ఫలా యూనివర్శిటీ వ్యవహారాలను దర్యాప్తు చేయడానికి సిట్‌ను ఏర్పాటు చేశామని, అన్ని అంశాలను పరిశీలిస్తున్నామని ఫరీదాబాద్ పోలీస్ ప్రతినిధి తెలిపారు. ఈ కేసుకు సంబంధించి యూనివర్శిటీకి చెందిన పలువురు వైద్యులను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.ర్యాప్తు సంస్థలు క్యాబ్ డ్రైవర్, మతాధికారి, ఉర్దూ ఉపాధ్యాయుడిని అదుపులోకి తీసుకున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. క్యాబ్ డ్రైవర్ ధౌజ్ గ్రామానికి చెందినవారు కాగా, మిగిలిన ఇద్దరు నుహ్ జిల్లాకు చెందిన వారని పేర్కొన్నాయి. సోహ్నా సమీపంలోని రాయ్‌పూర్ గ్రామంలోని షాహిజామా మసీదు నుండి వారిని అదుపులోకి తీసుకున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి.








Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com